ఆంధ్రసాహిత్య

పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౪.	యువనామసంవత్సరము. ఆశ్వయుజకార్తికమాసములు.	సంచిక ౪.

ఆన్ధ్రభాషాభివర్ధకమార్గములు.

— పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు. —

శ్లో. శబ్దబ్రహ్మమయం జ్యోతి శ్శాశ్వతం సముపాస్మహే ।
అవిద్యా యత్తిరోధానా ద్యత్ స్ఫూర్తేర్నిర్వృతిః పరా॥

స్వస్తి శ్రీమదాన్ధ్రవాఙ్మయాభివృద్ధికై నిరన్తరముగఁ జిరకాలమునుండి పాటుపడుచున్న యాన్ధ్రసాహిత్యపరిషద్యమహాశయులకు ను వయస్సున వృద్ధు లయ్యు నుభయభాషాకవితావధూటీగాఢపరిరంభణమున సతియువకు లగుచు నిరన్తరవిబుధవాణీవిలాసలాలసులై యాన్ధ్రధరణీరమణీమణీతిలకాయమాను లగు నేతదాన్ధ్రసాహిత్యపరిషదధ్యక్షమహోదయు లైన బ్రహ్మశ్రీ శ్రీమదవధానిశిరోమణి శ్రీ కాశీ కృష్ణాచార్యులువారికిని దొలుత నావన్దనసహస్రమ్ముల నర్పింపకుండ నాలేఖిని ప్రస్తుతాంశమును లిఖించుట కెటులు గడంగును. మహాభాగులారా! ప్రస్తుతము మనయాన్ధ్రదేశమున సహజ మగుస్వభాషాభిమానముచే మనయాన్ధ్రవాఙ్మయము నభివృద్ధిచేయుతలంపున ననేకసంఘము లేర్పడి బహువిధముల నందులకై గొప్పయత్నములం జేయుచుఁ బాటుపడుచుండుట యేయాన్ధ్రశబ్దాభిధేయునకు ముదము నొడఁగూర్పకుండును?- అందున నీపరిషత్తు ప్రథమ యనుట నిర్వివాదము- తక్కుంగల పరిషత్తులు ను సంఘములు ను గూడ స్వోద్దిష్టానుసారము

వాఙ్మయాభివృద్ధికై యత్నించుచున్నవి కాని యింతవఱ కెట్టియభివృద్ధియుఁ గానుపించుటలే దని సాహసించి చెప్పవలసి వచ్చినందులకు క్షమింతురుగాక. బిరుదముల నొసంగుటయే యభివృద్ధిమార్గ మని కొందఱును, పత్త్రికల స్థాపించుటయే యభివృద్ధినిదాన మని కొందఱును నవలలు నాటకములు మున్నగు గ్రంథముల నిర్మించుటయే తత్సాధన మని కొందఱును, పదములు పాటలు మున్నగువాని నిర్మించుటయే యభివృద్ధ్యుపాయమని కొందఱును, వైదేశికసంప్రదాయానుసారము గ్రంథములను రచించుటయే తత్సాధన మని కొందఱును గ్రామ్యభాష నతిసులభశైలిని గ్రామీణు లగువారికిఁ దెలియునట్లు శాస్త్రీయవిధినిషేధముల విసర్జించి స్వేచ్ఛగాఁ గల్పితకథలతో గ్రంథముల వ్రాయుటయే యభివృద్ధిసాధన మని కొందఱును నమ్మి యట్లు చేయుచున్నారు. చిరకాలము క్రిందట నే స్థాపించి పని చేయుచున్న యీపరిషత్తువారు మాత్త్రము ప్రాచీనాముద్రితాంధ్రసత్ప్రబంధముల సేకరించి చక్కగ ముద్రించి ప్రకాశింపఁ జేయుటయు నుభయభాషాపండితుల వ్యాసరాజములతో విరాజిల్లు చక్కనిపత్త్రికారాజమును బ్రకటించుచుండుటయు నిన్నిటికన్న నీపరిషత్తున కంతకును మకుటభూషణ మననొప్పు శ్రీసూర్యరాయాంధ్రబృహన్నిఘంటునిర్మాణముం జేయుటయు మున్నగుశుభకార్యముల నాచరించుచున్నారు. కాని యీపను లన్నియుం గూడ నుద్దిష్టాభ్యుదయముం జేకూర్చునవి యని నొక్కివక్కాణింపఁ దగినవి కా వని మాయాశయము- కారణము- ఈపరిషత్తువారిచేఁ గాని యితరులచేఁ గాని ప్రకాశింపఁ జేయఁబడిన ప్రాచీనాంధ్రసత్ప్రబంధములఁ బదార్థవాక్యార్థాది విజ్ఞానపూర్వకముగ నధ్యయనము చేయువార లున్నప్పుడుకదా వీనికి సాఫల్యము చేకూరును. అట్టియధ్యయనము దేశీయకళాశాలావిద్యావిధాన మున్నప్పుడు కాని యెటులు తటస్థించును. ప్రస్తుత మట్టివిద్యావిధానము లేకపోవుటయే గాక తాదృశవిజ్ఞానవినాశక మగువిధానమే యేర్పడియుండుట యందఱకుం దేటతెల్లమే- ఏవాఙ్మయ మభివృద్ధి నొందవలయు నని యెంచినను దానిస్వరూపమును శాస్త్రీయమర్యాదలతోఁ దెలియఁజేయు నధ్యయనవిధాన ముండుట యావశ్యకము. ఏవాఙ్మయమునం దైనను వాక్యార్థజ్ఞానమావశ్యకమైనపుడు పదార్థజ్ఞానము దానికావశ్యకము. పదార్థజ్ఞానమునకు విశిష్టపదార్థనిర్ణాయకము లగు నిఘంటువులయొక్కయుఁ బ్రకృతిప్రత్యయరూపావాన్తరార్థనిర్ణాయక మగువ్యాకరణాధ్యయనము ముఖ్యము. పిమ్మట నొక పదార్థమునకుఁ బదార్థాన్తరముతో నన్వయ మెట్లు చేయవలెనో నిర్ణయించు న్యాయ

శాస్త్రములయొక్క యధ్యయన మావశ్యకము. పిమ్మట ప్రకరణసాన్నిధ్యాదుల వలన నెట్టిసందర్భములలో నెట్టు లెట్టులు పదార్థముల నన్వయింపవలెనో తెలిసికొనుటకుఁ గొన్ని యీవాఙ్మయకావ్యముల యధ్యయనమును నత్యన్తావశ్యకము. ఇన్నిటిని గురుశుశ్రూషాపూర్వకముగ నధ్యయనము జేసినఁ గాని యీవాఙ్మయమునందలి వాక్యార్థ మవగతము కానేరదు. వాఙ్మయస్వరూప మంతకన్న జెలియదు. ఇట్టిస్థితిలో మనయాన్ధ్రవాఙ్మయము సంస్కృతభవసంస్కృతసమదేశ్యగ్రామ్యభేదములఁ జతుర్విధపదకదంబకలితమై యుండుటచేత నందునను దత్సమబహులమై యుండుటచేతను సంస్కృతాన్ధ్రభాషాద్వయపరిశ్రమ చేసినఁ గాని యవగతము కాదు. ఈయుభయభాషలలోను వెనుక వ్రాసినరీతిని భాషాస్వరూపపరిజ్ఞానమాత్రోపయుక్తమగునట్టి వ్యాకరణకోశకావ్యాదుల నధ్యయనముచేసి తీరవలెను. ప్రాచీను లట్టిపరిశ్రమము జేసియున్నటుల వారిగ్రన్థములే చెప్పుచున్నవి. కొంతకాలమునకుఁ బూర్వమువఱకును మనదేశమున నుభయభాషాకావ్యములఁ జదువుచుండు సంప్రదాయ మంద జాఱింగినదే- ప్రస్తుతము కలిప్రాబల్యమున మనవేషములు నాచారములును ధర్మములు నెట్లు విపరీతము లైనవో యగుచున్నవో యట్లే భాషాప్రపంచము కూడ విపరీతమై యపభ్రంశముగాఁ బేర్కొనఁబడిన గ్రామ్యమునకే ప్రాబల్య మేర్పడి విలువ కల "గ్లేజు" కాగితములమీఁద ముద్దులొలుకు నక్షరములతో నెంకిపాటలును తందానపదములు గొల్లసుద్దులు దంపుళ్ల పాటలు పడవపాటలు మున్నగు నపభ్రంశవాక్యములు ముద్రింపంబడుచున్నవి. లక్షల కొలఁది ద్రవ్యమును మేధావు లగుకవిరత్నముల మేధావిశేషములు నందులకే వినియోగపడుచున్నవి. ఇట్టిమార్గమే యభివృద్ధిమార్గ మని నిశ్చయించుచు మనము భాషాసేవకుల మని యుఁ గృతార్థుల మని యు భావించుచున్నారు. ఇట్టిస్థితిలో మనయాన్ధ్రభాష తనతల్లితో పాటు నన్నయతిక్కనాదితనయరత్నములం దలంచికొనుచుఁ బొరలి పొరలి వచ్చుచున్న శోకము నాఁపికొనలేక గన్నీరు గార్చుచు వృద్ధదశకు వచ్చిన మిమ్ములఁ బరికించి శ్వానాననవానములు[1] గా నున్న యీయువకపుత్రాభాసుల చర్యల నివేదించుచున్నయది. కావున నాన్ధ్రవాఙ్మయము నభివృద్ధికిఁ దేఁదలఁచిన నేపాఠద్యులయిన నేసంఘములవారయిన నామెమొఱ, నాలకించి చక్కని యుభయభాషాపండితుల సిద్ధముచేయ ననువగు విద్యావిధానము నేర్పఱచి యట్టు లధ్యాపింపఁజేయుట మత్యావశ్యకము. మఱియు

1. కుక్కమూతి పిందెలు.

సనాతనసంస్థగా నేర్పడి పనిచేయుచున్న యీపరిషత్తువారు నిట్టిసదభిప్రాయము కలపరిషదస్తరములవారును వెంటనే యుభయభాషావిద్వత్పరీక్షాసంస్థల నేర్పఱిచి ప్రాచీనసంప్రదాయానుసారము సంస్కృతాంధ్రసాహిత్యగ్రంథములను మధ్యమోత్తమ కక్ష్యలతోఁ బాఠ్యములుగా నేర్పఱిచి బాగుగఁ బరీక్షింపఁజేసి యందుత్తీర్ణులగువారికి సార్థక బిరుదముల నుచితసత్పారితోషికముల నొసంగుచు నుభయభాషాపండితమండలీమండితమ్మును గా నాంధ్రదేశము నొనర్చుటయే యాంధ్రభాష నభివృద్ధిపఱుచుటకుఁ బ్రస్తుతస్థితిలో ననువగు గొప్పమార్గ మని నాయాశయము. మఱియుఁ బౌరాణికులు హరికథకులు మున్నగువారికిఁగూడ నైషధాస్త కావ్యములును సిద్ధాంతకౌముదియు ముక్తావల్యన్తతర్కప్రకరణములును ఆంధ్రకావ్యపంచకమును నన్నయభట్టీయాద్యాంధ్రవ్యాకరణగ్రంథములును అమరకోశవిశ్వకోశాంధ్రనామసంగ్రహాదులును మధ్యమశ్రేణిగా నేర్పఱిచి యందు నిశితముగఁ బరీక్షించి యందుత్తీర్ణులగువారి నుత్తమశ్రేణి కర్హులనుగా నిర్ణయించుట యత్యంతావశ్యక మనియు నిట్టివారిని దయారుచేయకున్నచో నితరమార్గముల నెన్నిటి నవలంబించిన నాంధ్రవాఙ్మయ మభివృద్ధి నొందనేర దనియు నానిశ్చితాభిప్రాయము. సర్వాంతర్యామి యగు సర్వేశ్వరుఁడు చిరకాలమునుండి యాంధ్రవాఙ్మయాభివృద్ధికై నిరంతరముగఁ బాటుపడుచున్న యీయాంధ్రసాహిత్య పారిషద్యుల నివ్విషయమున వెంటనే ప్రేరేపించి యిమ్మహాకార్యమునకుఁ గడంగఁ జేసి యాంధ్రవాఙ్మయాభివృద్ధికయి దేశమునకు మార్గదర్శులఁ గావించుఁగాత. ఆంధ్రవాణి సర్వావయవవిభూషణములతోఁ జక్కఁగ భూషింపఁబడి యలరారుఁ గాత. ఆంధ్రదేశీయసారస్వతసేవకాభివర్ధకసంఘముల కిమ్మార్గము రుచించి కార్యాచరణమునకుఁ గడఁగునట్లు సర్వేశ్వరుఁ డనుగ్రహించుఁ గాత.

స్వాగతము.

— పండితారాధ్యుల నాగభూషణముగారు, అమలాపురము. —

సీ. శ్రీమత్సరస్వతీసింహాసనాయితరాజితనిజముఖాంభోజులార !
నానామహీధవాస్థానకాసారవిహర్తృవిద్వద్రాజహంసలార !
రసవత్ప్రబంధనిర్మాణనిస్తులకళాప్రముదితాఖిలబుధప్రవరులార !
వివిధావధానధీవిభవసచ్చాతురీసముపాత్తకీర్తివిస్తారులార !
శ్లాఘనీయవిమర్శనచతురులార, సరసవాగ్ధోరణీసుధాసారవర్షి
తోరుసారస్వతాచ్ఛకేదారులార, స్వాగతము!స్వాగతము! మీకుస్వాగతంబు!

ఉ. పాయనివేడ్కతో నిటులు భాషయెడం గలగౌరవంబుచే
స్వీయసుఖంబుల న్గణనసేయక కొంకిచుక యేఁగుదెంచి రీ
మాయమలాపురంబునకు మమ్ముఁ గృతార్థులఁ జేయుపొంటె నో
శ్రీయుతులార ! మానతులఁ జేకొనుఁ డీయవె యాదరంబునన్. 2

సీ. సకలసౌకర్యముల్ సమకూరియుండిన స్వగృహంబులను వీడి వచ్చినారు
ఒడ్డులనోరసి పెల్లురవడిమైఁ బాఱు తటినీచయంబును దాఁటినారు
ఎడనెడఁ బడుచుండు నెలగోలుజల్లుల రొమ్ము త్రిప్పి కెట్టులో యోర్చినారు
మబ్బువీడినయెండదెబ్బకు సందంద పైనంబులోఁ గొంత బడలినారు
ఇట్లు కరము శ్రమంపడి యేఁగుదెంచి
పట్టి మీ కర్హమా సపర్యల ఘటింపఁ
గలుగుదుమొ! లేదొ! యని భీతిగడలుకొనియె
సైఁపఁగదరయ్య! లోపముల్ సరసులార ! 3

క. సుమనోధీనదివోపమ, విమలమనీషావిశేషవిస్రుతవిబుధో
త్తములార ! మీరాకను, నమలపురము దోఁచె నిప్డు డమరపురంబై. 4

ఉ. ఓయనఘాత్ములార ! విబుధోత్తములార ! కవీంద్రులార ! మీ
మీయతులప్రభావముల మేలిమిఁ గూరిచి యంతరాయముల్
బాయఁగ మేటిదోహదములన్ ఘటియించి యతోధికంబుగా
శ్రేయము లందఁజేయఁగదరే? భాషల్లతికామతల్లికిన్, 5

ఆధునిక కర్ణాట కేరళ వాఙ్మయములు.

ప్రాక్తనవిమర్శవిచక్షణ, ప్రాచ్యవిద్యావైభవ, రావుబహద్దూరు ఆర్. నరసింహాచారి ఎం. ఏ. ఎం. ఆర్. ఏ. యస్. గారు కర్ణాటకసాహిత్యపరిషత్పత్రిక సం. 19. సం. 1 పు 8 యందు "భాషెయ సుధారణె" యనుశీర్షిక క్రింద నిట్లువ్రాయుచున్నారు.

'అభిప్రాయములు హెచ్చుచోఁ బదజాలము హెచ్చవలసియున్నది. ఇందులకు నూతనపదములను గల్పింపవలయును. అన్యభాషాపదములఁ గైకొనవలయును. గ్రంథకర్తలభాషయు నాగరకులు మాటలాడుభాషయును విశేషవ్యత్యాసము నందరాదు. అట్లు వ్యత్యాసమునందుచో వేర్వేఱుగ రెండుభాష లావిర్భవించును. గ్రంథకర్తలు ప్రాచీనకన్నడమునుండి శబ్దములను, శైలిని సంధినియమములను వలయునంతవఱకుఁ గైకొనవలెను. గ్రామ్యప్రయోగముల విడనాడవలయును. శైలి సరళముగను, స్ఫుటముగ నుండవలెను. గ్రంథరచన పండితులకొఱకు మాత్రమే కాదు. సాధారణజనులకు వలయుభాష గూఢ మగుచో నర్థమగుట కష్టసాధ్యము. శైలియందు స్పష్టత యత్యావశ్యకము. ఈసందర్భమున 'క్వింటిలియను' యొక్క యభిప్రాయ మిట నీయఁబడినది.

"By perspicuity, according to Quintilian, care is taken not that the hearer may understand if he will, but that he must understand whether he will or not."

[స్పష్టత యనిన వినువారి కప్రయత్నముగ నర్థ మొసఁగుట గాని ప్రయత్నపూర్వకముగ నర్థము గ్రాహ్య మగుట కాదు.]

నూతనాభిప్రాయములను వెలువరించునపుడు భాషామర్యాద నతిక్రమింపరాదు. అనావశ్యక మగుపట్టుల నన్యభాషాపదములను, రీతుల నవలంబింపరాదు. అవశ్య మగుచో నట్టివానిని గైకొనుట కడ్డులేదు. అందువలన భాషయొక్క ప్రాశస్త్యము చెడదు. భాషను పరిశుద్ధముగ నుంచుట మనముఖ్యకర్తవ్యము. ఈసందర్భమున న్యూయార్కు 'రాంసుటెబిలు' పత్రికయందుఁ బ్రచురింపఁబడిన యొక లేఖలోని కొంతభాగము ప్రకటించుట యుచిత మని తోఁచుచున్నది.

'The corrupter of a language stabs straight at the heart of his country. He commits a crime against every individual of the nation for he throws poison into a stream from which all must drink. He wrongs himself first and afterwards every man and woman whose native speech he mars. It is the duty of every educated man

to guard jealously the purity of his native tongue. He who hunts down and pillories a slang phrase, a vulgarism, a corruption of any kind is a public benefactor. In the fulfilment of the sacred trust which rests on him as an educated man, he adds a stone to the bulwark of his nation's safety and greatness.'

[భాషకు మాలిన్యము నాపాదించుట దేశమునకు ద్రోహ మొనర్చుటయగుచున్నది. అట్టివాఁడు దేశమునందలి ప్రతిమనుజునియెడ నపరాధ మొనర్చుచున్నాఁడు. అతని ప్రవర్తన, మందఱు నుపయోగించు జలప్రవాహమున విషముగలుపుటవంటిది. అతఁడు తనకుఁ దాను ద్రోహ మొనర్చుకొనుటయే గాక తనభాషను మాటాడుస్త్రీపురుషుల కందఱకును ద్రోహ మొనర్చినవాఁ డగును- స్వభాషయొక్క శుభ్రతను గాపాడుట ప్రతివిద్యావంతునికిని గర్తవ్యము. ఎవరు భాషయందు గ్రామ్యపదములను, బూతులను, ఇతరమాలిన్యములను జేరకుండుప్రయత్న మొనర్తురో యట్టివారు దేశోపకారకు లగుదురు. విద్యాధికులు తమయందుంపఁబడిన యీ భారమును సరిగ నిర్వహించినయెడలఁ దమదేశమున కౌన్నత్యమును, సురక్షకత్వమును దెచ్చినవా రగుచున్నారు.]

(2) కేరళవాఙ్మయమునందలి నూతనపరిస్థితులను గూర్చి కేరళసంఘమువారికుపన్యసించుచు సి. అమ్యతవిూనను గా రిట్లు చెప్పియున్నారు.

'నూతనకవులు శృంగారరసభూయిష్ఠముగఁ దమరచనముల గావించుచున్నారు. కేవలము శృంగారమును గూర్చియే గాక యితరవిషయములను గైకొని వీరు తమగ్రంథముల రచియింపనగును. తాము రచియించుపద్యములనుగూడ వీరు 'Mysticism' అనుపేర బాఠకుల కర్థముగాకుండ రచించుచున్నారు. అదితప్పు. కాళిదాసుని కవిత్వమువలెఁ గవిత్వము విస్పష్టముగ నర్థ మగుచుండవలెను. విమర్శకుల ప్రతిభావిశేషముచే విశేషార్థముల నీయవచ్చును. ఈసందర్భమునఁ బాశ్చాత్యుల ననుకరింపరాదు.'

(3) కన్నడ, కేరళములను గూర్చిన పైయభిప్రాయము లాంధ్రమునకు వర్తించు నని సహృదయులకు గోచరింపకమానదు. నేఁటి యాంధ్రరచనములఁ గొనినచో నందలి శృంగారము, నన్యభాషాసంప్రదాయము, నన్యదేశీయములు, Mysticism అనుపేర నూతనకవు లర్థముగాకుండ నొనర్చురచనములు, గ్రామ్యభాషాప్రయోగములు, భాష కపకృతిని గావించుచున్న వనుట విస్పష్టము. శైలియందు స్పష్టతయు, సరళతయు నావశ్యకములు.

ఆముక్తమాల్యద రచనాకాలము.

—: కుందూరి యీశ్వరదత్తుగారు, బి. ఏ. కాకినాడ :—

ఆంధ్ర ప్రౌఢప్రబంధకావ్యములలో నొకటి యగు నాముక్తమాల్యదయొక్క రచనాకాలమును గూర్చి మొదట కృషి యొనర్చినవారు కీర్తిశేషు లైన శ్రీలక్ష్మణ రావుగారు. వారు కృష్ణరాయల దిగ్విజయయాత్రలను గూర్చి వ్రాయుసందర్భమున నాముక్తమాల్యదా రచనాకాలనిర్ణయమును గావించి మార్గదర్శకు లయిరి.* ఆనిర్ణయమునం దొకపొరపాటునకు వారు లోనౌటచేత మరలనీవిషయము వ్రాయ వలసివచ్చినది.

గ్రంథనిబంధనకాలనిర్ణయమునకుఁ దద్గ్రంథములోని ప్రథమాశ్వాసమునందలి కృతిపతిప్రశంసయును, నాశ్వాసాంతపద్యములును ముఖ్యసాధనములు. ప్రథమాశ్వాసములో రాయలు తానిష్టదేవతాస్తుత్యాదిక మొనర్చినపిమ్మట గ్రంథ రచనాకారణము నిట్లువ్రాసెను.

"అని యిష్టదేవతావందనంబుఁ జేసి మున్నేఁ గళింగదేశవిజిగీషామనీమం దండెత్తి పోయి విజయవాటిం గొన్నివాసరంబు లుండి శ్రీకాకుళనికేతనుం డగు నాంధ్రమధుమథను సేవింపఁ బోయి హరివాసరోపవాసం బచ్చటఁ గావింప నప్పుణ్యరాత్రచతుర్థయామంబున,

సీ. నీలమేఘముడాలు డీలుసేయఁగఁజాలు మెఱుఁగుఁజామనచాయ మేనితోడ
నరవిందములకచ్చు లడఁగించు జిగిహెచ్చు నాయతం బగుకన్నుదోయితోడఁ
బులుఁగుఱాయనిచట్టుపలవన్నెనొరవెట్టు హొంబట్టు జిలుఁగురెంటంబుతోడ
నుదయార్కబింబంబు నొఱపు విడంబంబు దొరలంగ నాడు కౌస్తుభముతోడఁ
దమ్మికేలుండఁ బెఱకేల దండయిచ్చు, లేములుడిపెడు లేఁజూపులేమతోడఁ
దొలఁకుదయఁదెల్పుచిఱునవ్వుతోడఁగలఁద, దంధ్ర జలజాక్షుఁడిట్లనియానతిచ్చె.

సీ. పలికి తుత్ప్రేక్షోపమల జాతి పెంపెక్క రసికు లౌనన మదాలసచరిత్ర
భావధ్వనివ్యంగ్యసేవధిగాఁగఁ జెప్పితివి సత్యావధూప్రీణనంబు
శ్రుతిపురాణోపసంహిత లేర్చి కూర్చితి సకలకథాసారసంగ్రహంబు
శ్రోత్రఘచ్ఛటలు విచ్చుగ రచించితి సూక్తి నైపుణి జ్ఞానచింతామణికృతి
మఱియు రసమంజరీముఖ్య మధురకావ్య, రచన మెప్పించికొంటిగీర్వాణభాష

* ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. సప్తమసంపుటము. పుట. 213.

నంధ్రభాషయసాధ్యంబె యందునొక్క, కృతివినిర్మింపుమిఁక మాకుఁ బ్రియముగాఁగ."

పై వాక్యముల ననుసరించి రాయలు తనదిగ్విజయయాత్రాసందర్భమున శ్రీకాకుళము వెళ్ళినట్లును, శ్రీకాకుళనికేతనుఁ డగు నాంధ్రవిష్ణువును దర్శించి నట్లును, దేవుని సేవించినదిన మొకహరివాసర మైనట్లును దెలియుచున్నది. కృష్ణరాయలు శ్రీకాకుళేశ్వరుని సేవించినట్లు మన కొక ప్రబలనిదర్శనము రాయలా దేవుని కిచ్చిన ధర్మశాసన మున్నది* ఆశాసనప్రకారము రాయలు శాలివాహన శకసంవత్సరము 1440 అగు బహుధాన్యనామసంవత్సర కుంభసంక్రమణపుణ్యకాలమునందు దేవుని దర్శించి, యాదేవుని నిత్యనైవేద్యములకు, అంగరంగవైభవాలకు, కొండపల్లి వినుకొండ సీమలలోని కొన్ని గ్రామములను ధారాపూర్వకముగ నిచ్చెను. ఆంగ్లమానము ప్రకారము బహుధాన్యసంవత్సరమునందలి కుంభసంక్రమణపుణ్యకాలము క్రీ. శ. 27-1-1519, A. D. అగుచున్నది. ఆముక్తమాల్యద లోని వాక్యము ననుసరించి, రాయలు దేవుని సేవించిన దిన మొకహరివాసరము. ఇచ్చట హరివాసరశబ్దమును హరిదినమునకుఁ బర్యాయపదముగ రాయలు వ్రాసి యుండెను. లెక్క వేసి చూడఁగా, కుంభసంక్రమణపుణ్యకాలమును, బహుధాన్య సంవత్సర మాఘ బహుళైకాదశియు నొక్కదినముననే సంభవించెను. కాఁబట్టి రాయలు వ్రాసినవాక్యము సత్య మని తెలిసికొన్నారము.

గ్రంథనిబంధమునకుఁ దలపెట్టవలసినయవసర మాపుణ్యదినముననే కల్గెను. ఆదినము మన సారస్వతమునకు సహిత మత్యంత పుణ్యదిన మని మనవి చేయుచున్నాఁడను.

ఆముక్తమాల్యదలోని యాశ్వాసాంతపద్యములు కర్ణాటకసామ్రాజ్యచరిత్రకారున కత్యంతోపయోగకరములు. గ్రంథరచనాకాలనిర్ణయమున కమూల్యమైన సహకారములు. ప్రథమాశ్వాసాంతమున, నెల్లూరి జిల్లాలోని యుదయగిరిముట్టడియును, ద్వితీయాశ్వాసాంతమునఁ గొండవీటిదుర్గసాధనమును, తృతీయాశ్వాసాంతమునఁ గొండపల్లివిజయమును, చతుర్థాశ్వాసాంతమున సింహాచల పొట్నూరివిజయస్తంభనిర్మాణమును, పంచమాశ్వాసాంతమునఁ గంబాపిపురీవప్రవలయవిధ్వంసగాథయు, షష్ఠాశ్వాసాంతమున నైరామనపట్టణ విధ్వంసచరిత్రయు, మనోహరముగా రాయలు వర్ణించెను. అవి యన్నియు సుప్రసిద్ధచరిత్రాంశములు. ఇందలి వర్ణనచిత్రములో రాయలు తన దిగ్విజయయాత్రలను గాలక్రమానుసారముగాఁ బ్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ, షష్ఠాశ్వాసములలో వరుసగ వర్ణించి, తాను గవియును, జరిత్రకారుఁడు నయ్యెను.

* No. 981 South Indian Inscriptions. Vol. IV.

నైరామనయుద్ధము.

పై యుద్ధవర్ణనములలో : రాయలు కాలక్రమమును బాటించె నని చెప్పితిని. ఇంతవఱకును రాయలు రాయచూరుయుద్ధమును బేర్కొనలే దని చరిత్రకారుల యభిప్రాయము. పోర్చుగీసు చరిత్రకారుఁ డైన న్యూనిజ్ రాయచూరుయుద్ధము ను దాను గన్నులారఁ జూచినాఁడేమో యనునట్లు యుద్ధవర్ణనమును గావించెను. రాయలు పేర్కొన్న నైరామనయుద్ధమె రాయచూరుయుద్ధస్మరణ మని స్పష్టముగఁ జెప్పుటకుఁ బ్రబలప్రమాణ మున్నది. ఈనైరామన మేమో తెలియక చరిత్రకారు లూరకుండిరి. ఇది రాయచూరు జిల్లాలోని, మాన్వేపురమున కీశాన్యమూల నున్నగ్రామము. నైరామనమున కిప్పటిపేరు నిరుమానూరు* స్యూయెల్ దొరవారీయుద్ధకాలనిర్ణయమును క్రీ. శ 19-5-1520 A. D. గా నిర్ణయించిరి.[1] ఇదియె రాయల కడపటియుద్ధముగ న్యూనిజ్ చెప్పియున్నాఁడు. రాయలును, ఆముక్తమాల్యదలోఁ జెప్పుకొన్నాఁడు. కాఁబట్టి రాయలు, ఆముక్తమాల్యద రచనమును దలపెట్టినదినము క్రీ. శ. 27-1-1519. తా నొనర్చిన దిగ్విజయముల నన్నిటినిఁ బేర్కొని, కడపటిది యగు నైరామన (రాయచూరు) యుద్ధమును సహితమును బ్రశంసించియుండుటచేత, రాయలు గ్రంథమును క్రీ. శ. 1520 సం॥ లో గాని, క్రీ. శ. 1521 సం॥ లోఁ గాని పూర్తి గావించియుండును. రాయచూరు యుద్ధానంతరము రాయలు విజయనగరములో విచ్చేసినట్లును, వెంటనే మరల ఏదిల్‌షాహాపై దండువెడలి, కులబర్గాపట్టణమును బట్టుకొని యందలి బహమనీ రాజపుత్త్రులను జెఱనుండి విడిపించినట్లును న్యూనిజ్ వ్రాయుచున్నాఁడు.[2] న్యూనిజ్ వ్రాఁతలే సత్యము లని నమ్ముట కెక్కువ యవకాశము గలదు. అతఁడు రాయల కత్యంతసమకాలికుఁడు. పైవృత్తాంతములు జరిగిన పదిపం(డె)ండు సంవత్సరములలోనే న్యూనిజ్ తనకుఁ దెలిసిన విషయములు వ్రాసియుండెను. రా

* నైజాముగవర్న్మెంటివారి ఆర్షశాఖాధ్యక్షులగు 'యజ్‌దానీ'గారు వ్రాసినలేఖను బొందుపఱచుచున్నాను.

"The Modern name of 'Nairamanam' is 'Nirumanuru,' a small village about seven miles N : E, of Mauvi in Raichur District"

ఈవిషయమును దెల్పినందులకు వారికి నే నెల్లపుడును గృతజ్ఞుఁడను.

1. Forgotten Empire Page 147.

2. Forgotten Empire. Page 357. "Full of fury at this he entered to Kingdom of Daquem and marched against to city of Culbergura and destroyed it and razed to fortress to the ground, and the same with many other places."

యలు, ఆముక్తమాల్యదలో సింహాచల పొట్నూరి విజయస్తంభ ప్రశంస యొన
ర్చినవెంటనే, రెండు నూతనవిషయములను జేర్చెను.

... ...

తే. తిరుగు హరిపురిసురతరుసురల మరగి, బహుళహాళహాళి భృతకలబరిగినగర
నగరపురవరపరిబృఢ జవనయవన, కృతన భవదసి నసిఁ దెగి కృష్ణరాయ.

మ. అలుక న్ఘోటకఘట్టికాఖురపుటీహల్య న్ఖురాసానిపు
చ్చలు వోఁదన్ని, చలచ్చమూగజమదాసారప్లుతిన్ గీర్త్రిపు
ష్కలసస్యం బిడి, యేకఘాటి బళిరా కట్టించి తౌద్రుష్టికే
దులఖానోగ్రకపాల మర్ధపహరిద్భ్యాజాంగలశ్రేణికిన్.

ఏదులఖాను సంబంధమైన యీకడపటిపద్యము షష్ఠాశ్వాసాంతపద్యమైన నైరామనయుద్ధప్రశంసయుఁ బై నుదహరించిన కలుబరిగీనగరవిజయంబుల-నొక్కసారి జరిగినవె. ఈయేదులఖానుఁ డెవరో యని శ్రీలక్ష్మణరావుగారు విపులముగఁ జర్చించిరి. నాయభిప్రాయము, రాయచూరుయుద్ధములో రాయలు, ఏదిల్ షాహ సేనానులలో ముఖ్యుఁడైన సలబత్ ఖానుని బట్టుకొని చెఱయం దుంచినట్లును దరువాత నతనిశిరచ్ఛేదనము రాయ లాజ్ఞాపించినట్లును న్యూనిజ్ వ్రాసియున్నాఁడు. అతఁడె యీయేదులఖానై యుండనోపును. ఇది నాయూహ. న్యూనిజ్ వర్ణనమును, బైపద్యమునందలి వృత్తాంతమును సరిపోవుచున్నవి.*

పై విషయము లన్నింటిని సమన్వయించుకొనినచో, రాయచూరుయుద్ధానంతరమును గలుబరిగీనగరపురవిజయానంతరమును, రాయలు విద్యానగరమందు విచ్చేసి, సుఖాసీనుఁడై యుండి, కావ్యమును, బూర్తి గావించియుండును. క్రీ. శ. 1520 సంవత్సరము రాయ లీసమరసంరంభము లైనపిమ్మట క్రీ. శ. 1521 సంవత్సరములోఁ గావ్యమును బరిసమాప్తిని గావించె నని యూహించుటయే సమంజస మని తోఁచెడిని. ఇందలి సందర్భాసందర్భములను బరిశోధకులు చర్చించి, విషయనిర్ణయమును గావింతు రను నమ్మకముతో ముగించుచున్నాఁడను.

---

* Forgotten Empire Pages 341, 342, 356. "The King............angrily commanded that Salebatacao who was then in Bisnaga, should be beheaded; and this was at once done as the message arrived."

శ్రీనాథకవిప్రయోగములు.

— బండారు తమ్మయ్యగారు, అమలాపురము. —

మ. స్మరసంహారకపాదపద్మయుగళీసంసేవనోన్మత్తుఁడై
సరసప్రాకటసత్కవిత్వగరిమన్ సాటెవ్వరున్ లేక సు
స్థిరమౌ కీర్తిని గాంచినట్టి కవితాశ్రీనాథు శ్రీనాథు మ
ద్గురునాథున్ మదిలోన నెల్లపుడుఁ గొల్తున్ భక్తివిస్ఫూర్తిమై.

కవిత్వమునకును గవిజీవితమునకు నొకవిధమగు నవినాభావసంబంధము న్నదనుట నిర్వివాదాంశము. ఒకకవి కవితను గాని యందలిపదప్రయోగములను గాని లెస్సగా గ్రహింపవలెనన్నచో నాతనిదేశము, కాలము, కులము, శీలము, మతము, ఆశ్రయము నప్పటియాచారవ్యవహారములు మున్నగు తజ్జీవితసంబంధ విషయములను విమర్శించి తెలిసికొనుట యావశ్యకము. శ్రీనాథుఁడు పదునేనవ శతాబ్దియందు వెలసిన ప్రఖ్యాతాంధ్రకవి. అనన్యసామాన్యకవితాపాండిత్యశౌండీర్యమునఁ గవిసార్వభౌమబిరుదమును స్వయముగ నార్జించి యిప్పటికినిఁ జెక్కు చెదరకుండ దానిని నిలువఁబెట్టుకొనినయొకయపూర్వవ్యక్తి. ఈశ్వరశబ్దము శివుని యందువలెఁ గవిసార్వభౌమబిరుద మీతనియెడ నన్వర్థ మని చెప్పినచో నాంధ్ర వాఙ్మయమున నాతనికిఁ గలస్థానమునుగూర్చి వేఱుగ వివరించుట యనవసరము. ఈతనికవితామహిమము,

సీ. "పంపావిరూపాక్షబహుజటాజూటికారగ్వధప్రసవసౌరభ్యములకుఁ
దుంగభద్రాసముత్తుంగవీచీఘటాగంభీరఘుమఘుమారంభములకుఁ
గళసాపురప్రాంతకదళీవనాంతరద్రాక్షాలతాఫలస్తబకములకుఁ
గర్ణాటకామినీకర్ణహాటకరత్నతాటంకయుగధాళధళ్యములకు
నిర్నిబంధనిబంధమై నెనయఁ" జాలునది—ఇఁకఁ బాండితీసంపద యన్ననో—

సీ. "శ్రుతిపురాణాగమస్మృతిసాంఖ్యసిద్ధాంతకబళనవ్యుత్పత్తిగౌరవంబు
సంస్కృతప్రాకృతశౌరసేనీముఖ్యభాషాపరిజ్ఞానపాటవంబు
పన్నగపతిసార్వభౌమభాషితమహాభాష్యవిద్యాసమభ్యాసబలము
అక్షపాదకణాదపక్షిలోదీరితన్యాయకళాకౌశలాతిశయము
పూర్వకవిముఖ్యవిరచితాపూర్వకావ్య, భావరససుధాచర్వణప్రౌఢతయును"
గలిగి విలసిల్లునది.

అతనిసువర్ణకవిత్వ మప్పటికి నిప్పటికి నెప్పటికిఁ గూడఁ గనకాభిషేకసత్కారముల నందఁగలదు. పండితమూఁడులగుండెలు దిగ్గురనునట్లు లీతనివిజయడిండిమము కలకాలము మ్రోఁగుచునే యుండును.

మనదౌర్భాగ్యమూలమున శ్రీనాథుఁడు స్త్రీలోలుఁడు, ధనలోలుఁడు ననుదురభిప్రాయములు మనదేశమున వ్యాప్తములయి వేళ్ళుచాఱుకొనినవి. వీనిని స్థిరీకరించుటకుఁ బూటకంపుఁబ్రాయము లగుచాటువులు, పుక్కిటిపురాణములు, పామరులనానుడులు, ఐతిహ్యములు దక్క నమ్మఁదగిన చరిత్రప్రమాణములు గాని గ్రంథాధారములు గాని కానరావు. ఈతని గ్రంథములను దిలకించిన సందోక్ష శృంగారమే గాక సకలరసములు నందు విశేషముగ భక్తిరసమును దాండవమాడుచుఁ జదువువారికి వినువారికిఁ గూడఁ దన్మయత్వము నాపాదించుచుండును. కావుననే చేమకూరపాకమునకుఁ బ్రథమభోక్తయు, రసికకవిచక్రవర్తియు నగుతంజాపూరి రఘునాథభూపాలుఁడు తనవాల్మీకిచరిత్రమున నీతని నిట్లు ప్రశంసించినాఁడు.

శా. సందర్భంబు నవార్థగర్భమగుచుం జాటుక్రియం మించఁగాఁ
 జిందుల్ద్రొక్కుచు నిండి యంతట రసశ్రీ మెచ్చుగొల్పంగ నా
 నందాంభోధితరంగముల్ బలెఁ బ్రబంధంబుల్ భువిన్నిల్పి దా
 నం దెల్లంబుగఁ గీర్తిఁ గాంచి మను శ్రీనాథుం బ్రశంసించెదన్.

అట్లగుట శ్రీనాథునియందుఁ బయిని జెప్పిన దుర్గుణముల నాపాదించుట కాతని గ్రంథములు మాత్ర మొకించుకయు సహాయకములు కాఁజాల వని వేఱ చెప్పనక్కఱ లేదు. శ్రీనాథుఁడు స్త్రీలోలుఁడు, ధనలోలుఁడు ననుదురభిప్రాయములను మనమున నిడికొని యాతనికావ్యములఁ జదివినచో నందలిపదప్రయోగముల సారస్యము గోచరమయి తత్తవితాపరమార్థసిద్ధి మనకు లభ్యము కానేరదనియే నాయాశయము. కావున లోకమున వ్యాప్తమయిన యీదురభిప్రాయములను గొంతవఱకయిన నిర్మూలన మొనర్చుట కయి "శ్రీనాథమహాకవి గుణతత్త్వవిచారము" అనుకవిచరిత్రవిమర్శనమును వ్రాసితిని. (అది యింకను నముద్రితము. కేవలము చరిత్రవిషయములకు సంబంధించిన యందలి యొకటిరెండుఖండములు మాత్రమే పదేండ్లక్రిందట, ఆంధ్రపత్రికాసారస్వతానుబంధములోఁ బ్రకటితములయినవి).

శ్రీనాథుఁడు భారతరామాయణములవంటి యేయుద్గ్రంథమునో గైకొని యాంధ్రీకరించి జీవిత మంతయు దానికి ధారవోయక, దినదిన ప్రబంధనిర్మాణ మొ

నర్పిబహుగ్రంథములు రచించుట యాతని ధనలోలత్వమునకు నిదర్శన మని యొక బుద్ధిమంతులు వ్రాసిరి. ఇట్లే శ్రీనాథుని స్త్రీలోలత్వమును నిరూపించుటకయి యాతని గ్రంథములలోని కొన్ని పద్యములకుఁ దమ కనుకూలములయిన విపరీతార్థములను జెప్పుచు మఱికొందఱు మహానుభావులు వ్రాసిరి. ఇట్టివ్రాఁతలకుఁ, గుశంకలకుఁ దగినసమాధానములు పూర్వోక్తగ్రంథమున వ్రాసితిని. శ్రీనాథునకు నే నర్పించుకొనిన "గురుదక్షిణానవరత్నము"లలోఁ గూడ వీనిని దిఙ్మాత్రముగ సూచించితిని. అందలియొకపద్యము మాత్ర మిట నుదాహరించెదను:—

సీ. అఖిలదుర్గుణకందమగు యౌవనమునంద శివపదార్చనరతిఁ దవిలినావు
ఆగమజ్ఞానతత్త్వార్థసేవధి వయి నిగమాంతవేది వై నెగడినావు
శృంగారశివమూర్తిఁ జింతించి మది భక్తి శృంగారరసము వర్షించినావు
భవునకుఁ దద్భక్తవరునకు లేశంబు భేదంబు లేమి భావించినావు
కొనుట యిచ్చుటలు భక్తులయెడనే పోలు నెంతయు ననుగుట్టు నెఱిఁగినావు
కృతులెల్ల శివభక్తతతి కిచ్చి వారిని నీవలె స్థిరకీర్తి నిలిపినావు
గీ. అట్టినిన్ను స్త్రీధనలోలుఁ డని వచింత్రు, పామరులు గొంద ఱైన నీ కేమికొదవ
బోధపడకున్నె నిజము సద్బుధులకును, సుగుణగణధన్య! శ్రీనాథసుకృతిగణ్య.

ఇంతయేల ? "ఎవ్వ రే మనుకొన్న నా కేమి కొదవ" అని యామహనీయుఁడు స్వయముగనే చెప్పికొనినాఁడు గదా ! "యద్భావం తద్భవతి'' అని పెద్దలు వచింతురు. కావున శృంగారిశేఖరుఁ డనుభావముతో నేమి, శివయోగిశేఖరుఁ డనుభావముతో నేమి, యెవ రేతెఱంగునఁ దిలకించిన నారీతిని శ్రీనాథుఁడు వారివారి భావానుగుణముగ గోచరింపనోపును. అతఁడు శ్రీనాథుఁడు గదా! అతని ప్రభావ మట్టిది కాఁబోలును. కావున నీగొడవ నిఁక విడిచెదముగాక.

శ్రీనాథుని గ్రంథము లన్నియు నించుమించుగ శివభక్తిప్రతిపాదకములు. ఆతనికాలము నాఁటికి వీరశైవము రాజాదరము నంది విశేషప్రచారములో నున్నది. ఆతని నాదరించిన రెడ్డిరాజులు వీరశైవులు. ఆతని కృతిపతు లందఱు వీరశైవులు. ఈశ్వరార్చనకళాశీలుండ వని గురుశంకరారాధ్యులశిష్యుఁడు మామిడి సింగనామాత్యుఁ డీతని హెచ్చరించినాఁడు. తనకును నీసింగనామాత్యునకును గూడ గోత్రకర్త యైనభారద్వాజుఁడు శివునివలన స్వయముగ నొందిన శైవదీక్ష నీతఁడు నైషధములో నిట్లు ప్రశంసించినాఁడు.

శా. "తోరం బైనతపోవిశేషమున సద్యోజాతవక్త్రంబునన్
గౌరీవల్లభుచేత దీక్షగొనియెన్ సప్తర్షులం దొక్కఁ డై
తారావీథి నలంకరించెఁ గొనియెం బ్రయ్యర్థసంఘాతమున్
భారద్వాజమహామునీంద్రుఁ డగదే భక్తిం బ్రశంసింపఁగన్."

"దీయతే లింగసంబంధః క్షీయతే చ మలత్రయమ్ ;
దీయతే క్షీయతే యస్మా త్తస్మా ద్దీక్షేతి కథ్యతే॥

అని శివాగమపురాణములలో దీక్షాశబ్దము నిర్వచింపఁబడినది. శ్రీనాథుని కృతిసమర్పణములో "తస్మై దేయం తస్మా ద్గ్రాహ్యం" అను వీరశైవమతరహస్యము గర్భిత మయి యున్న దేమో యని నాయాశయము. ఇత్యాదికారణములచే శ్రీనాథుఁడు వీరశైవదీక్షితుఁ డగుబ్రాహ్మణుఁ డనఁగా నారాధ్యబ్రాహ్మణుఁ డయి యుండు నేమో యని నాకుఁ బ్రబల మయిన యనుమాన ముదయించి యందుఁ గూర్చి, ఆంధ్రపత్రిక రుధిరోద్గారిసంవత్సరాది సంచికలోఁ జిన్నవ్యాస మొకటి ప్రకటించితిని. కొందఱు సహృదయు లామోదించి నామతము నవలంబించిరి. కాని మఱికొందఱి కిది కంటకమయ్యెను. వారు నావ్యాసముపయి విమర్శనములు ప్రకటించిరి. వారిసమాధానములు సంతృప్తికరములయి నాయనుమానమును నివారింపకపోవుటచే సత్యనిశ్చాయకబుద్ధితో మరల విశేషవిమర్శనపూర్వకముగ సమాధానము లొసంగితిని. అందుపయి వారు బదులిడక మౌనము నవలంబించిరి. మౌన మర్థాంగీకారసూచక మేమో యని నేను నామత మింకను మరల్చుకొనలేను.* శ్రీనాథుఁ డేమతమువాఁడయినను గవితారసజ్ఞుల కెల్ల నారాధ్యుఁడే. అతఁ డారాధ్యబ్రాహ్మణుఁడయినంతమాత్రమునఁ గాని, శృంగారిశేఖరుఁడు గాక శివయోగిశేఖరుఁ డయినంతమాత్రమునఁ గాని, నా కొలికినది గాని కా దనువారికిఁ దొలఁకినది గాని లేదు. కాని కవుల పదప్రయోగముల సారస్యమును సక్రమమయిన భావములను గ్రహించుటకుఁ దక్కినజీవితవిషయములతో పాటుగా వారి మతశీలనిర్ణయముకూడ నవసర మగు నని మొదటనే మనవిచేసితిని గదా! అ ట్లెఱుంగకపోవుటచేఁ గలుగునసర్థకముల కీక్రింది దృష్టాంతములఁ

* భారతి (సం. 4 సంచి. 11) లో శ్రీయుత సి. శివయ్యశాస్త్రిగారు "కాళిదాసకవి కార్తికేయభక్తుఁడు" అనువ్యాసమున శ్రీనాథుని నారాధ్యబ్రాహ్మణునిగ విశ్వసించిరి. కాశీఖండమునందలి సూర్యోదయవర్ణనపద్యముల వినుర్వించుచు మఱియొక రీతనిని సహార్షికఁ దిలకించిరి. ఇట్లు నేఁటివారు కులు కొంద ఱయిన విమలసినూత్నదృష్టితో శ్రీనాథు నవలోకింపఁ గల్గుటకు నావ్యాసము లేశమయిన నుపకరింపఁ జాలిన చో నాపరిశ్రమము నిరర్థకము కా దని యూఱట నొందుదును.

జిత్తగింపుఁడు. ముఖ్యముగ మూఁడు ప్రయోగములఁ గూర్చి మాత్రము ప్రస్తుత ము ముచ్చటింప నెంచితిని.

1. హరవిలాసము ద్వితీయాశ్వాసములో, చిఱుతొండభక్తుఁడు, తనభక్తిని బరీక్షించుటకయి కుహనాశివయోగిరూపధారియై వచ్చిన శివుని కొఱకు సిరియాళకుమారునిఁ జంపి వంటకముచేసి యారగింపఁబెట్టు సందర్భమున శ్రీనాథుఁ డిట్లు వ్రాసినాఁడు.

"అనంతరంబ చిగురు మునుఁగునుం గాని నిడుపు వెడల్పుం గల కదళీఫలాశంబు నడిమియీనియఁ బుచ్చి పఱచి యుదకంబునం బ్రక్షాళించి యుపస్తరించి పాయసాపూపపుండ్రేక్షు ద్రాక్షాగోక్షీరమధుశర్కరాఘృతదధిరసావళీ శాకపాక శిఖరీపానకంబులతోడ గారాపుంగొడుకుపాల మేలోగిరంబుతోడం గూడ భరితభోజనంబుగా వడ్డించి గ్రుడ్డిసువ్వకు సైత మల్లే సమర్పించి, దేవ! భక్తవత్సలరూప! శివయోగీశ్వరరూప! విరూపాక్ష! యమృతాహారం బారగించి రక్షింపుమని చిఱుతొండఁడు భార్యయుం దానును భక్తితాత్పర్యవిశ్వాసపురస్సరంబుగా నమస్కరించిన—"

1927-28 సంవత్సరమున స్కూలుఫయినలు పరీక్ష కేర్పఱచిన పఠనీయ గ్రంథభాగములలో సిసిరియాళకథ చేరినది. అప్పుడు పయికథాభాగమందలి "భరితభోజనంబుగా వడ్డించి" అనుదానికి విద్యార్థులకుఁ బండితు లేమి యర్థము చెప్పిరో తెలియదు. కాని శ్రీనాథుఁడు శృంగారిశేఖరుఁ డనియును, అద్వైతమతస్థుఁ డనియుఁ దలంచు సుప్రసిద్ధపండితు లొకరప్పుడు భారతిలో వినోదవిమర్శ మొకటి వ్రాసి "భరితభోజనము" అనుటకు సరియైన కవిపాఠము "భరితభాజనము" అని యై యుండు ననియు నట్లు సవరించుకొనవలసిన దనియు హెచ్చరించిరి. కాలక్షేపవినోదమునకయి యొకనాఁడు భారతిని జదువుచుండఁగా నా కప్పు డీ వినోదవిమర్శనము విప్రవినోదమువలె గోచరించి యాశ్చర్యమును గలిగించెను. అంతకుఁ బూర్వమే చెన్నపురములో వెలువడు "కళ" యనుపత్రికలోఁ బ్రకటితమయిన "శ్రీనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁడు కాఁడా?" అను నాప్రతివిమర్శవ్యాసమున వీరశైవమతరహస్యముల నెఱింగిన కేవలవీరశైవులకే తెలియఁబడు "భరితభోజనము" మున్నగు వీరశైవపారిభాషికపదప్రయోగములు కూడ శ్రీనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁ డని యెంచుటకు సాధకములు కానోపు నని నేను వ్రాసి యుంటిని. పూర్వోక్తపండితు లావ్యాసమును జిత్తగించియే యుండుదురు. కాని

దానిని వారు పాటింప నిచ్చగించి యుండరు. పాపము వీరు ప్రకటించిన యీ సవరణను బాఠశాల లందలి పండితులు విద్యార్థులు నప్పు డెంతవఱ కనుసరించిరో తెలియదు. శ్రీపోలవరము జమీందారుగారు తొలుదొలుతఁ బ్రకటించిన హరవిలాసములోను, తరువాత వావిళ్లవారు ప్రకటించిన పునర్ముద్రణములోను, వ్రాఁతప్రతులలోను "భరితభోజన" మనుపాఠమే యున్నది. అట్టిచో శ్రీనాథుని యీపదప్రయోగముయొక్క యర్థము నౌచిత్యము తమకుఁ దెలియనప్పు డూరక యుండుట లెస్సగాని యనవసరముగ నిట్టిసవరణలను బ్రతిపాదించుట సాహసాతిసాహస మని చెప్పకతప్పదు. వీరు సూచించిన "భరితభాజన" మనుసవరణ పరిహాసభాజనమునకే గాని యర్థప్రయోజనమున కిసుమంతయు నుపకరింపనేర దని నాయాశయము. వీరశైవులలో ననేకవిధము లయిన ప్రసాదనియమము లున్నవి వానిలో భరితభోజనవ్రత మొకటి. తాను భరింపఁదగిన యాహారపదార్థము నంతయు నొక్కమాఱె వడ్డించికొని యనఁగా మరల మాఱు కోరక యిష్టలింగార్పణ మొనర్చి యించుకయు మిగులకుండ భుజించుటను భరితభోజన మందురు. పిడుపర్తి సోమనాథకవి ప్రభులింగలీలలోని యీక్రింది పంక్తులలోఁ గూడ నీభరితార్పణవ్రతము పేర్కొనఁబడినది. చిత్తగింపుఁడు.

"భవులు భాండంబులు" పట్టంగరాని, సవిశేషనియమముల్ సలుపుచునుండు,
నట్టివ్రతస్థులు నన్యపాకములు, ముట్టి భుజింపని ముఖ్యవ్రతులును,
బరపాకముల చేతఁ బట్టనివారు, భరితార్పణము సేయు భవ్యశీలురును"—

హరవిలాసమందలి పయికథాభాగమునఁ బ్రకరణౌచిత్యమును బాటించి శ్రీనాథుఁ డీభరితభోజన శబ్దమును బ్రయోగించినాఁడు. చిఱుతొండఁడు నాతని సతియు శివయోగి కారగింపుగాఁ బెట్టుచున్నది తాము కడుపారఁ గనిపెంచిన ముద్దుకుమారునిఁ జంపివండిన మాంసాహారము. అట్టియెడ దానిని గొంత కొంత మరల మరల వడ్డించు మని కోరుట యాశివయోగికిఁగాని, యెంతయగ్నిపరీక్షకు లోనగుచున్నను వడ్డించెడి యాపుణ్యదంపతులకుఁ గాని యుచితము కాదు. ఇట్టి వెన్నియో యాలోచించి శ్రీనాథుఁడీభరితభోజనశబ్దమును బ్రయోగించి యుండఁగా జంకుకొంకులు లేక దానిని సవరింపఁజూచుట నే మని వాకొనవలెనో తెలియకున్నది. కృతికర్త, కృతిభర్త, కథాపాత్రములు నందఱు వీరశైవు లని తలం పున్ననేగదా యిందలి ప్రయోగౌచిత్యము గోచరించును.

ఇంతకు మనపండితులు సూచించిన సవరణవలన మన కర్థప్రయోజనము

గలుగకున్నను వారికిఁ గావలసిన వేఱొండు ప్రయోజనమునకయి యది యించుక సహాయకము కాఁబోలును. "భరితభాజనముగా వడ్డించిన" అని వారు చెప్పుదానికి భోజనమునకయి యుంచిన భాజన మనఁగాఁ బళ్లెరమో పత్త్రమో పూర్తిగా నిండునట్లు లనఁగా, అమ్మవారికిఁ గుంభము పోసినట్లు వడ్డించె నని వారి యభిప్రాయము కానోపును. చిగురు ముదురుఁ గాని నిడుపు వెడల్పుఁ గల కదళీపలాశంబు నడిమియీనియఁ బుచ్చి పఱచి" అని మొదట నున్న వాక్యమును జూచి యీపఱచినయరఁటియాకంతయు నిండునట్లుగా ననియే వారు తలంచి యుందురు. ఇది యే మని యెవ రైన నడిగినచో శ్రీనాథుఁడు భోజనప్రియుఁడు, తిండిపోతును; అందుచే నిట్లే యాతఁడు వ్రాసియుండు నని సమాధాన మొసంగుదురు. శ్రీనాథుఁడు శృంగారిశేఖరుఁ డయ్యును ముగ్గతిలఁబడక యనేకసంవత్సరములు జీవించినాఁ డఁట. అందుచే నాతని కేళీవిహారములు కొనసాగుటకయి విస్తరినిండ మస్తుగా సుష్ఠయిన భోజనాదికము లాతనికిఁ గావలయు నఁట. అందుచేతనే తనగ్రంథములలో నాహారవర్ణనాసందర్భములు వచ్చినప్పుడు వానినిజాల దివ్యముగాఁ జేసినాఁడఁట. ఇత్యాదిగా వారివిమర్శపంథ సాగుచుండును.

మహాశయులారా! చూచితిరా! "కౌపీనసంరక్షణార్థ మయం పటాటోపః" అనునట్లు శ్రీనాథుఁడు స్త్రీలోలుఁ డనుదురభిప్రాయము మనపండితుల నెట్టిపెడదారులం బట్టించుచున్నదో! మొదట శ్రీనాథుఁడు భోజనప్రియుఁ డను విపరీతసిద్ధాంతమునకు దారితీయించినది. దానినిబట్టి "భరితభోజనము" మున్నగు నర్థవంతము లగునాతనిప్రయోగములను జంకు గొంకులు లేక యిచ్చవచ్చినట్లు మార్చివేయు సాహసానర్థములకు హేతుభూత మయినది. కావున నేకవిని గూర్చి యైనను మొదట నొకవిపరీతమయిన దురభిప్రాయమును మనమున నిడుకొనియాతనిగ్రంథమును జదువరా దని నావిన్నపము. అట్లయినచో నిట్టి యనర్థకము లనివార్యములగును. గ్రంథము నుదారదృష్టితో సవిమర్శముగఁ దిలకించి దానిని బట్టియే యాతనిశీలాదికమును నిర్ణయింప నెంచుట శ్రేయస్కరము.

2. ఇప్పటికి రమారమి యైదు వందల సంవత్సరముల క్రిందట నీరాజమహేంద్రవరముననే త్రైలోక్యవిజయసౌధశాలాభ్యంతరమునఁ గాశీఖండరచనావసరమున, అల్లయవేమభూపాలుఁడు మనశ్రీనాథుని నిట్లు ప్రశంసించినట్లు లాగ్రంథావతారికలోఁ జెప్పఁబడినది.

శా. "ఈక్షోణిన్ నినుఁబోలు సత్ప్రభువులు లేరీనాఁటికాలంబునన్
ద్రాక్షారామచళుక్యభీమపురగంధర్వాప్సరోభామినీ
వక్షోజద్వయగంధసారఘుసృణద్వైరాజ్యభారంబున
ధ్యక్షించుం గవిసార్వభౌమ! భవదీయప్రౌఢసాహిత్యముల్.

శ్రీనాథుని శృంగారిశేఖరునిగాఁ దలంచు కొందఱుమహానుభావు లీపద్యమును దమవాదమునకు సాధకముగాఁ గొని యీ 'క్ష' కారప్రాసముతోనే యిం దలిపద్యభాగమును గూడఁ గొంత కలిగియున్న

శా. "అక్షయ్యం బగుసాంపరాయని తెలుంగాధీశ; కస్తూరికా
భిక్షాదానము సేయురా సుకవిరాడ్బృందారకశ్రేణికిన్
ద్రాక్షారామచళుక్యభీమపురగంధర్వాప్సరోభామినీ
వక్షోజద్వయకుంభికుంభములపై వాసించుఁ దద్వాసనల్."

అనుచాటుపద్యమును గూడ శ్రీనాథున కారోపింతురు. ఈపద్యమును శ్రీనాథున కారోపించుటకంటె వేములవాడ భీమకవి కారోపించుట కెక్కువ యవకాశము లున్న వని నాయాశయము. భీమకవి యుద్దండశైలియందలి లోభము చే నీచాటువునందలి పాదైకదేశమును శ్రీనాథుఁడు తనపద్యములోనికి సెరవు తెచ్చికొని యుండును. అట్లగుటనే కాఁబోలుఁ గాశీఖండములో నీపద్యమునకు మునుముందే "వచియింతు వేములవాడ భీమనభంగి నుద్దండలీల నొక్కొక్కమాటు" అని వ్రాసి యటుతర్వాతఁ బయిపద్యమును లిఖియించి భీమకవియందలి గౌరవమును వెల్లడించినాఁడు. భీమకవి—

"ఘనుఁడన్ వేములవాడవంశజుఁడ ద్రాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నాపేరు వినంగఁజెప్పితిఁ దెలుంగాధీశ! కస్తూరికా
ఘనసారాది సుగంధవస్తువులు వేగందెచ్చి లాలింపురా."

అనుపద్యమున 'రా' కొట్టుప్రయోగముతోడనే యొక తెలుంగాధీశునిఁ బయిపద్యములోవలెనే కస్తూరికాఘనసారాదిసుగంధవస్తువులకయి యాచించి నాఁడు. కాకినాడతాలూకాలోఁ దుల్యభాగానదీతటమున నేఁడు 'సంపర' యను పేరితో వ్యవహరింపఁబడు గ్రామము శ్రీనాథుని భీమఖండములోను సంస్కృతభీమఖండములోను గూడ సాంపరాయనిపుర మని యభివర్ణింపఁబడినది. అది భీమకవి జన్మస్థాన మగు వేములవాడకు రెండుమైళ్లదూరములో నున్నది.

పూర్వ మచ్చట నెవరో రాజ్య మేలిన చిహ్నములు నేఁటికిని గానవచ్చు నని యచ్చటివారు చెప్పుచున్నారు. కావున భీమకవి పద్యములోని తెలుంగురాయఁడు సాంపరాయని తెలుంగురాయఁడే కాఁ దగును. ఈతని యింటిపేరికిని సాంపరాయనిపురమునకును గలసంబంధము చరిత్రజ్ఞులు పరిశోధింపఁదగినది. శ్రీనాథునికాలములో సాంపరాయని తెలుంగాధీశుఁడు కానరాఁడు. నెల్లూరుజిల్లా పొదిలిప్రాంతమున రాజ్యమేలిన శంభురాయని కొడుకు తెలుంగురాయఁడు మాత్ర మొకఁ డున్నాఁడు. అతఁడే యితఁ డని మనవారు సంబంధము ముడి వెట్టుచున్నారు. కాని యది సరికా దని నాతలంపు. ఇంతకు "అక్షయ్యం బగు" ......అనుపద్యమును జెప్పినది భీమకవి యైనను శ్రీనాథుఁ డయినను లేక మఱొకఁ డయినను నందలిపరమార్థమును విచారించువా రరుదుగ నున్నారు. ఆపద్యమునకు నాకుఁ దోఁచినయర్థమును, నందుఁ గలవ్యంగ్యార్థమును నాశ్రీంగారశ్రీనాథవిమర్శనములో వివరించితిని. శ్రీవసురాయకవిశేఖరులును, శ్రీశ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి కవిసార్వభౌములును నించుమించుగ నాయర్థముల నంగీకరించిరి. కాని శృంగారగ్రంథమాలలోఁ బ్రకటిత మయిన క్రీడాభిరామము పీఠికలోఁ దత్పీఠికాకర్తలు, అసహ్య మని నాయర్థమును నిరసించిరి. వారి కది యట్లే కావచ్చును. ఇంతకు నీచాటుపద్యముతో నాకిప్పటఁ బ్రసక్తి లేదు. కాశీఖండావతారికలోని యొకపద్యమునందలి "ద్వైరాజ్యభారంబు" అనుశ్రీనాథుని పదప్రయోగములోని భావ మేమి? దీనికి సరియైనయర్థము సమన్వయము నేమి యనుట ప్రస్తుతవిచారణీయాంశము.

ఇందుఁ గూర్చి చరిత్రచతురాననబిరుదాంచితులు శ్రీచిలుకూరి వీరభద్రరావుపంతులుగారు తమ "శ్రీనాథకవి" యాత్మముద్రణములోఁ గొంత చర్చించిరి. వా రడిగినపండితు లెవరును బయిప్రయోగమునకు సరియైన యర్థమును జెప్పరయిరఁట. కొందఱు కవిపాఠము "ద్వైరాజ్యభావంబు" అనియై యుండు ననియు "ద్వైరాజ్య"శబ్దమునకు వైరము అని యర్థము చేసికొని "నీప్రౌఢసాహిత్యములు ద్రాక్షారామచళుక్యభీమవరవేశ్యామణీస్తనలిప్తము లయినచందన కుంకుమములతో వైరమును వహించును, అనఁగా వానికంటె నెక్కుడుగా వాసించు" నను భావమును జెప్పఁ దగు నని సెల విచ్చి రఁట. కాని "ద్వైరాజ్య"శబ్దమునకు వైరమనునర్థ మెట్లు పొసంగు నని యడుగఁగాఁ బ్రమాణములు చూప రయిరఁట. మఱి కొందఱు "ద్వైరాజ్యభారంబు" అనుటకు "రెండురాజ్యములభారము" అని

సువ్యక్త మగుప్రస్ఫుటార్థమునే గ్రైకొని "చందనకుంకుమములు రెండును రెండు రాజ్యములు-ఆరెండింటియొక్క-భారమును వహించు" నని యర్థము చెప్పిరఁట. ఏది యెట్లున్నను, ఆకాలమున రాజుల దర్బారులలో జరుగుమర్యాదలను దెలిసి కొన్నఁ గాని యీపద్యభావమును సరిగా గ్రహించుటకు వీలు కలుఁగ దని చెప్పి శ్రీ వీరభద్రరావుపంతులుగా రాదినములలో రాజులు కవి మంత్రి పురోహిత సామంతాది వర్గముతో నిండుకొలు వున్నప్పుడు వేశ్యామణుల నృత్యగీతాదివి నోదములు జరుగుచుండెడి వనియు నందుచే నీపద్యము చెప్పిన యదనున రాజ సభాగారమున ద్రాక్షారామచళుక్యభీమపురవేశ్యలు గొండ్లి సలుపు చుండఁగా వారి స్తనాంకితము లయిన చందనకుంకుమముల సువాసనలు సభాంతరాళమంత టను గుబాళించునట్లే, నీకవితావాసనలు గూడ సభయం దంతటను వ్యాపించు నని వేమభూపాలుఁడు ప్రశంసించె నని చెప్పుటయే శ్రీనాథుని భావమయి యుండు నని ఫలితార్థమును వివరించినారు. ఇట్టిదే యిందలి భావమయి యుండుననుట కెట్టిసంశయమును లేదు. ఈపద్యమున కించుక ముందు వీరభద్రారెడ్డికొలువుకూ టమును వర్ణించుచుఁ జెప్పిన-

"సీ. త్రైలోక్యవిజయాభిధం బైనసౌధంబు చంద్రశాలాప్రదేశంబునందుఁ
సచివసైన్యాధీశసామంతనృపవారసీమంతినీజనశ్రేణి కొలువఁ
శాస్త్రమీమాంసయు సాహిత్యగోష్ఠియు విద్వత్కవీంద్రులు విస్తరింపఁ
గర్పూరకస్తూరికాసంకుమదగంధసారసౌరభము దిక్పూరితముగ

గీ. నిజభుజావిక్రమంబున నిఖిలదిశలు, గెలిచి తను రాజ్యపీఠి నెక్కించినట్టి
యన్న వేమేశ్వరునియాంక మాశ్రయించి, నిండుకొలువుండెఁ గన్నులపండువగుచు.

అనుపద్యము రెండునాలుగుపాదములుగూడ నిందుకు స్ఫోరకములు కాఁ గలవు. కాని నేనును నామిత్రులు శ్రీ ఇవటూరి సుందయ్యగారును నొక్కనాఁ డింకనుగూర్చి యర్థవిచారము చేయఁగా నింతకంటె విశాలమైన భావము మా కొకటి స్ఫురించినది. గంధసారము మలయజము- ఘుసృణము కాశ్మీరజము- రెం డును రెండు వేర్వేఱురాజ్యముల నుద్భవించినయవి. ఈభారతక్షోణిలో నొకటి దక్షిణమున సేతుప్రాంతమున నున్న పాండ్యరాజ్యమునకును, మఱొకటి యుత్తర మున హిమాలయప్రాంతమున నున్న కాశ్మీరరాజ్యమునకును సంబంధించినవి. మఱియు స్త్రీలకుచములను బర్వతములతోడను దుర్గములతోడను సరిపోల్చుట కూడ మనకవులసంప్రదాయము. కావున నీవేశ్యామణు లలంకరించుకొనిన చంద

నకుంకుమముల పరిమళములు వానియాశ్రయము లగుకుచగిరిదుర్గముల నుద్ఘాటించి సీమాలంఘన మొనరించి యీసభాంతరాళమునం దెల్ల గుబాళించి హృదయాహ్లాద మొనర్పఁగా భవదీయ ప్రౌఢకవితా సాహిత్యములు వాని నధ్యక్షించి యనఁగా వానినతిశయించి యీచందనకుంకుమముల జన్మస్థానము లగుమలయకాశ్మీరములను రెండుపర్వతరాజ్యముల వఱకు ననఁగా నాసేతుహిమాచలపర్యంతము వాసింప నేర్చు నని రాజు చెప్పినట్లు ప్రకటించుటయే శ్రీనాథుని భావమయి యుండు నని మాయాశయము. ప్రథమచతుర్థపాదారంభముల నుంపఁబడిన, “ఈక్షోణి” “అధ్యక్షించు” “కవిసార్వభౌమ” అను పదము లిందుకు స్ఫోరకములు. అవి కేవలము ప్రాసమునకయి కూర్పఁబడినయవి గాక సాభిప్రాయములు నర్థవంతములు నని నాతలంపు. ఈక్షోణి యనఁగా నీయాంధ్రావని యొక్కటియే గాక భారతావని యంతయు ననియే కవి యొక్క భావము. ఇట్లు సర్వభారతభూమిని బ్రసరించు ప్రౌఢసాహిత్యములు కలిగి యుండుటనే నీవు కవిసార్వభౌముఁడు వని కూడ నిందులధ్వని. శ్రీనాథుఁ డొక్క తెలుఁగుకవితయందే గాక సర్వభారతసామాన్య మగు సంస్కృతకవితయందుఁ గూడ నసమానుఁ డగుట పాఠకులు గుర్తింతురు గాక. మఱియు ద్వైరాజ్యభారంబు అనుదానికి సరియైన కవిపాఠము “ద్వైరాజ్యపారంబు” అనియై యుండు నని తలంచినచోఁ బయిని జెప్పినట్టి భావము మఱింతసంగతము కాఁగల దని నాతలంపు. పార మనఁగా నవ్వలిదరి. మలయ పర్వతమునకుఁ గొంతయావలనే సముద్రమును, కాశ్మీరమున కించుకయవ్వలనే హిమాచలమును నున్నవిగదా ! నీప్రౌఢసాహిత్యములు పాండ్యకాశ్మీరరాజ్యముల పారము నధ్యక్షించు ననఁగా నాసేతుహిమాచలపర్యంతము వ్యాపించు ననుభావము పరిస్ఫుట మగును. విజ్ఞు లాలోచింతురుగాక.

౩. సీ. కవిరాజుకంఠంబు కౌఁగిలించెను గదా పురవీథి నెదురెండ పొగడదండ
సార్వభౌముని భుజాస్తంభ మెక్కెను గదా నగరివాకిటనుండు నల్లగుండు
వీరభద్రారెడ్డి విద్వాంసుముంజేత వియ్యమందెనుగదా వెదురుగొడియ
ఆంధ్రనైషధకర్త యంఘ్రియుగ్మంబునఁ దగిలియుండెను గదా నిగళయుగము
కృష్ణవేణమ్మగొనిపోయె నింతఫలము,బిలబిలాక్షులు తినిపోయె దిలలుఁబెసలుఁ
బొడ్డుపల్లెను గొడ్డేఱు మోసపోతి, నెట్లు చెల్లింతుఁ డంకంబు లేడునూర్లు.

అను శ్రీనాథుని చాటువుగాఁ దలంపఁబడు నీపద్యములోని “గొడ్డేఱు” శబ్దమునకు శబ్దరత్నాకరకారులు, తమనిఘంటువులో “గొడ్డు + ఏఱు” అని పదవి

భాగము చేసి, దానికి "గొడ్డేతి" యను క్త్వార్థకరూపమును గ్రహించి, సందర్భము ననుసరించి కాంభోలును"గుత్తమెత్తు"అనునర్థము వ్రాసిరి. అప్పటి కీశబ్దమునకీయొక్క ప్రయోగము తప్ప నితరప్రయోగములు వారు పరికించినట్లు కానరాదు. వీరు చూపిన పదవిభాగమునకుఁ జెప్పినయర్థమున కెంతమాత్రము సంగతి కనఁబడదు. శ్రీనాథుఁడు హరవిలాసములోఁ సిరియాళకథలోఁ గూడ నీశబ్దమును ప్రయోగించినాఁడు. అందలిసందర్భము మనకీశబ్దముయొక్క సరియైనయర్థముఁ దెలియనవకాశ మొసంగఁగలదు.

"అనిన నత్తపోధనుం డి ట్లనియె నీయుత్తమాంగన మెలుంగెత్తి నలుదిక్కులం బిలుచునది. కుమారుండు వచ్చె నేని భుజింతును రాకుండె నేని నేనును నీముసలి యవ్వయుం గుడుతు మటుగాక యొఱగొడ్డంబులు పలికి నిపడపాటు గొడ్డేలుగా జిడ్డుపలుపంగలవ రమె యనినం బ్రసాదం బని పతియనుమతిం బురంధ్రీరత్నంబు"

పూర్వోదాహృతవినోదవిమర్శములోఁ దద్విమర్శకు లీవిషయమయి కూడ ని ట్లించుక ముచ్చటించిరి.

"శబ్దరత్నాకరకారులు గొడ్డేలు ధాతువుగా గ్రహించిరి. శ్రీనాథుని యవసానకాలపద్యపాఠమును బట్టి కాని శ్రీనాథుఁడు దానిని దశగ్రంథములందు "వ్యర్థప్రయాసము, నిరర్థకకృషి'' అను నర్థమున విశేష్యముగాఁ బ్రయోగించెను. శ్రీనాథుని యవసానకాలపద్యపాఠము సరి కాదేమో. "బొడ్డుపల్లెను గొడ్డేటిమో సపోతి" అనుచో "బొడ్డుపల్లెను గొడ్డేలు మోసమయ్యె" నని యుండు నేమో.

గొడ్డేలు మోస మయ్యె ననుచో గొడ్డేలు విశేషణ మగును, గాని విశేష్యమె ట్లగునో నాకు బోధపడ లేదు. ఇంతకు నీశబ్దము గొడ్డు అనువిశేషణపదము పయి ఏలు అను నకర్మకక్రియాపదమును జేర్పఁగా నేర్పడి, వృథా యని యర్థమిచ్చు నవ్యయ మేమో యని నాయభిప్రాయము. సాంపారు, చెలువారు మున్నగు పదములలోని "ఆరు'' అను నకర్మకక్రియ తొలుదొలుతటి రూపము ఏలు అయియుండు నేమో! లేక యిదిగూడ నించుమించుగ నట్టియర్థమే గల వేఱొక పదమయిన నయియుండును. ఏర్పడు మున్నగుపదముల రూపనిష్పత్తినిబట్టి దాని స్వరూపము తెలియనగును. వృథా యనునర్థముననే శ్రీనాథునివంటి మఱికొందఱు శివకవులు, బమ్మెర పోతనయు, పిడుపర్తి సోమనాథుఁడు కూడ నీశబ్దమును దశమభాగవతప్రభులింగలీలలలో వాడినారు. చూడుఁడు:—

క. ఒడ్డారించి విషంబునఁ, గడ్డను సనుదెంచి కావ నధికులు లేమిం
గొడ్డేఱు మ్రంది రాలన్, బిడ్డను నెడలేక జనులు పృథ్వీనాథా.

ద్వి. "ఒడ్డెయుప్పరవాని యోజ సీరాను, లొడ్డుక కీర్తుల నొందెద ననుచు
బడ్డునఁ దవిలి విచారంబు మాని, గొడ్డేఱు చెడిపోయెఁ గూలిరామయ్య."

పిడుపర్తి సోమనాథుని ప్రభులింగలీల కర్ణాటకభాషలో చామరసు రచించిన గ్రంథమున కాంధ్రీకరణము. మూలగ్రంథమందలి యీక్రిందిపంక్తులు కూడ నీయర్థమునే తేటపఱచును.

"వడ్డరామనిదేను గోడవియె। నోడ్డికొండువృథామనస్సను
గోడ్డమాడియె కెట్ట నెను తల్లమన కెళ్ళిదడె। గుడ్డరెల్లరుగుసువనావను"

మఱియు నీపదము "గొడ్డేఱుమోసపోతి" "గొడ్డేఱు మ్రందిరి" "గొడ్డేఱు చెడిపోయె" ననుచోటులఁ గ్రియాపదములకు ముందుగాను, "గొడ్డేఱుగా" అనుచో వ్యస్తముగాను బ్రయోగింపఁబడుటచే నిది తప్పక యవ్యయమే కాఁదగును. విజ్ఞులు విషయనిర్ణయ మొనరింతురుగాక! శ్రీనాథునిమఱికొన్ని ప్రయోగములఁ గూర్చి యింకొకపరి ముచ్చటించుకొందము.*

---

* ఈపద్యములో బయిపాఠము "బోడ్డుపల్లెను గొడ్డేలి" అని కొన్నితావుల ముద్రింపఁబడినది. దీనిని బట్టి, పరిషత్పత్రికలో నావ్యాసమును వినినపండితులు కొందఱు బోడ్డుపల్లె + అనుగొడ్డు + ఏలి అనుపదవిభాగములఁ జేసి "బోడ్డుపల్లె యను గొడ్డు (గొడ్డుగ్రామము) నేలి" అను నర్థమును వివరించిరి. ఇది కేవల మసంగత మని చెప్పనక్కఱలేదు. ఎకారముపయి నచ్చుపరంబగునపుడు సంధిచేయుట తెలుఁగుబాసలో నెచ్చటను లేని సంప్రదాయము. దీనికి వారు శ్రీనాథుఁడు నిరంకుశుఁడని సమాధాన మొసంగిరి. దాని యౌచిత్యమును వివరింపఁబనిలేదు. ఇంతకు బోడ్డుపల్లె గొడ్డుకాదు. అది పండలే దని కాని యూసరక్షేత్ర మని కాని శ్రీనాథుఁడు విచారింపనేలేదు. పండినపంట యంతయుఁ గృష్ణవఱదకుఁ బోయిన దనియే యాతఁడు విచారించినాఁడు. నేను జెప్పినయర్థమందు "బోడ్డుపల్లెను" అనునది సప్తమీవిభక్తిరూపము. ద్వితీయావిభక్తి కాదు.

ఈసందర్భమున మఱియొకసంగతి ప్రశంసించుట యప్రస్తుతము కాదు. పయిపద్యములో మొదటిపాదము నుత్తరార్థములో "ఎదురెండ పొగడదండ" "అని కాని ఎదురెండఁ బొగడదండ" యని కాని పాఠమెట్లున్నను నందలిభావ మేమో బాగుగ గోచరించుటలేదు. పద్యమందలి విషయము, ఒడ్డెరాజులు పన్నునీయఁజాలని శ్రీనాథు నవమానించి బాధపెట్టినవిధము. రెండు, మూఁడు, నాలుగుపాదములలోని "నల్లగుండు, వెదురుగొడియ, నిగళయుగము" అనుశబ్దము లీయవమతి విధానమును బ్రకటించుచుండఁగా గౌరవస్ఫోరక మగు "పొగడదండ"కు మొదటిపాదమున బ్రసక్తి సంగతముగా లేదు. శ్రీనాథునిపాఠము "ఎదురెండఁ బొరకదండ" అనియై యుండు ననియు, పొరక యనఁగా గడ్డిపరక యనియుఁ దత్పరిషత్సభాధ్యక్షులు శ్రీవసురాయకవిశేఖరులు నాతో ముచ్చటించిరి. అదియుచితమనియే నాతలంపు. విజ్ఞులాలోచింతురుగాక.

కాకతీయసంచిక.

"కాకతీయసంచిక"—రాజమహేంద్రవరము, ఆంధ్రచారిత్రకపరిశోధకమండలివారి తృతీయప్రచురణము. ఈసంపుటము మండలివారు ప్రచురించిన చాళుక్యసంచికకు రెండింతలును, కళింగసంచికలో సగమును నున్నది. దీనివెల నాలుగురూపాయలు. గ్రంథమున కొకసంపాదకీయసంఘము గలదు. గ్రంథసంపాదకులు మదరాసు విశ్వవిద్యాలయపరిశోధకవిద్యార్థిగ నుండిన శ్రీమారేమండ రామారావుపంతులుగారు, ఎం. ఎ., బి. యిడి.

కాకతీయులచరిత్ర యిదివఱకు సమగ్రముగ లేకుండుటయు, భండార్కర్, ఫ్లీటు, రామయ్యపంతులు, వీరభద్రరావుగారు మొదలగు చరిత్రకారుల వ్రాతలసమగ్రముగ నుండుటయు నే యీసంచిక ప్రచురణమునకు హేతువు. ఇందు, కాకతీయచరిత్రము "ప్రత్యేకప్రామాణ్యము"లతో నిరూపింపఁబడి, యాంధ్రదేశీయుల పూర్వపుణ్యఫలముగ వివరింపఁబడినది.

ఇట్టి యపూర్వాదర్శముతో సంపాదకుఁడు చరిత్రమును వ్రాయుట సంతోషదాయకమని గ్రంథమును జదువుట కారంభించి, సమగ్రముగఁ బఠించి, వీరు వ్రాసిన చరిత్రాంశములు కాకతీయచరిత్రకెట్టి నూతనవిషయములో యని విమర్శించితిని. గ్రంథము స్వవచనవ్యాఘాతములు, ప్రమాణరహితములు, అశ్లీలద్యోతకములు, అపశబ్దసన్నిపాతములు, అసత్యవృత్తాంతములు, అపార్థవ్రాతములు వీనితో నిబిడీకృతమై యున్నది. స్థాలీపులాకన్యాయముగ నట్టివిశేషముల నుదాహరించెదను.

అవిఘ్నమస్తని యారంభముననె సంపాదకులు ప్రమాణరహితమయిన చరిత్రాంశమును దెల్పిరి. కాకతీయవంశమునకు వేంగీచాళుక్యసామంతుఁడుగ నుండిన కాకర్త్యగుండనయే మూలపురుషుఁ డని వీరు సిద్ధాంత మొనర్చిరి. కాకర్త్యపదమే కాకతీయపదమునకు రూపాంతర మని వీరియభిప్రాయము. ఈగుండ్యన రాష్ట్రకూటుఁ డనియు, సామంత ఒడ్డివంశమునకుఁ జెందినవాఁ డనియుఁ దామ్రశాసనమున నున్నది. ఇతఁడు వేంగీచాళుక్యసామంతుఁడు. కాకర్త్యపదమునకు, కాకతీయపదమునకు శబ్దశాస్త్రసంబంధ మసంభావ్య మని, ఎపిగ్రాఫియా ఇండికా సంపాదకులు దత్పత్రికలో గణపతిదేవుని గారవపాడుశాసనమును శ్రీమార్ కృష్ణమాచార్యులవారు ప్రకటించిన సందర్భమున స్పష్టముగఁ దెలిపిరి. శ్రీ రామారావుగా రీవిష

యమును గుర్తింపరైరి. వారు Epigraphia Indica Volume XVIII Pages 346- 356- పరిశీలించెదరుగాక. ఈకాకర్త్యగుండన ఒడ్డియుఁడు !

పైనుదాహరింపఁబడ్డ కాకర్త్యగుండనయును నాతనిపూర్వులును మైసూరు రాజ్యమున నున్న కాకతిగ్రామమునం దుండెడివా రనియు ను, నట్టిగ్రామనామ మూలముననే వంశమునకుఁ గాకతీయవంశ మనునామ మేర్పడె ననియు మఱియొక సిద్ధాంతమును రామారావుగా రొనర్చిరి. దీనికి సమాధానము గారవపాడుశాసనమును బ్రకటించు సందర్భమున ఎపిగ్రాఫియా ఇండికా సంపాదకులు వ్రాసినది రామారావుగారు చూచియుండినయెడల నిట్టియూహాలు నిరాధారము లని తెలిసికొందురు. వీ రీవిషయము నెనిమిదియవపుటలో నిట్లు చెప్పి, మరల 23 వ పుటలో నిట్లు వ్రాసియున్నారు. "కాకతి యనుదుర్గాశక్తి నారాధించువారలు గాకతీయులు". ఇది స్వవచనవ్యాఘాతము గాదా ?

కాకతీయుల కాలనిర్ణయసందర్భమున వీరు గావించిన సిద్ధాంతముల కంతము లేదు. పాఠకు లేది నమ్మవలెనో, సంపాదకున కేది సమ్మతమో, యూహింపనలవిగాదు, చూడుఁడు.

	పుటలు 13	38	109
మొదటిబేతరాజు			1000-1050
మొదటిప్రోలరాజు	1050-1085		1050-1080
రెండవబేతరాజు	1085-1115		1080-1115
రెండవప్రోలరాజు	1115-1158		1115-1158
రుద్రదేవుఁడు	1158-1195	-1197	1158-1195
మహాదేవుఁడు	1195-1199	1195-1198	1195-1199
గణపతిదేవుఁడు	1199-1231	1198-1261	1199-1261
రుద్రాంబ	1258-1296		1258-1296
ప్రతాపరుద్రదేవుఁడు	1290-1326		1290-1326

సంపాదకీయవ్యాసముననే యిట్టివిపరీతనిర్ణయము లున్నవి. గ్రంథమునందలి తదితరవ్యాసకర్తలనిర్ణయములు పైవిధముననే కలవు. వీనికి సమన్వయమెట్లు?

పదునాఱవపుటలో "మొదటి ప్రోలరాజు కాల మీదండయాత్రలు జరిగిన సమయమునకు సరి యగుచున్నది" అని వ్రాసి ప్రమాణమునకు 44 అంకె వేసి, యాపుటలోఁ గాని మఱి యెచ్చటను గాని ప్రమాణము చూపరైరి.

రుద్రునిమరణమును గూర్చి వ్రాయుచు, 38 వ పుటలో నితఁడు క్రీ. శ. 1197 లో మరణించె నని యొకసారియు, 13 వ పుటలో క్రీ. శ. 1195 లోఁ గాలధర్మ మొందె నని వేఱొకసారియు, వ్రాసిరి. ఒక మానవుఁడే రెండుమూఁడుతడవలు ప్రాణములు విడుచుట యెట్లు సంభవించె నని జిజ్ఞాసువు లడిగినచోఁ గాకతీయసంచిక సంపాదకు లెట్టిప్రత్యుత్తర మిత్తురో!

37 వ పుటలో రుద్రదేవుని మరణమును గూర్చి యీచరిత్రకారుఁడు వ్రాసినవాక్యములు గమనింపుఁడు-"పైఠానుశాసనమునుండి యీరాజు(జైతుగి) మఱియొక యాంధ్రరాజునుజంపి యాతనితనయునిఁజెఱపట్టెనని తెలియుచున్నది." దీనికి వా రిచ్చినప్రమాణము ఎపిగ్రాఫియా యిండికా సంపుటము, కాని, వీ రాపైఠానుశాసనమును జదివియుండినచో నిట్టియసత్యపు వ్రాతల వ్రాసియుండరు. పైఠానుశాసనములో (1) జైతుగి యాంధ్రరాజును జంపినట్లు గాని (2) ఆతని తనయుని జెఱపట్టె నని కాని లేదు. ఆశాసనములలో జైతుగి "యః సంఖ్యే త్రికళింగరాజమవధీః" అని యున్నది. ఈత్రికళింగరాజె త్రిలింగరా జని భ్రమపడి, భండార్కర్ పండితుఁడు హేమాద్రి పేర్కొన్న తిల్లింగనృపతి యగురుద్రదేవుఁడీత్రికళింగాధిపతి యని వ్రాసియుండెను. శ్రీవీరభద్రరావుగారును భండార్కర్ పండితుని వాక్యములే యాంధ్రుల చరిత్రలో వ్రాసిరి. భండార్కర్ పండితుఁడు త్రికళింగాధిపతియుఁ ద్రిలింగాధిపతియు నొక్కరే యని పడిన విభ్రాంతి వీరభద్రరావుగారిని మోసపుచ్చినది. వారిద్దఱి త్రోవనే రామారావుగా రనుసరించిరి. ఈత్రికళింగాధిపతి బిరుదము చరిత్రలోఁ గాకతీయుల కెక్కడను లేదు. అది కళింగ గాంగవంశజులకును, చేదిరాజులకును గలదు. ఇందును గూర్చి గొడవర్తి రామదాసుగారు వ్రాసిన వ్యాసములు చదివినచోఁ గొన్నివిషయములను దెలిసికొనవచ్చును. పైఠానుశాసనములో గణపతిదేవుని తండ్రి ప్రశంసయే లేదు. జైతుగి గణపతిదేవుని కారాగారమునం దుంచె నని లేదు. రామారావుగా రింతటితో నూరకుండిన బాగుండెడిది. 38 వ పుటలో నీజైతుగియే క్రీ.శ. 1198 వ సంవత్సరములో నాంధ్రదేశముపై దండెత్తివచ్చి మహాదేవరాజును జంపి యాతనితనయుఁడగుగణపతిదేవుని చెఱగొని దేవగిరికి మఱలె నని వ్రాసిరి. ఇది యంతయు రామారావుగారి స్వకపోలకల్పితము. పైఠానుశాసనము పరిశీలింపని కారణమె వీరి నీపొరపాట్లకుఁ దెచ్చినది. ఆశాసనములో గణపతిదేవుని ప్రశంస యి ట్లున్నది:-

"కారాగారా త్సమానీయ కరుణావరుణాలయః ప్రియంవదాస్య మకరో త్రితేష్గణ

పతిం పతిం" అని. పైశ్లోకములో జైతుగి గణపతిదేవుని కారాగారమం దుంచె నని కాని, యాతనిని దేవగిరికిఁ గొంపోయె నని కాని లేనప్పుడు రామారావుగారే ప్రమాణముచొప్పున పైవ్రాఁతలు వ్రాసిరో! జైతుగి గణపతిదేవునిఁ గారాగారమునుండి విముక్తునిజేసి, గణపతిని క్షితిపతిగా నొనర్చెనని యున్నదే!

37 వ పుటలోపల "యాదవరాజగు జైతుగి యొకయాంధ్రరాజును బలిపుగ నుపయోగించి యొక నరమేధము నొనర్చె నని హేమాద్రి తన వ్రతఖండమునఁ జేర్కొని యున్నాఁ డని వ్రాసి, తర్వాత "హేమాద్రి పేర్కొనిన తెలుఁగురాజీరుద్రదేవుఁడే యని తేలుచున్న దని" వ్రాసిరి. ఆవిషయము స్పష్టముగ హేమాద్రియే చెప్పినాఁడు. చూడుఁడు.

"త్రిల్లింగాధిపతేః పశో ర్విశసనం రుద్రస్య రౌద్రాకృతేః
కృత్వా పూరుషమేధయజ్ఞవిధినా లబ్ధ స్త్రిలోకీజయః॥"

పీ రీహేమాద్రిరాజప్రశస్తి సంచికయనుబంధములో నిచ్చి పైశ్లోకములోని "విశసనం" అనుపదమును 'వివశనం' అని దిద్ది ప్రకటించిరి. ఈమార్పును దానికి వారు దిగువ వ్రాసిన యర్థమునకును బరస్పరసంబంధము లేదు.

మహాదేవరాజును గూర్చి యొనర్చిన ప్రశంస పరిహాసాస్పదముగ నున్నది. ఈరాజు క్రీ. శ. 1195-1198 సంవత్సరముల మధ్య రాజ్య మొనర్చె నని వ్రాసిరి. దీనికిఁ గారణము రుద్రదేవుఁడు క్రీ. శ. 1195 సంవత్సరములో మరణమొందె నని వా రిదివఱ కొకసారి వ్రాసి యుండుట చేతను, గణపతిదేవుని రాజ్యారంభకాలము క్రీ. శ. 119౮ యగుట చేతను నై యున్నది. కాని రుద్రదేవుఁడు క్రీ. శ. 1195 లో నొకసారియు, క్రీ. శ. 1197 లో నొకసారియు మరణించె నని వ్రాసినవ్రాఁతల కీమహాదేవరాజు కాలనిర్ణయము ప్రతిబంధకము గాదా.

ఈమహాదేవరాజు క్రీ. శ. 1198 వసం॥లో జైతుగితో యుద్ధమొనర్చిరణనిహతుఁడయ్యె నని వ్రాసినది సత్యము గాదు. పైతామ్రశాసనములో నీవిధమున లేదు.

మహాదేవరాజును గూర్చి వ్రాయుచు "ఓరుగల్లు కోటలోని స్వయంభూదేవాలయమున కెదురుగ నున్నశాసనమున మహాదేవరాజున కుపమన్యుముని యనునాతఁ డొకఁడు సాయముచేసె నని వ్రాయఁబడియున్న దని వ్రాసిరి." ఈయుపమన్యుఁడు శివభక్తులలో నొకఁడు. పీ రిచ్చిన 26 వ సంఖ్యగల ఓరంగల్లు గణపతిదేవుని శాసనమున నీయుపమన్యుని ప్రశంస గలదు. "ఉపమన్యు ప్రముఖాదిశకదశ(తశివ)భక్తి జనానందకారణ" యని గణపతి ప్రశస్తి. ఇట్టి భక్తకోటిలోని

వాని నొకమహాపురుషునిఁ జేసి మహాదేవరాజున కేదియో సాయ మొనర్చె నని వ్రాయుట వింతగానున్నది. ఈసహాయసంపదకుఁ గారణము జైతుగి మహాదేవరాజుపై దండెత్తివచ్చె ననియు, నారణరంగమునం దీకాకతినృపాలుఁడు మరణించె ననియు వా రూహించుటయే.

ఈయుపమన్యుఁ డొకశివభక్తుఁడు. ప్రసిద్ధపురాణపురుషుడు. ఈతనిగూర్చి పూర్వగాథాలహరి పుట 71-72 లలోఁ గొన్ని యంశములు తెలుపఁబడినవి. ఇట్టి పురాణపురుషుఁడు పదుమూఁడవశతాబ్దములో మరల నవతరించి, మహాదేవరాజునకు సాయమొనర్చె నని వ్రాయుట హాస్యాస్పద మని చెప్ప నక్కఱ లేదు. ఇదియే కాఁబోలుఁ గాకతీయచరిత్రకుఁ దెల్పిన నూతనాంశములలో నొకటి. రెండవప్రోలరాజునుగూర్చి వ్రాయుసందర్భమున రామారావుపంతులుగారు వింత చరిత్రాంశములను దెల్పిరి. ఈరెండవప్రోలరాజు గోవిందరాజు నోడించి యాతఁడే లుచుండిన లుంతాకవిషయమును, ఉదయరాజున కిచ్చె నని యనుమకొండ శాసనమునఁ జెప్పఁబడియున్న దని వ్రాసిరి. ఈవ్రాఁత కాధార మనుమకొండశాసనములోని యీక్రిందిశ్లోకము-పాఠకులు గమనింతురుగాక.

"యః కుంతోరిపతే రకుంతపరశుశ్లక్ష్ణాగ్రధారోల్లస
ద్ధారాపాతనిపాతనైకచతురం గోవిందరాజాహ్వయం
బద్ధ్వోన్ముచ్య తదోదయక్షితిభృతే రాజ్యందదౌ లీలయా
లుంతాకో విషయస్య తస్య సమరే సద్వీరదీక్షాగురుః"

కడపటిపాదమందలి 'లుంతాకో విషయస్య' యనుదానికి లుంతాకవిషయమని యర్థముచెప్పి, ఆలుంతాకవిషయమును ప్రోలరాజు ఉదయరాజున కిచ్చె నని వ్రాసిరి. అనుమకొండశాసనమును దాత్పర్యసహితముగాఁ బ్రకటించిన అప్పన్నశాస్త్రిగారి గ్రంథమును వీరు చదివి యుండియును, దానిలోని యర్థ మెట్లున్నదో తాము గ్రహింపనేరక రామారావుగారీ విపరీతవిషయమును వెల్లడించిరి. వారిచ్చిన శ్లోకమునకర్థము విస్మయము గలిగించుచున్నది. శ్లోకములోని కుంతోరి విషయమును మఱచిపోయి లుంతాకవిషయమును దెచ్చిపెట్టి యీ లుంతాకవిషయ మేదో దేశవిభాగ మనుకొని, యద్దానిని ప్రోలరాజుదయరాజున కిచ్చెనని వ్రాయుట హేయమైనకార్యము. ఈలుంతాకపదము పైనే నుదాహరించిన శాసనశ్లోకముననే గాక, ఆశాసనములో మరలనొకచోటఁ గూడ శాసనకృతికర్త యుపయోగించెను. ప్రోలరాజునుగూర్చి వర్ణించుచు "లుంతాకో రిపుసుందరీజనమహా

సౌభాగ్యసంపచ్ఛ్రియః" అని వ్రాసెను. ఈలుంఠాకపదమునకు హరించుట యని యర్థము. రామారావుగారిచ్చిన యర్థమే సరి యైనచో లుంఠాకస్య విషయస్య' యని యుండవలెను. ఇదియే కాఁబోలు వీరు కాకతీయచరిత్రమును ప్రత్యేకప్రామాణ్యములతో నిరూపించుట !

గణపతిదేవమహారాజునుగూర్చి వ్రాయుచు వారు 38 వ పుటలో "గణపతిదేవుడు దేవగిరిలో బందిగ నుండి 1209 లో తిరిగి స్వరాజ్యమునకు వచ్చె ననియు, నాతని రాజ్యకాలము మాత్రము 1198 నుండియే పరిగణింప బడియె ననియు దెలియుచున్నది." అని నిర్వచించిరి. గణపతిదేవుఁడు దేవగిరిలోఁ బదేండ్లు కారాగారముం దుండె నని వ్రాయుట నిరాధారమైన చరిత్రవిషయము. పైతాను శాసనములో నట్లు లేదు. వీ రాధారముగాఁ గైకొనిన భండార్కర్ పండితుఁడు సహితమును జెప్పలేదు. మరల 39 వ పుటలో 'రేచెర్ల రుద్రసేనాని కాకతీయసామ్రాజ్యము నకాలప్రళయజలధిమగ్నము గాకుండ రక్షించి, బందీవిముక్తుఁడై యేతెంచిన గణపతిదేవున కొసంగెను. దీనికి పాలంపేటశాసనము ప్రమాణము' అని వారు వ్రాసిరి. పాలంపేటశాసనములో గణపతిదేవుఁడు బందీకృతుఁడై యుండె ననియు, నట్టి బందీకృతవిమోచనానంతరము రుద్రసేనాని గణపతిదేవునకు రాజ్యము నొసంగె ననియు లేదే! ఇది యొక యప్రామాణ్యమైన విషయము. వీరి స్వకపోలకల్పనము. పాలంపేటశాసనములోని యీక్రింది శ్లోకములు వారి వింత చరిత్రాంశమునకు మాతృక—చదువరులు గమనింతురుగాక. ఈశ్లోకమునకును వారిచ్చిన చరిత్రాంశమునకును సందర్భ మేమి యు లేదు.

శ్రీమద్రుద్రనరాధిపే రిపుమహీపాలాద్రివజ్రే దివం
యాతే కాకతినాథ భోగ్యవిలసత్పృథ్వీకరాకర్షణే
సంభ్రాంతాః సముద్ధితాః సరభసం వైరిక్షమాపాలకాః॥
శూరః స్వామిహితః సునిశ్చితమతి ర్యః కాకతీశ శ్రియా
పాదే భూరిషుకంటకేషు బిహితే తీక్ష్ణేషు మోహాత్త్రణం
త్రైవిద్యే వ్యధితే చ తాన్భుజబలా దుద్ధృత్య పి ష్ట్వా హఠా
త్తాముత్థాపయ దవ్యథం స్థిరతరం రేచర్లరుద్రస్స్వయం॥

దీనితరువాతను 42 వ పుటలో గణపతిదేవుని యుప్పలపల్లిశాసనమును గూర్చి ప్రశంసించుచు వీరు రాజనాయకుఁడు సాధించిన ఉదయగిరి యెక్కడ నున్నదో తెలిసికొననేరక "కళింగదేశముననే యుండునని తోచుచున్న"దనివ్రాసిరి.

ఈయుదయగిరి గంజాముమండలములో నున్నది. బొక్కెరగ్రామమును గంజాము మండలములో నున్నదని వారు వ్రాసియున్నపుడు 'ఉదయగిరి' యెక్కడనున్నదో తెలియదా !

వీరుగణపతిదేవునికాలమున గోళకీమఠశైవాచార్యులం గూర్చి వ్రాయుచు 'నిందుగూర్చి మల్కాపురశాసనమును జూచునది'యని చదువరుల కుద్బోధించిరి. శ్రీజయంతి రామయ్యపంతులుగారు మల్కాపురశాసనము నాంధ్రచారిత్రిక పరిశోధకమండలివారి త్రైమాసికపత్రికలోఁ బ్రకటించి, విపులమైన యుపోద్ఘాతమును వ్రాసి, కాకతీయచరిత్ర కెట్టియమూల్యమైన శాసనమో వారు వివరించిరి. వీ రీవ్యాసమును భాషాంతరీకరించి, వారి యనుమతిని బొంది వారిపేరనే వీరిసంచికలోఁ బ్రకటించియుండినచో సమంజసముగ నుండెడిని. కాని వీ రావిధమునఁ గావింపక, శాసనమును, అనుబంధములోఁ బ్రకటించి, తాత్పర్యము మాత్ర మిచ్చి, యూరకుండిరి. విశ్వేశ్వరదేవుని గూర్చియు, గోళకీమఠమును గూర్చియు విశేషములను దెల్పరైరి. వీ రిచ్చిన తాత్పర్యముసైతము తప్పులతోఁ గూడియున్నది. వీ రిచ్చిన యొక చిత్రమైన తాత్పర్యవిశేషమును దెల్పుచున్నాను.

82 శ్లో. నామ్నా స్వేన స చంద్రవల్లినగరే లింగం ప్రతిష్ఠాప్యసః
కంచంపల్లితటాకసేతు మధికం కృత్వార్థమస్మా అదాత్......

పై శ్లోకమునందలి 'తటాకసేతు' పదమునకుఁ జెఱువుమీఁది వంతెన యని యర్థముచెప్పి, యందు సగ మాదేవుని కిచ్చె నని వారు వ్రాసిరి. చెఱువుపై వంతెన కట్టుట యెట్టిదో దురూహ్యమైన కార్యము. సేతుపదమునకు వంతెన యని యర్థము కాదు. 'గట్టు' అని యర్థము. (Bund)

పై గోళకీమఠప్రశంసనసందర్భముననే "భాగీరథీనర్మదానదులకుమధ్యదహాలమండలము గల" దని వ్రాసిరి. దహాలమండలము భరతభూమిని లేదు. అది 'డాహాలమండలము.'

ఆంధ్రదేశములో సుప్రసిద్ధచరిత్ర పరిశోధకులలో నొక్కరు శ్రీజయంతి రామయ్యపంతులవారు. నలుబదియేండ్లనుండి దానిలో వారు చేసిన పరిశ్రమ ప్రశంసార్హము. అట్టి మహాపురుషుఁడు ప్రకటించిన మల్కాపురశాసనవిషయము కాకతీయసంచికలో నెట్టి స్థానము వహించెనో గమనించినచోఁ గాకతీయసంచిక సంపాదకున కాంధ్రదేశములో నాతితేఁజిన చరిత్రకారులయం దెట్టిగౌరవ మున్నదో తెలిసి

కొనఁదగును. రామయ్యపంతులు, వీరభద్రరావు పెట్టిన చారిత్రకపరిశోధనభిక్షయే యాధునికయువకులకు గ్రంథరచనాధారము.

ఇఁక రుద్రాంబవిషయము. ఈమెనుగూర్చి వ్రాయుచుఁ గాకతీయసంచిక సంపాదకుఁడు మఱికొన్ని విపరీతవిషయములను వెల్లడించెను. ఈపెభర్త యెవ్వరో సంపాదకున కింకను దెలియలేదు. కొలనుపాకశాసనములోని వీరభద్రుఁ డీపెభర్త యని చెప్పిరి. దక్షిణహిందూశాసన సంపుటములను వీరు పరిశీలించియుండలేదు. ఈచాళుక్య వీరభద్రుఁడు No. 121, 122 South Indian Inscriptions. Vol. V. లోఁ జేర్పఁబడినాఁడు. ఆశాసనములను బరిశీలించి, వీరీ చాళుక్యవీరభద్రుని వృత్తాంతము విపులముగ వ్రాయవలసియుండెను.

వీరు 59 వ పుటలో హేమాద్రిరాజప్రశస్తిలోని యాక్రిందిశ్లోకము నుగ్గడించి, యొక విపరీతార్థమును దెల్పిరి.

“యస్తస్యై వరణే జహార కరిణస్త్వంచశబ్దాదికా
న్యస్తత్యాజ వధూవధా దుపరత స్తద్భ్రూభుజాం రుద్రమాం.”

ఈశ్లోకము ప్రకారము మహాదేవరాజు, (యాదవ)రుద్రాంబిక నోడించి పంచరత్నములను, నేనుఁగులను, పంచశబ్దసాధనములను హరియించి, యామెను స్త్రీ యగుటచే ప్రాణములతో విడిచిపుచ్చె నని వ్రాసిరి. ఆశ్లోకములో ‘పంచరత్నప్రశంస’యే లేదే! ఈపంచరత్నముల వీ రెచ్చటనుండి సంగ్రహించిరో!

వీరు ‘రుద్రాంబిక తన తండ్రియాజ్ఞ ననుసరించి దౌహిత్రుని బుత్త్రునిగ పరిగ్రహించె’ నని ప్రతాపరుద్రయశోభూషణమున నున్న దని వ్రాసిరి. ప్రతాపరుద్రయశోభూషణములో నట్లు లేదు. స్వయంభూనాథుని యాజ్ఞానుసారముగ రుద్రాంబిక యట్లొనర్చె నని యున్నది. వీరు నాటకములోని సంభాషణము సరిగ నర్థము చేసికొనలేదు. వీరు రుద్రాంబిక ప్రతాపరుద్రుని దత్తతచేసికొనె నని వేఱొక నిర్ణయమును గావించిరి. ప్రతాపరుద్రయశోభూషణమునఁ గాని, శాసనములలోఁ గాని చెప్పఁబడని యీసిద్ధాంతమున కాధార మేమో! రుద్రాంబ స్వయంభూదేవుని యాజ్ఞానుసారముగ దౌహిత్రుని పుత్త్రభావమున స్వీకరించె ననుటకు, ప్రతాపరుద్రుని రుద్రాంబ దత్తస్వీకార మొనర్చుకొనె నని యర్థము చెప్పుట తగదు.

కాకతీయులకాలమునాటి రాజ్యాంగతంత్రముం గూర్చి రామారావుగారు పరిశోధన గావింపలేదు. చాళుక్యకాకతీయ రాజ్యాంగతంత్రములం దొక్కచారిత్ర

కవి శేషమున్నది. మహారాజు బ్రతికియుండఁగనే, వృద్ధాప్యముచే రాజ్యభార మంతయుఁ దానె వహించుటకు వలనుపడక, పుత్రునికిఁ గాని, రాజ్యార్హునికిఁ గాని, యువరాజపట్టాభిషేక మొనరించి, రాజ్యాంగమునం దాతనిం బాల్గొనఁ జేయుట యాచార ముండెను. అంతియె కాని యిద్దఱును గలసి సంయుక్తపాలన మొనర్చు పద్ధతి లేదు. అందుచేతనే రుద్రాంబికకాలమునందే ప్రతాపరుద్రుని శాసనములలో కుమారరుద్రుఁ డనియు, కుమారప్రతాపరుద్రుఁ డనియుఁ బదముల ప్రయోగములుగలవు. కాని రామారావుగారు భావించినటుల రుద్రాంబయుఁ, బ్రతాపరుద్రుఁడు నొకకాలముననే రాజ్యభారము వహించియుండి రని, 56 వ పుటలో నిరూపింపఁబోవుట సత్యమైన చరిత్రవృత్తాంతముఁగాదు. అందుచేతనే వీరిచ్చిన పరిపాలనా కాలనిర్ణయములు విపరీతములుగఁ గన్పట్టుచుండును.

కాకతీయ సంపాదకున కాంధ్రసారస్వత వికాసమునుగూర్చి యేమియును దెలియదు. తెలిసియుండినచో నిట్టి వ్రాఁతలు వ్రాసియుండరు.

(1) ఆంధ్రకవితకు రాజమహేంద్రవరవిక్రమసింహపురములకుఁ బిమ్మట నోర్గల్లుపురమే రంగస్థలముగ నుండెడిది. (పుట 1)

(2) గీర్వాణాంధ్రవాఙ్మయపోషణమున కేకశిలానగరసామ్రాజ్యము పెట్టినది పేరుగనుండెను. (పుట 1)

(3) కాకతీయచక్రవర్తులయాదరముననే పౌరాణికయుగము పరిసమాప్తి నందినది. (పుట 1)

(4) ఆంధ్రవాఙ్మయమునకు రాజరాజ మనుమసిద్ధి ప్రతాపరుద్ర కృష్ణరాయాదులు మూలస్థంభులు. (పుట 79)

కాకతీయ మహారాజు లాదరించిన తెలుఁగుకవు లెందఱో, ప్రతాపరుద్ర చక్రవర్తి, యెట్లు ఆంధ్రవాఙ్మయమునకు మూలస్థంభుఁడో తెల్పకయే, పదాడంబరమునకుఁ బరువులెత్తి ప్రమాణరహితములైన సిద్ధాంతము లొనర్చుట ధర్మము గాదు. కాకతీయ సామ్రాజ్య మాంధ్రవాఙ్మయమున కాలవాలము గాదు. రాజరాజు, కృష్ణరాయలతోఁ బ్రతాపరుద్రచక్రవర్తిని జతసేయుట పాడికాదు. వీరికిఁ బ్రత్యుత్తరము శ్రీయుత దూపాటి శేషాచార్యులుగారు వ్రాసిన కాకతీయాంధ్రభాషాసేవ యను వ్యాసములోని యీక్రింది వాక్యములే ప్రమాణములు.

(1) ప్రోలరాజు......కర్ణాటకభాషకే ప్రాధాన్యత నిచ్చినటుల నూహింపవచ్చును. పుట 160.

(2) గణపతిదేవుని వాఙ్మయసేవ దెలుపు ప్రత్యేకగ్రంథము లేవో తెలియరావు. పుట 161.

(3) రుద్రమదేవి చక్రవర్తి కావించిన భాషాసేవను గమనింపజాలము. పుట 162.

(4) ప్రతాపరుద్రచక్రవర్తినాఁటి వగుచు నుపలబ్ధగ్రంథములలో భాస్కర రామాయణము బహుకర్తృకము. ప్రేమాభిరామ మదృశ్యము. పురుషార్థసారము నామమాత్రశరణ్యము. పుట 163.

కాకతీయ యుగములో నాంధ్రగ్రంథములు వెలువడినవి. తిక్కన సోమయాజిభారతము లేదా, కాని కాకతీయులాంధ్ర వాఙ్మయమున కొనర్చిన సేవ స్వల్పము. ప్రశంసింపఁదగినది కాదు.

గ్రంథములోఁ గాకతీయుల కాలమునాఁటి మతవిషయములను గూర్చిన ప్రశంసయు సమంజసముగ లేదు. మొదటి పుటలో బౌద్ధ జైన శైవ వైష్ణవ మతము లీకాలమునఁ బ్రబలి యన్యోన్యసంఘర్షణచేఁ గొన్ని క్షీణించుటయుఁ గొన్ని వర్ధిల్లుటయు సంభవించిన వని వీరు వ్రాసిరి. బౌద్ధజైనమతములు ప్రబలె నని వ్రాయుట సత్యముగాదు. అవి పూర్తిగ నిర్మూలము లయ్యెను. వీరు వీరశైవమతమును గూర్చి వ్రాసిన విషయములు విపరీతముగ నున్నవి. ముప్పది మూఁడవపుటలో "అట్టివాఁడే శివునితో నైక్యమునంద నర్హుఁడు ప్రతివారును గురులవలన దీక్షను గైకొని శివపంచాక్షరిని జపించుచు లింగపీఠార్చనము జేయుచు శివచిహ్న మగు లింగమును దేహమున ధరింపవలయును" అని యేమేమో వీరశైవమత సంప్రదాయములను జేర్కొనిరి. శివునితో నైక్యమందుట శైవమతసిద్ధాంతము గాదు, శివపంచాక్షరి వేఱును, వైష్ణవపంచాక్షరి వేఱును లేవు. పంచాక్షరి యను పదములోనె యాయర్థ మున్నది.

ఈ గ్రంథమునందు సంపాదకీయవ్యాసమె 112 పుట లున్నది. ఇంత వ్యాసము వ్రాయుట యనవసరము. సంచికయందలి వ్యాసములను సమన్వయించి యావ్యాసములను సంస్కరించి సంపాదకీయవ్యాసమును సంక్షిప్తముగ వ్రాయుట సంపాదకునిధర్మము. ఇతరులు వ్రాసిన వ్యాసములలో నెన్నఁదగినవి, బండారు తమ్మయ్యగారు వ్రాసిన "పాలకురికి సోమనాథకవి" మల్లంపల్లి సోమశేఖర శర్మగారు వ్రాసిన "కాకతీయుల కళింగము," నిడుదవోలు వెంకట్రావుగారు వ్రాసిన "కాకతీయాంధ్రవాఙ్మయము," శేషాద్రిరమణకవులు వ్రాసిన రెండువ్యాసము

లును, ఓకుమళ్ల అచ్యుతరావుగారు వ్రాసిన 'క్రీడాభిరామము'ను, కిళాంబి రాఘవాచార్యులుగారు వ్రాసిన "ప్రతాపచరిత్రము" అను వ్యాసములు.

'కాకతీయుల—ద్రవిడవాఙ్మయము' అని సోమసుందరదేశికగారు వ్రాసిన వ్యాసములో నీక్రింది వింతచరిత్రాంశమును గమనింపఁదగినది. "క్రీ. శ. 1575 లో రాయ లోఢ్రులను జయించుట చరిత్రవిదితము" శ్రీకృష్ణదేవరాయలు క్రీ. శ. 1530 సంవత్సర ప్రాంతమున మరణించె నని చరిత్రకారు లొప్పుకొందురు. చచ్చి స్వర్గముననున్న నలుబదియైదేండ్లకుఁ దరువాత రాయలు గజపతులను జయించుట యెట్లు పొసఁగియుండెనో! కాకతీయసంపాదకు లీ ధర్మసందేహమును దీర్తురా!

కాకతీయుల కాలమునాఁటి సాంఘికచరిత్రమును గూర్చి రెండు మూఁడు వ్యాసము లున్నవి. చెప్పిన విషయమునే చెప్పినచోఁ జదువరులకు విసువు జనింపదా ! ఈసందర్భమున నొక్కసంగతి చెప్పవలసియున్నది. ఆంధ్రచరిత్రచతురానన బిరుదాంచితులు సుభాషిపత్రికలోఁ గాకతీయుల కాలమునాఁటి సాంఘికపరిస్థితులనుగూర్చి వ్రాసిన వ్యాసములోని యత్యద్భుత విషయములనుగూర్చి చేసినప్రశంస, యీసంచికయం దెచ్చటను గానరాదే! అట్టియమూల్యవ్యాసమునుగూర్చి వీరు వ్రాసిన కృతజ్ఞతాపూర్వక వాక్యమొక్కటైనను లేదు.

కాకతీయసంచికానుబంధములో వీ రిచ్చిన శాసనపాఠములం దనేకములు తప్పులున్నవి. గ్రంథమునం దచ్చుతప్పులు పెక్కు లున్నవని వా రుపోద్ఘాతమునందె మొదట మనవిచేసికొనిరి. అట్టి యచ్చుతప్పులు వాక్యరచనలో నున్నచో సవరించి చదువుకొందురు గాని, శాసనములలో నున్నచో నేమిగతి ? ప్రతిశాసన పాఠమునందును వందలకొలఁది తప్పులున్నవి. అట్టి తప్పుల కుప్పలగు శాసనపాఠము లెవ్వరి కుపయోగించును? అట్టి యనుబంధము బహుజాగరూకతతో ముద్రింపవలసినభారము సంపాదకీయవర్గమునకుఁ గలదు. తప్పొప్పులపట్టికయే, యొక గ్రంథ మగు నని చెప్పినచో నతిశయోక్తి గా దని నేను జెప్పఁగలను.

గ్రంథశైలినిగూర్చి రెండుమూఁడు విషయములను జెప్పి, విరమించుచున్నాను. గ్రాంథికశైలి నవలంబించి, యర్థానుస్వారాదినియమములుపాటింపరైరి. పదాడంబరమునకుఁ బోయి యర్థములేని పదములను, అశ్లీలద్యోతకములగు పదముల నుపయోగించిరి. మచ్చునకుఁ గొన్నిఁటిని జూపుచున్నాను.

(1) "ప్రత్యక్షప్రమాణము." ఈపదము చాలసార్లు వీరు ప్రయోగించిరి. చరిత్రలోఁ బ్రత్యక్షప్రమాణ మెట్లుండును? ప్రత్యక్షప్రమాణమున కర్థమేమో!

(2) "యాదవనిశితధారలు." అర్థము గుదురదు. ఈనిశితధారలు యాదవులవియా? యాదవఖడ్గములవియా? యాదవఖడ్గనిశితధారలని యుండనోపు.

(3) కళింగభాగము కాకతీయసామ్రాజ్యమున కొక "మరస్థానముగ" నుండెడిది. ఇట్టి పదప్రయోగము లశ్లీలద్యోతకములు గావా?

సంచికయందలి వ్యాసములలో మూఁడువ్యాసములు మండలివారి త్త్రైమాసికపత్త్రికయందలి యాంగ్లవ్యాసముల కాంధ్రానువాదములె. ఒకటి కళింగ సంచికనుండి పునర్ముద్రితము. అది మామిత్త్రు లగు సోమశేఖరశర్మగారి 'కాకతీయులు- కళింగము' అను వ్యాసము. ఈవ్యాసమును శర్మగారి యనుమతి లేకయే, సంచికయందు ముద్రింపించిరి. ఇట్టికార్యము సంపాదకీయవర్గము చేయఁగూడని పనియని నామనవి. గద్వాలసంస్థానమునకును గాకతీయచరిత్త్రకును సందర్భము లేదు. కాకతీయసామంతులగు సుప్రసిద్ధరాజవంశముల చరిత్త్ర విపులముగఁ జెప్పక, గద్వాలసంస్థానమును గూర్చి పంద్రెండుపుటలు వ్రాయుటకుం గారణము గద్వాలరాణీగారు సంచికాప్రచురణమునకుఁ బోషకు లగుటయే.

గ్రంథ మామూలాగ్రముగఁ జదివినచో, కాకతీయసంచికాసంపాదకులు తాముచెప్పిన నూతనచరిత్త్రాంశములు, విపరీతాంశము లనియు, నిదివఱకుఁ జరిత్త్రకారులు చెప్పిన విషయములకంటెను, నూతనసంగతులు లే వని యుఁ దెలిసికొనవచ్చును. చెప్పిన నూతనవిషయములు సత్యదూరములు, నిరాధారములు.

కష్టపడి, గ్రంథమువ్రాసి, ప్రచురించి, యాంధ్రభాషలో నాంధ్రులకుఁ గాకతీయచరిత్త్రమును దెల్పవలె నన్న రామారావుగారి యభిలాష, ఆంధ్రచారిత్త్రక పరిశోధకమండలివారు నెఱవేర్చిరి.

ఈశ్వరదత్తు.

గీ. పలుదెఱంగులైన పలుకులు గలిగియుఁ, బ్రాలు వళ్ళు లేని బేలుగవిత
వన్నెలెల్లఁగూర్చి వ్రాయుచోఁగాటుక, వన్నె లేని ప్రతిమవ్రాఁతఁ బోలు. ౯౧

క. తప్పక వళ్ళును బ్రాలును, ముప్పిరిగొనఁ దగినశబ్దములు మెఱుఁగెక్కం
జెప్పినకవితాచాతురి, యొప్పముపెట్టినపసిండియొఱపున మెఱయున్. ౯౨

క. పాదముల వళ్ళుఁ బ్రాసము, లాదిమము ద్వితీయ మైనయక్షరములు త
త్పాదంబుల యతు లవిసం,వాదముగాఁ దగినవ ళ్ళిడవలయున్. ౯౩

వ. అందు వళ్లన్నవి—స్వరవళ్లు, వ్యంజనస్వరవళ్లు, గూఢస్వరవ్యంజనవళ్లు, వర్గవళ్లు, సరసవళ్లు, నెక్కటివళ్లు, సంయుక్తవళ్లు, ననుస్వారవళ్లుఁ, బోలికవళ్లు, వృద్ధివళ్లుఁ, బ్లుతవళ్లు, నిత్యసమాసవళ్లుఁ, బ్రాదివళ్లుఁ నాఁ ద్రయోదశవిధంబు లయ్యె నందు స్వరవళ్లెట్టి వనిన. ౯౪

క. అద్వయ మైఏలకు నౌ, నిద్వయము ఋౠలు గూడ నేఏలకు నౌ
నుద్వయ మౌ నోఔలకు, విద్వన్నుత వళ్లు సెల్లు నేర్పడఁ దమలోన్. ౯౫

ఇంక వ్యంజనస్వరవళ్లు—

క. ఈకొలఁదిఁ గాక కాదులు, గైకొని చెప్పుదురు వళ్లకడ నీస్వరముల్
పైకొనఁగఁ దత్స్వరంబులు, నాకడ వళ్లౌ నృపాలకాన్వయతిలకా. ౯౬

ఇంక గూఢస్వరవ్యంజనవళ్లు—

క. అన్యోన్యపరీక్షాదిప,దన్యాసములందు సంస్కృతస్వరములు[1] పూ
ర్వన్యాయంబుగ నగు న,న్యోన్యము వడి హల్లుసెల్లు నూతనకర్ణా. ౯౭

ఇంకవర్గవళ్లు—

క. రమణీజనమన్మథ భూ, రమణా నిజపంచమాక్షరము వర్జ్యముగాఁ
దమనాలుగక్షరమ్ములుఁ, దమలోఁ వళ్లయ్యెఁ గచటతపవర్గములన్. ౯౮

ఇంక సరసవళ్లు—

క. నయముగ చఛజఝశషసలు, నయహలు సణలును వెలంగు[2] యతి మీఁద నసం
శయగతిఁ దమలోఁ బేర్కను, జయలక్ష్మీయువతిభోగసౌభాగ్యనిధీ.[3] ౯౯

ఇంక నెక్కటివళ్లు—

క. నరవరవంశవిభూషణ, మరవఱలను వళ్లగిం దమకుఁ దామె యగున్
ధరణ్ జ్ఞణలు మొదలచిన మం,తరపదములఁ గలుగునేని దగునట్లుగన్. ౧౦౦

1. సంస్కృతస్వరములు. 2. వెసంగి. 3. సౌందర్యనిధీ.

ఇంక సంయుక్తవళ్లు—

క. బుధసమ్మతి మిశ్రితబహు, విధవర్ణములంకు వళ్లు వివరింపంగా
నధరీకృతఫల్గునశా, ర్ఙ్గధరనిభా యెల్లయక్షరమ్ములుఁ జెల్లున్. ౨౧౧

ఇంక ననుస్వారవళ్లు—

క. అమరంగ వర్గసితవ, ర్ణములపయిఁ బిందులూఁదినం బంచమవ
ర్ణములును వళ్లగు జయసం, భ్రమపరిచితపరనృపాల మానితకీర్తీ. ౨౧౨

ఇంకఁ బోలికవళ్లు—

క. పోలును[1] బుఫుబుభులకు మూ, పోలికవడి యనఁగ నంత్యమున యతి మీఁదం
దేలి బుకారముపట్లను, భూలోకసురేంద్ర యోగ్యముగఁ జనుదెంచున్.

క. తెలుఁగునవది కెడి శబ్దం, బులమీఁదినుకార మందముగ స్వత్వమునన్
నిలుచు నట పావడికిన్నై, పలుకుటకంటెను భజించుఁ బావడియైనన్. ౨౧౪

ఇంక వృద్ధివళ్లు—

క. సుగుణైధిత నగరాషధి, నగౌఘునైకాదియోజనలసంధులఁ బెం
పుగ వృద్ధు లండ్రు వానికి, నగు నయహాలు వళ్లు నరవరౌఘశరణ్యా. ౨౧౫

ఇంకఁ బ్లుతవళ్లు—

క. గానప్రశ్నవిధానా, హ్వానములఁ ద్రిమాత్రమైన యత్వము నుభయా
ధీనమునై వళ్లకుఁ జన, నా[2]నికి నీవేమి యెఱుఁగవా సర్వజ్ఞా. ౨౧౬

ఇంక నిత్యసమాసవళ్లు—

క. డాయఁగ సమసింపఁగఁ బా, రాయణ నారాయణాంతరం గానేకా
నాయాసాదులఁ గర్ణర, సాయనముగ రెండువళ్లు జరగు ననుండున్. ౨౧౭

క. ఇది చేతిది పోచక పి, న్నది కట్టెఁడు దానికంటె నల్లల ననునీ
పదముల నుభయముగాఁ దను, న్నదివళ్లకు ననుమతంబు నరలోకేంద్రా. ౨౧౮

ఇంకఁ బ్రాదివళ్లు—

క. మేదినిఁ బ్రపరిప్రతినివ, రాఙుదుపాపాశ్యవవినిరాజన్వభిసం
సూదన్యధులన నిరువది, ప్రాదులు యతి తత్స్వరములు హల్లులుఁ జెల్లున్.

సీ. ప్రమదాజనేక్షణప్రార్థితసౌందర్య యాచకసంతతిప్రార్థనీయ
పృథ్వీసురప్రజాభీష్టసంధాయక యిభముఖ్యసైనికాభీష్టయాత్ర
పరమధర్మక్రియోపాయసంచితకీర్తి యరిదుర్గసాధనోపాయవేది
వివిధశాస్త్రాగమవీక్షణతాత్పర్య యిందిరాసత్కృపావీక్షణీయ

1. పోలఁగ 2. జనఁగా.

కాంచీశితికంఠభవానీకాంతకృపాశ్రీకళ, కుసుమేషుబలీసుందరాకారా
ప్రాదివళ్లకిది యుదాహరణం బయ్యె, విద్వాదంబుజార్క విక్రమార్క. ౨౧౦

వ. మఱియుం బ్రాసంబు లన్నవి ద్వ్యక్షరప్రాసంబు, ద్విప్రాసంబు, త్రిప్రాసంబు, చతుష్ప్రాసం, బంత్యప్రాసం, బనుప్రాసంబు నన నాఱుదెఱంగులయ్యె నందు ద్వ్యక్షర ప్రాసం బన్నది. ౨౧౧

క. దృబ్ధాంబుజలవిలసన్న్రగ, దృబ్ధన్మథరూప వసుమతీవరతిలకా
దిబ్భండలభరితయశ,స్సన్ని బ్ధండన యిట్లు ద్వ్యక్షరప్రాస మగుర్. ౨౧౨

ద్విప్రాసము:—

క. నవరసములు నమరం బద,వివరణభరణీయు మైన వెరవునఁ గావ్య
ప్రవరమతులైన కవులీ, వివరంబునఁ జెప్పిరేని ద్విప్రాస మగుర్. ౨౧౩

త్రిప్రాసము:—

క. సరములుగూర్చిన క్రియ న,క్షరములు పాదములఁ గలయఁ గవిరాజమనో
హరము లన సముచితార్థ, స్థిరములుగాఁ జెప్ప నిట్లు త్రిప్రాస మగుర్. ౨౧౪

చతుష్ప్రాసము:—

క. భూషణముగఁ గైకొని రస,పోషణముగఁ గ్రాలు నర్థపోషణమున ని
ర్దూషణముగఁ జెప్పిన కవి, తోషణముగఁ గృతుల నివి చతుష్ప్రాస మగుర్.

అంత్యప్రాసము:—

క. అనుపమపుణ్యవిశేషా, ఘనబలవిద్వేషినికరఖండనరోషా
వినయనయవినుతవేషా, విను మంత్యప్రాస మయ్యె విక్రమభూషా. ౨౧౬

అనుప్రాసము:—

క. ఈప్రాస ప్రకరంబు శ్రుతిప్రసవదళప్రభాప్రదీప్తం బై లో
కప్రకటార్థప్రసృతి న,నుప్రహితం బైనచో ననుప్రాస మగుర్. ౨౧౭

క. అని లక్షణయుక్తముగా, వినిపించిన సంతసించి విభుఁ డద్దేశం
బునఁ బరఁగెడు నుడుగులఁ గల,నునుపునఁ బద్యంబుఁ జెపుమనుడు నిట్లనియెర్.

సీ. పొదలినకూటమి పిదప మెల్పునఁ గల గనయంబు డాకేలఁ గొని తెమల్చి
పోఁడిమి గలపాఁపతేఁ డనుసెజ్జపై నూఁతగా వలకేల నొయ్య హత్తి
క్రొమ్ముడిఁ జెదిరిన కమ్మనిక్రొవ్విరు లెడలి వెన్నున జాఱి కడలుకొనఁగ
లేచి వేంచేయుచోఁ జూచి వెన్నుఁడు సొంపు రెట్టింపఁ గమ్మఱఁబట్టి మెడఁకఁ
దమక మినుమడిగాఁగొనుదక్కఁదొడిగి, బిగువుఁగౌఁగిటఁగదియంగఁదిగిచితిపుట
మోవిగదియంగఁగోర్కులుమూరిఁబుచ్చ,కలిసియాబిడచూడ్కులుగాచుఁగాత.

వ. అని చదివినం జెవులకుం జవులు చిలుకు నచటి పలుకులకు సరసభావంబు
లకుం బులకించి నృపతితిలకుం డచటి యాబిడ యనుశబ్దం బది స్త్రీవాచకం
బుగదా యనవుడు విద్యాకరుం డగుకమలాకరుం డిట్లనియె. ౨౨౦

సీ. ఎలనాఁగ తొయ్యలి యింతి ముద్దియ నాతి ప్రోయాలు పొలఁతుక పువ్వుఁబోఁణి
చెలువయుఁ గలకంఠి చేడియ నెలఁతుక మగువ మెఱుఁగుఁబోఁడి మచ్చెకంటి
యుగ్మలి యాబిడ యువిద వాలుఁగంటి యన్ను చిగురుఁబోఁణి యతివ పడఁతి
లేమ క్రాల్గంటియుఁ జామ పొలఁతి కొమ్మ తీఁగఁబోఁడి మడఁతి తెఱవ బోటి
వెలఁది ముదిత గోంతి మెలఁతుక పడఁతుక, నెలఁత యిగురుఁబోఁడితలిరుఁబోఁడి
యనఁగ సతులపేళ్లు తెనుఁగున నలువది, వెలయు మందు నిట్లు విక్రమార్క.

వ. అనిన నచ్చాతురికిం బరిణమించి ధరణీరమణుం డారీతి రత్నమాలిక యతని
యఱుత నిడి కర్ణానందంబుగా నాకర్ణించితి విలోకానందంబుగా విలోకించితి
నిట్టి దెద్దియేనియు వింత గలిగినఁ జెప్పు మనవుడు నాకమలాకరుండు. ౨౨౨

క. అవనీశ నీగుణంబులు, చెవులకుఁ జవు లొసఁగి విందు సేయుచునుండున్
నవలావణ్యమయం బగు, భవదాకృతి చూపు గనులపండువ గాదే. ౨౨౩

మ. జగతీనాయక సర్వవిస్మయనివాసం బైన నీ విప్పు డిం
పుగ నన్నచ్చెరు వేమి గంటి వని సంబోధించి తేఁ జెప్పఁగాఁ
దగ దట్లయ్యును విన్నవింతు నిజవిద్యాకాంక్ష నాఁ డేఁగి యొ
క్కగతిన్ సస్యఫలప్రశస్యతలమౌ కాశ్మీరదేశంబునన్. ౨౨౪

గీ. అగ్రహారములోన బుధాగ్రగణ్యుఁ, జంద్రచూడుని గురునిఁ బ్రసన్నుఁ జేసి
సిద్ధసారస్వతమున వాక్సిద్ధి వడసి, వీడుకొని తిరిగితిని నావిద్య మెఱసి. ౨౨౫

మ. భవదాజ్ఞావశవర్తులౌ నృపులతో భాషించుచు న్వచ్చి వ
చ్చి వియత్సంచరరమ్యహర్మ్యగణమై చెల్వారు కాంచీపురం
బవలోకించి యటేఁగి యందు జయసేనాఖ్యున్ విభుం గాంచి యు
త్సవలీల న్నెలనాళ్లు నిల్చితి మనస్సంభావ్యసంభావనన్. ౨౨౬

క. ఆపీటను నరమోహిని, నావెలయుచు నిఖిలమోహనం బైన మహా
లావణ్యంబున మరుసం, జీవనిక్రియ నున్న యొక్క చెలువం గంటిన్. ౨౨౭

సీ. క్రాలుగన్నుల నెమ్మొగమ్మున గళమున నబ్జవిజృంభణ మాలిసేయు
జఘనస్థలంబునఁ జనుఁగవ నతనాభిఁ జక్రవైభవము నతిక్రమించు
స్వరమునఁ దనుమార్దవమున బింబాధర ద్యుతిఁ బ్రవాళగుణంబునోటుపఱుచుఁ
బదతలంబుల మురిపంబులఁ బయ్యెదఁ బల్లవరాగంబు ప్రబలఁ బోలయుఁ

గన్నయంతన కన్నులకఱవు దీర్పు, నట్టిరూపంబు వర్ణింప నలవి గాదు
చెప్పవచ్చునె పడియచ్చు సేయఁ దరమె, రక్షణోపేంద్ర విక్రమార్కక్షితీంద్ర.

గీ. ఆ నెలఁత రాక్షసాశ్రిత యగుటఁ జేసి, పాముతల నున్నరత్నంబుభాతి నుండుఁ
గోరి యెవఁడైన దానిని జేరనేని, దానవుఁడు రేయి పఱతెంచి వానిఁ జంపు.

మ. ఇది చిత్రం బని చెప్పిన న్విని ధరిత్రీశుండు కౌతూహలం
బు దలిర్పం గమలాకరా యచటియంభోజాననం జూడనే
గుదమే రమ్మని వానిఁ దోడుకొనుచుం గ్రూరాసి చేఁదోడుగాఁ
గదలెం గాంచికిఁ గాంచనాంచితనిజక్ష్మాకామినీకాంచికిన్. ౨౩౦

వ. ఇట్లు కతిపయదివసంబుల కాపురి సొచ్చి గూఢవేషంబునం దిరుగుచు రాజ
మార్గంబున నున్న నరమోహినిం జూచి తదీయలావణ్యపయోధిలో మునిఁ
గినదృష్టిం దివియంజాలక తన్నుఁ దాన సవరించుకొని. ౨౩౧

క. సురకిన్నరపన్నగఖే,చరకన్యలఁ జూచినాఁడ సరిపోల్పఁగ నే
తరుణులు లే రీతరుణికి, నరమోహిని యనఁగ నున్ననామంబ తగున్. ౨౩౨

క. చూపులు మర్మము గాఁడెడు,తూపులు మురిపముల వలపుఁదూపులసరికిం[1]
బ్రాపులు సతినిలు వంతయుఁ, దీపులు నగు మన్మథాస్త్రదేవత సుమ్మీ. ౨౩౩

క. ఈపొలఁతి రాక్షసాశ్రిత, యై పన్నగసహితచందనాకృతి మెఱయున్
దీపితయై వెఱపించెడి, వ్యాపారముకొలఁదిఁ జూడవలయును మనకున్. ౨౩౪

క. కావున నీ వింటికిఁ జని, నే వచ్చెద ననుచుఁ జెప్పు నెలఁతుక తోడన్
నావుడుఁ గమలాకరుఁడును, నా వెలఁదికిఁ జెప్పి వచ్చి నరపతి కనియెన్. ౨౩౫

గీ. దేవ యీమాటఁ జెప్పినఁ దెఱవ నవ్వి, యొయ్యఁ బలుకుచు నిద్దఱకు నియ్యకొనుచుఁ
గర్బురుం డనునొక్కరక్కసుఁడు గలఁడు, వాని మఱవక రమ్మని వనిత చెప్పె.[2]

క. నావుఁడు నావీరవరుం, డావిప్రునిచేతఁ బోఁక లాకులు విరులున్
రోవెలయుం దగఁ బంపిన, నా వెలఁదియు నందుకొనియె నతివిస్మిత యై. ౨౩౬

సీ. అయ్యెడ దశరథునాజ్ఞపోలిక బ్రహ్మ కట్టడిఁ గాలంబు గడవరాక
జనకజ కెనయైన దినలక్ష్మి తనతోడు నీడకై వడిఁ దోడఁ గూడినడువ
సౌమిత్రి గతి [3]మునిసవనంబునకు మున్ను దోడైనయరుణుండు తోడుగాఁగ
సాకేతపురిలోని జనులవక్త్రంబులవడువున జలజము ల్వాడువాఱఁ

1. మరుకున్. 2. నొక్కచిక్కనుగలదొక్కరక్కసుండు, చేరిచను దెంచు నీవింతఁ జేయుమ
నిరొ. 3. సాహసమునకుమున్నుగా.

నైకవంకవారిపగిదిఁ గలువ లుబ్బఁ, జిత్రకూటముక్రియ నస్తశిఖరి దాఁటి
రాకసులభంగి నటఁ దిమిరంబునడువ, వనముసొచ్చె రఘువరునివరుస నినుఁడు.

గీ. గడియకుడుకభంగి గ్రహరాజు జలధిలోఁ, గ్రాలఁ జుక్కలు దలఁబ్రాలుగాఁగఁ
గెంపు హోమవహ్నిక్రియ నొప్పఁగా ద్విజ, రాజు పెండ్లియాడె రాత్రిసతిని.

క. నలఁగినవిరులును గుఱుమా, పులయిన చీరలును నుదుటి బొట్టులు నెడగా
జులుఁ గస్తూరులును సొ, మ్ములుగాఁ దమకంతలందు మురిసిరి జంతల్. ౨౪౦

సీ. తిలకంబుఁ గొప్పపువ్వులుఁ బూఁతలును గనుపట్టఁగా మెలఁగెడుదిట్టవిటులు
నిఱుకిండ్లఁ బాతికపరక కొంగున ముడ్చికొని మసుంగిడి చొచ్చుగూఢవిటులు
బోటికల్తియలు పల్లాటును బిలువఁగా మెరవడిఁ దామేఁగు మేటివిటులుఁ
గనియుఁగానకయుండఁగా నోరముసుఁగుల నగపడ్డచో నిల్వఁ దగినవిటులుఁ
బెట్టలేమి వెడలఁగొట్టిన చోటికిఁ, బొంచి పడపుచెఱచు క్రించువిటులుఁ[1]
గ్రందుకొనఁగ వారకాంతలవాడలఁ, బచ్చవింటివాఁడు పెచ్చుపెరిఁగె. ౨౪౧

వ. అట్టియెడఁ గొందఱు విటులు లంజియలతల్లుల బిఱుసులకు వెఱచి యందఱు
నొక్కెడంగూడి తమలో నిట్లని వితర్కించిరి. ౨౪౨

క. మును కున్నగ గొఱియలుఁ గూ, డును మొదలుగ నిడక చనువిటునిఁబణ్యస్త్రీ
జనని మెడ విఱిచి కొను నది, ధనముపయిం గాచియున్న దయ్యము చుమ్మీ.

వ. అనుడు మఱియు నొకరుండిట్లనియె. ౨౪౪

క. వారాంగన మధురసఫ, ల్సారాకృతి యనఁగఁ జెల్లుఁ దజ్జనని విటుం
జేరఁగనీ దచ్చట సహ, కారఫలము పొంతనున్న కడుఁదారు చుమ్మీ. ౨౪౫

వ. అనిన మఱియు నొక్కరుండు. ౨౪౬

క. వెలయాలితల్లి కూఁతుం, గలఁచి విటుఁడు వచ్చెనేనిఁ గలుపించినఁ దాఁ
దలతోన మ్రింగు నది ని, ర్మలజల మగు మడుఁగులోని మకరము చుమ్మీ. ౨౪౭

వ. నావుడు నితరుండు. ౨౪౮

క. పరికింప లంజతల్లికి, దొరయైనను దుచ్ఛుఁడైన దొరకినఁ జాలుం
బొరిగొను నది యీపురిలో, నరమోహిని నంటియున్న నరభోజిసుమీ.

వ. నా విని యపరుండు. ౨౫౦

క. పుడమి నిఁక లంజతల్లిం, గడుమీఱిన యట్టికీడు గలదే యది మె
య్యెడఁ జూచినఁ గూఁతునకు, న్నెడకోణము దొడ్డ గుదియ[2] మిండలకెల్లన్.

1. చొచ్చి పెరవు చెరచిపుచ్చువిటులు. 2. త్రాపుగుదియ.

వ. అనవుడుఁ దోడివాఁడు. ౨౧౨

క. ఆకూఁతుఁ గన్నయప్పుడ, చేకొని తజ్జననియాకుఁ జంపక వెడఁగై
లోకేశుఁడు పామునకుం, గాకికిఁ గలయాయు వేల కలుగఁగఁ జేసెన్. ౨౧౩

వ. అనినం దత్సఖుండు. ౨౧౪

ఉ. ప్రేమరసంబు తేటలనఁ బెక్కు గుణంబులు గూర్చి వారకాం
తామణులన్ సృజించి పరతంత్రతఁ ద్రోయఁగనున్న దిగ్గసం[1]
దామరమాలి లంజియలతల్లులఁ జూపఁడు లంజకాఁడు గా
కేమనవచ్చు నాతని నకేని విటావలి నిస్తరింపదే. ౨౧౫

వ. అని పెక్కువిధంబుల వితర్కించుచున్న మఱియు నొక్కెడం గొందఱు సుందరులు పానగోష్ఠికిం గడంగి కాదంబంబును, మాధవంబును, నైక్షవంబు, క్షీరంబు, నాసవంబు, వార్క్షంబు, రతిఫలంబు లనఁ బాకభేదంబుల మూలస్కంధకుసుమ ఫలసంభవంబుల బహువిధంబుల మధురంబులైన మధువిశేషంబు లెల్లం బరిమళద్రవ్యపరిమిళితంబుగాఁ గూర్చి పాత్రంబుల నించిన- ౨౧౬

క. అతిమధురంబైననిజా, మృతరసములకంటె నిదియమే లని తారా
పతి చేరెనొక్కో యనఁ బ్రతిబింబము లలరె దివ్యపాత్రంబులలోన్. ౨౧౭

వ. అప్పుడు. ౨౧౮

సీ. కామాక్షికిని మహాకాళికిఁ జండికి నక్కజియ్యకుఁ[2] గాళి కంబికకును
వింధ్యవాసిని కేకపేరకు మున్నుగా నెల్లవేల్పులకు బిందించి మ్రొక్కి
త్రావుచు నెడనెడఁ దాల్పఁగా వండిన నంజుటిపొరకలు నంజుకొనుచు
గ్రుక్కెఁడు చవిమాడు మక్క యీమధువని తీపులు దమలోనఁ జూపుకొనుచు
నెట్టివస్తువు లగడియించెనీతఁడనుచు, బ్రహ్మఁగొనియాడియిదె సాఁకఁ బట్టుమనుచుఁ
బొట్టకొలఁదిగఁ బోంట్లకుఁ బోసిపోసి, పరిణమించిరి యొండొండఁ దరుణులెల్ల.

సీ. ఈవారుణీరసం బీశుండు దన కది సమకూరకునికి విషంబు త్రావె
మధువైరి యగుట నీమధువున కెడరయ్యె హరి మాధవాఖ్యను శరణుసొచ్చె.
నీసుర లేక గంగాసార మున్న యాతలఁ జేరెఁ జంద్రుండు బలుపుదక్కి
యీమదిరాస్వాద మెడలి విఘ్నేశుండు పొగులఁగా లోలోనఁబొట్టయుబ్బె
నిట్టిమద్యము గని పట్టత్రావఁగలేక, శక్తిసేవ సేసె షణ్ముఖుండు
అనుచుఁ జతురలైన యతివ మైరేయంబుఁ, బొగడుచుండ నొక్కపొలఁతివలికె.

---

1. తోఁడనయున్న దెగ్గుఁడ 2. గన్నజియ్యతు.

క. పరిమళముఁ గొన్నయంతనె, పరవశమై మేను హర్షభరితం బగు నీ
సుర గలుగ నమృతమునకున్, సుర లంబుధిఁద్రచ్చి రిట్టిచోద్యముగలదే. ౨౬౧

వ. అనవుడు నొక్కర్తు. ౨౬౨

క. సుఖములతల్లి మనోభవు, సఖి యీసుర దొల్లిశుక్రుశాపంబున స
న్ముఖులకు నెడగాకుండిన, నఖిలజనులచేత దక్కునా మన కనినన్.[1] ౨౬౩

వ. మఱియొక్కర్తు. ౨౬౪

క. ఎక్కడశుక్రునిశాపం, బిక్కడఁ గొందఱకు భాగ్య మించుక యైనన్
లెక్కకునెక్కనికతమున, డక్కెఁజుమీ మధువు లేర్పడ న్నన కెల్లన్.[2] ౨౬౫

వ. అని తమనేర్పులం గొనియాడుచు నానందంబున మాటలు తొట్రువడఁ బలుకు
చుం బయ్యెదలు సవరించుటలు మఱచి లజ్జలు దొలంగ బహుప్రకారంబుల
నున్మత్తభావంబులు దోఁపం బ్రవర్తిల్లి. ౨౬౬

ఉ. ఇంపు మనంబులోన నటియింపఁగఁ జెక్కులమీఁదఁ గన్నులం
గెంపువహింప మోవిఁగల కెంపు చలింపఁగ ఘర్మబిందువుల్
పెంపిరివోవ ముద్దుమొగముల్ మెఱుపెక్క రతాంతసంగతిన్
సొంపువహించి రంగనలు సోలుచు నమ్మదిరామదంబునన్. ౨౬౭

సీ. అక్కమీతల్లి మాయత్త[3] యూ నెఱిఁగితిఁ గోడలితల్లి నాకూఁతు రగుట
మాతల్లిమఱఁది మామామ సభ్యులకియ్య నుయ్యిఁ[4] జంకిటనిడి రొయ్యనరిగె
మాబావకొడుకు నామఱఁది గాలపువేఁటఁ గొమ్ములకుందేలుఁ గొట్టితెచ్చె
నిదిసెప్పఁ గొఱఁతని యిదికల్లసేయుకే చెవులారఁజూడు నేఁజెప్పినట్టు
లనుచు లోకవిరోధోక్తులాడుకొనుచు,సొలపులూరఁగ నోరచూపులునటింప
వట్టివగపులఁ జప్పట్లువెట్టికొనుచు, నాడఁజొచ్చిరి చేడెలు పాడిపాడి. ౨౬౮

వ. ఇట్టివినోదంబులు సూచుచు విక్రమాదిత్యుండు త్రివిక్రమాపత్యంబు తోడరా
నరమోహిని గేహంబున కేఁగి తదాశ్రీపరిచరితసముచితోపచారంబులు గైకొని
హంసతూలికాపర్యంకంబుపై సుఖాసీనుండై సరసవాక్యంబులం బ్రొద్దుపుచ్చి.

క. నరమోహిని మీఁరక్కసుఁ, డరుదెంచి తలంగకుండ నాలోపల ని
న్నరయుచు నుండెద నని భూ, సురయుతుఁడై యధిపుఁడట్లుసొచ్చెన్ బుద్ధిన్.

---

1. నిఖిలజనులచేతఁ దక్కునేర్చునెమాకున్ 2. దక్కెంబో మధువు నేఁడు దగమనకెల్లన్
3. మాయక్క 4. నొయ్య-నయ్య.

క. ఆలోన నొదిఁగి యున్నెడ, నీలాలక శయ్యమీఁద నిద్రింపఁగ నా
భీలనయనాంతదంత,జ్వాలలు నిగుడంగ నసుర వచ్చెం బెలుచన్. ౨౭౧
ఉ. అచ్చట నొంటినున్న సతి నార్చుచు వేసి యదల్చి నీవిటుం
డెచ్చట డాఁగెఁ జూపు మని యీడ్చి గృహాంగణసీమ కేఁగఁగాఁ
జెచ్చెర విక్రమార్కుఁ డొకసింహము చాడ్పున నేన వీఁడుగో[1]
వచ్చితివంచు నార్పుఁగొని[2] వచ్చెఁ గరాళకృపాణపాణియై. ౨౭౨
క. అటువచ్చిన దనుజుఁడు గిట, కిటఁ బండులు గీఁటుకొనుచుఁ గినుకవొడమి యు
ద్భటవృత్తి నెగసినం గని, భటధర్మము దప్పి తోడి పాటితి వనుచున్. ౨౭౩
క. దుర్బలుఁడ వోరి నిదగు, దోర్బల మిది యెంత నన్ను దొరసెదు విను నేఁ
గర్బురుఁడఁ దొల్లి నాచే, నర్బుదసంఖ్యలుగ మనుజు లణఁగిరిసుమ్మీ. ౨౭౪
శా. వారిం గూడఁగ నేఁగు మంచు గద వైవం జేరినన్ భీముఁ డా
కౌరవ్యేంద్రుని నేలఁ గూల్చుగతి నాత్మానాయకుండుం దదీ
యోరుద్వంద్వము నొంచి కూల్చి భువి దైత్యున్ ఖండతుండంబుగా
ఘోరాస్త్రాహతిఁ బ్రోవుచేసె, సుర లుత్క్రోశించి[3] వర్ణింపఁగన్. ౨౭౫
క. రక్కసుఁ డనియెడు చీఁకటి, నుక్కడఁపి శుభోదయమున నొప్పుచుఁ దమకున్
దిక్కైన విక్రమార్కుని, నక్కమలాకరుఁడు చూచి హర్షం బందెన్. ౨౭౬
క. తత్సాహసబలధైర్యస, ముత్సేకంబులకుఁ జోద్య మొందుచుఁ బ్రియసం
విత్సమ్మతి నరమోహిని, యుత్సుకయై మ్రొక్కి పలికె నోభూనాథా. ౨౭౭
క. నామంబున నరమోహిని, నా మెఱయుఁగ వీనిచేత నరఘాతినినా
నామీఁద నున్నకీడిదె, నీమాహాత్మ్యమునఁ బాసె నిమిషములోనన్. ౨౭౮
క. కావున నాకీవిధమునఁ, గావం బ్రోవంగ నీవ కర్తవు పను లాఁ
గా వనక యెద్దిపంచినఁ, గావించెద నుడిగమునకుఁ గైకొను నన్నున్. ౨౭౯
గీ. అనుడు వసుమతివల్లభుం డల్ల నవ్వి, యెద్దిపంచినఁ గావింపనియ్యకొంటి
వనజలోచన జాతిఁ బద్మినివి నీవు, సరసగంభీరుని గమలాకరు భజింపు. ౨౮౦
క. ఓకమలాకర మునునీ, వీకమలానన భజింప నింపొందితి నేఁ
డీకాంతామణిఁ గైకొని, యేకాంతక్రీడ నిలువు మిచ్చట సుఖవై. ౨౮౧
వ. అని పరస్పరకరగ్రహణంబు చేయించి. ౨౮౨

1. వీఁడకో 2. నార్చుకొని 3. సురలుల్లోచించి.

గీ. లంకలోని రాజ్యలక్ష్మి విభీషణు, కిచ్చి వచ్చు రాఘవేంద్రు పగిది
దితిజుఁ జంపి వారసతి నాశ్రితున కిచ్చి, విజయలక్ష్మిఁ గూడి విభుఁడు గదలి.

క. వాలుంగంటి నిలువు మని, వాలాయింపంగ నేఁగవలయు ననుచు న
వ్వాలుమగఁడు మెఱుఁగారెను, వాలు సహాయముగ మగిడి వచ్చెం బురికిన్.

క. కావున నీకీగుణములు, లేవైనను గద్దె నెక్క లే విట మగుడం
బోవుట మే లనవుడు భోజావనిపతి సిగ్గుపడుచు నలనఁ దిరిగెన్. ౨౫౫

శా. జీమూతాళికురంగనాభిశశభృచ్చిహ్నమహేంద్రోపల[1]
వ్యోమేందీవరసామజాతియమునాహేలామహాగ్నిధూమాంజన
శ్యామాకారు సమస్తకల్మషతమస్సందోహమార్తాండు న
ద్దామానంతయశోభిరాముని రమాధామునన్ గుణస్తోమునిన్. ౨౫౬

శా. సర్వాధీశ్వరకుందచందనపయశ్చంద్రాబ్జమందాకినీ
కర్పూరామృతహారహీరతుహినాకారానుకారాకృతిన్
దర్పారూఢపికద్విరేఫశుకబృందాకోహకోత్సాహకం
దర్పాటోపవనాంతదావదహనుం దైత్రిలోక్యరక్షామణిన్. ౨౫౭

మాలిని. వివిధసురవరేణ్యా వేదవేదాంతగణ్యా
భవతిమిరదినేంద్రా భక్తకారుణ్యసాంద్రా
సవినయజయలోలా సర్వలోకానుపాలా[2]
భవమధురిపురూపా భవ్యదివ్యస్వరూపా.[3] ౨౫౮

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళాది బిరుదప్రకటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జునకర్ణాటద్రవిళాంధ్రమహారాష్ట్రభూపాలమానహనూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాఁటిపృథ్వీశ్వర రాజ్యసముద్ధరణ శ్రీకొఅవి వెన్నయామాత్యపుత్ర హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజవిరచితం బైన సింహాసనద్వాత్రింశిక యను కావ్యంబునందు రత్నోద్భవుకథయును మూషకోపాఖ్యానంబును విక్రమార్కునిసాహసికత్వమహాదార్యత్వంబులును గమలాకరుకథయు నన్నది చతుర్థాశ్వాసము.

---

1. శశిభృచ్ఛిరిశ్యామశేంద్రోపల. 2. సర్వలోకానుకూలా, 3. భవతుదివిజరక్షా పద్మపత్రాయతేక్షా.

శ్రీ

సింహాసనద్వాత్రింశిక.

పంచమాశ్వాసము.

క. శ్రీమత్పన్నగఫణమణి, ధామావృత బాలతుహినధామాంశునిభ
వ్యోమాపగాంబుసుమనో, దామాచరితావతంసు దక్షధ్వంసున్.[1] ౧

ఉ. ఇచ్చఁ దలంచి భోజధరణీశ్వరుఁ డంత గ్రహానుకూలత
నెచ్చుగునట్టిలగ్నమున నిల్చి మహాసన మెక్కఁ బూనఁగా
నచ్చటిబొమ్మ వల్కె విను మర్థికి నుజ్జయినీపురీశ్వరుం
డిచ్చినభంగి నీగి మెఱయింపక నీ కిది యెక్కవచ్చునే. ౨

క. అనవుఁడు జనవల్లభుఁ డా, తనివితరణ మెట్లు మెఱసెఁ దగఁ జెప్పు మనం
దనమోవి[2] మందహాసం, బునటింపఁగ నిట్లు దశమపుత్రిక వలికెన్. 3

—: పదవబొమ్మకథ :—

సీ. ఎవ్వనిసాహసం బేవేళఁ జూచినఁ బరహితంబులకెల్లఁ బట్టుగొమ్మ
యెవ్వనియాజ్ఞ భూమీశుల శిరముల మాళిరత్నావళిమాడ్కి మెఱయు
నెవ్వనివైభవం బెల్లయాచకులకు ముంగిటిపెన్నిధి భంగిఁ దోఁచు
నెవ్వనిసత్కీర్తి యీరేడుజగముల నాటపట్టుగ నిండి యాడుచుండు
నతఁడు సామాన్యజనుఁడె ధీరాధినాథ, నిర్మలాత్మకుఁ డత్యంతధర్మమూర్తి
శత్రుసమవర్తి నృపలోకచక్రవర్తి, సత్యసంధుండు విక్రమాదిత్యవిభుఁడు. ౪

క. అట్టివిభుం డుజ్జయినీ, పట్టణమున రాజ్యలక్ష్మిఁ బరఁగుచుఁ బ్రజఁ జే
పట్టి తగఁ బెంచి సంపద, దట్టంబుగ నిల్పి తల్లిదండ్రులమీఱెన్. ౫

వ. అట్టిదినంబుల. ౬

క. అకళంకచిత్తుఁ డార్యుఁడు, సకలాగమమంత్రతంత్రసారజ్ఞుఁడు భి
క్షుకవేషధారి యవధూ, తకుఁ డనఁగా నపుడు వచ్చెఁ దత్పురమునకున్. ౭

ఉ. అచ్చటి దేవతాగృహమునందు గతస్పృహవృత్తి నుండఁగా
నచ్చెరువంది పౌరజను లాతనివర్తన విన్నవించినం
జెచ్చెరఁ దోడితెం డని ప్రసిద్ధులఁ బంచిన రాకలక్కిసం
దచ్చరితంబుఁ జూడ వసుధావరుఁ డయ్యెడ కేఁగె వేడుకన్. ౮

---

1. శావతంసి దక్షధ్వంసీ. 2. మోము.

క. అవనీసురరక్షకుఁ డగు,నవనీశ్వరవరుఁడు చనినయవసరమున న
య్యవధూతకల్మషుం డగు,నవధూతకుఁ డతనిఁ గరుణ నవలోకించెన్. ౯

క. తత్తరవిహితోపాయన,సత్కార మనుగ్రహించి సంయమిపతి వి
ద్వత్తులరత్నము భూవరుఁ, దత్కాలసముచితగోష్ఠిఁ దగులం జేసెన్. ౧౦

క. మాటిడక యాతఁ డడిగిన, మాటలలో సకలశాస్త్రమర్మంబులు వ
ల్మాటును నానావిధములఁ, దేటపడం దెలిపె భూపతికిఁ బ్రియ మడరన్. ౧౧

క. నిధ్యానంబున నజున క,సాధ్యం బగుతత్త్వబోధసారము కుదురా
నధ్యాత్మవిద్యమర్మము, మధ్యమజగతీశునకు సమస్తముఁ జెప్పెన్. ౧౨

సీ. క్షోణిపానీయతేజోవాయుగగనాఖ్యపంచభూతాంశసంబంధమైన
మేనిలోఁ గర్ణనాసానేత్రజిహ్వాత్వగాహ్వయపంచేంద్రియములగోష్ఠి
శబ్దగంధాంగరసస్పర్శసంజ్ఞిక పంచవిషయములఁ బొలుపలుచు
ప్రాణప్రభృతిపంచపవనప్రసారంబు హృదయాదిపదములఁ బొదలుబుద్ధిఁ
గూడి నిలిచి యుండు కుంభకపూరక,రేచకములగతి వివేచకంబుఁ
జిత్కమలచక్రజీవాత్మపరమాత్మ,యోగసాధనముల నొనరఁ జెప్పి. ౧౩

క. యోగము కల్మషబాధవి,యోగము పంచేంద్రియాభియోగము, పుణ్యో
ద్యోగము, ముక్తివధూసం,యోగము పరతత్త్వపదనియోగము సుమ్మీ. ౧౪

గీ. దుఃఖసాధ్యమయ్యుఁ దొడరి యభ్యాసంబుఁ, జేయఁజేయ యోగసిద్ధి పెంపు
దినఁగఁ దినఁగ వేము తియ్యనౌకైవడిఁ, బిదపఁ బరమహర్షపదము సుమ్ము.

సీ. హఠయోగమంత్రయోగాష్టాంగయోగసాధనయోగలయయోగధర్మములకు
యమనియమాసనధ్యానధారణశక్తిఁ బవననిరోధంబుఁ బట్టుకొలిపి
నాభిచక్రోపరినలినమధ్యంబున నీవారశూకసన్నిభ విభాతి
వెలిఁగెడు తేజంబు వెలుఁగునఁ గరఁగిన యమృతంబు మదిలోన ననువుపార
నంటఁ గలుగుట సచ్చిదానందమయ్యె,నచటి తేజస్స్వరూపంబె యచ్యుతుండు
పంచవింశతితత్త్వప్రపంచమునకు, నతఁడె కారణ మాదినారాయణుండు. ౧౫

క. కరణాసనభేదంబుల, వెర వెఱిఁగి తదంగయోగ వితరణసరణిం
బరికించి పెనఁగ నేర్చిన, మరగుఁ జుమీ ముక్తికాంత మర్త్యునకున్. ౧౬

క. అని బహువిధములఁ జెప్పఁగ, విని జనపతి తెలిసి యోగవిద్యావిభవం
బున రాజయోగి యనఁగా, జనకుని క్రియఁ బ్రజలఁ బెంచె జనకునిభంగిన్. ౧౭

వ. ఇట్లు కొంతకాలంబు పుచ్చి తన్ముఖకళలఁ జూచి యోతాపసోత్తమ నీకెన్ని

యేం డ్లయ్యె నని యడిగిన నతండు యోగికిఁ గాలక్రమంబు విచారింపనేల
నూఱేండ్లు వేయేండ్లని యెన్నిక గలదే సిద్ధయోగంబున వజ్రశరీరంబు దుర్ల
భంబు గాదు. ౧౯

క. బాధావిరహితగతికుఁడు, బోధాహితపరమహర్షపూర్ణుఁడు నిజవాం
ఛాధీనమరణుఁ డీక్షణ,సాధితచిన్మూర్తి యోగి సామాన్యుండే. ౨౦

క. తలనరసినఁ జెక్కులపై, వళు లెగసిన మేని బిగువు వదలిన నేత్రం
బుల నెఱ్ఱసెరలు విరిసిన, జెలువెడలిన యతఁడు[1] యోగసిద్ధుఁడె ధాత్రిన్.

క. అనఁ దద్వచనామృతసేచనమున యోగంబు సిద్ధిచందము దెలియన్
మనమునఁ గౌతుకకందళి, మొనసూపిన నృపుని నెఱిఁగి మునినాయకుఁడున్.

గీ. ఎద్దియైన నీకు నెఱిఁగింతు నడుగుము, సిగ్గుపడకు మనుడు క్షితివరుఁడు
మరణభయము లేనిమార్గంబు చేకుఱు, సిద్ధయోగనియతిఁ జెప్పుమనియె. ౨౩

మ. అనిన న్న్యాసముతో జరామరణశూన్యం బైన మృత్యుంజయం
బను మంత్రంబును హోమతంత్రమును హవ్యద్రవ్యభేదంబు సా
ధనయోగంబుఁ గ్రమంబునం దెలిపి విద్యాదక్షిణానుగ్రహం
బున మన్నించి నరేంద్రు వీడుకొని విప్రుం డేఁగె వింధ్యాద్రికిన్. ౨౪

సీ. క్షితివరుం డిట యోగసిద్ధికై మంత్రిపై రాజ్యభారం బిడి రాముపగిది
జటిలుఁడై మేన భస్మముఁ బూసి వల్కలధారియై కాననాంతమున కేఁగి
ఋషిభంగి గంగలోఁ ద్రిషవణస్నానుఁడై జపతపంబులఁ బురశ్చరణ చేసి
మంత్రపూతంబుగా మధుతిలదూర్వాజ్య హోమంబు జరపుచు నేమమునను
నక్తము నుపోష్యమును నేకభుక్తమనఁగఁ,గలుగుదినముల సిద్ధయోగమునునుండి
కందమూలముల నశనకాంక్ష దీర్చి, వ్రతము చరియించె నక్లేకవత్సరంబు. ౨౫

వ. తదనంతరం బొకనాఁటి హోమసమయంబున. ౨౬

క. ఆహుతి వోయఁగఁ గాంతితి,రోహితుఁడై లోహితాశ్వరోచిఃపటలీ
రోహితుఁడై యూతుండము,లోహితుఁ డై నిల్చె నీలలోహితుఁ డంతన్.

వ. తదాకారంబు గని సాఁగి మ్రొక్కి నిలిచిన. ౨౮

క. మృత్యుంజయుఁ డతనితపః,కృత్యమునకుఁ జిత్తవృత్తికిం దగఁగ జరా
మృత్యునివారక మగు ఫల, మత్యాదరణంబుతోడ నాతని కిచ్చెన్. ౨౯

వ. ఇచ్చి తిరోహితుం డైన. ౩౦

---

[1] జెలువించుక యొడయ.

గీ. అట్టిఫలము చేత నంది జనేశ్వరుం, డీశ్వరునకు మ్రొక్కి శాశ్వతముగ
నంగసిద్ధి గంటి నని యుల్లసిల్లుచు, మగిడి వచ్చునట్టి మార్గమునను. ౩౧
చ. పదములుఁ జేతులు న్ముడిఁగి పండులు డుల్లి నిజస్వరంబు గ
ద్గదికఁ జెనంగ నంగమున గ్రంథులు వాఱఁగఁ గుష్ఠరోగముల్
ముదిమియుఁ గూడి రూపు బలుపుం బొలియింపఁగ దైన్యజీవనా
స్పద మగుబ్రాహ్మణుండు జనపాలున కడ్డమువచ్చి యిట్లనున్. ౩౨
క. ముదిమియు రోగముఁ గూడం, బొదలెడు నిదె మేనునిలువఁబూనదు నాకున్
మది నెఱుఁగుదేని మం దీ,పదనున సమకూర్చి యిమ్ము పరమదయాత్మా.
గీ. అనిన నతనిఁ దోడుకొనిపోయి తనయింట, మందుమ్రాఁకొనర్ప మదిఁ దలంచి
యాతఁ డంతదూర మరుదేర లేఁ డని, యాత్మఁ జూచి విక్రమార్కవిభుఁడు.
గీ. కలిగి పెట్టలేక కష్టుఁ డైయున్న దుర్గుణుని పాపమునకుఁ గొలఁది లేదు
తన్ను మాని యైన ధర్మంబు చేసిన, యతనిపుణ్యమునకు నవధి లేదు. ౩౫
క. తుదిముట్టని బ్రతుకున కా,పదఁ బొదలెడివాఁడు దానపాత్రం బని స
మ్మదమున నార్తులకొఱకై, సదయులు ప్రాణములు తొల్లి చాగము లిడరే.
వ. అని తొల్లింటి రాజులం బ్రశంసించి తనలో శంకింపక సాహసాంకుండు మహో
దారుండై. ౩౬
క. ప్రాణము లడుగఁడు వృద్ధ, క్షోణీసురుఁ డితఁడు మందుఁ గోరెడు దేహ
త్రాణము గావించెద నని, క్షోణీశుఁడు చేతిపండుఁ గోరిక నిచ్చెన్. ౩౭
శా. దివ్యం బాఫల మిచ్చినం దిని ధరిత్రీనిర్జరుం డంతఁ గు
ష్ఠవ్యాధిస్థవిరత్వదూరతమమై సంపూర్ణ తేజఃకణా
భివ్యాప్తం బగు దివ్యదేహ మటుఁ బ్రాపింపంగ నిర్మోకము
క్తవ్యాళేంద్రుని భంగి నొప్పెఁ బతి చోద్యం బంది హర్షింపఁగన్. ౩౮
క. అర్థికి నీక్రియ నిచ్చి కృ,తార్థుండై కదలి వచ్చె నటుగావున న
ప్పార్థివునకు సరిపూనమి, వ్యర్థము నీతలఁపు భోజవసుధాధీశా. ౪౧
క. నావుడు భోజక్షితిపతి, భావంబునఁ జోద్యహర్షభరితుం డై ల
జ్జావనతవదనుఁ డగుచు హి,తావృతుఁ డై మగిడి పోయె నంతఃపురికిన్.
వ. మఱియుఁ గొన్నిదినంబులు సనిన నేకాదశద్వారపీఠికుండై. ౪౨

— పదునొకొండవబొమ్మ కథ —

క. సూక్ష్మముగఁ దలఁచెద న్మృగ,లక్ష్మకళారమ్య వీరలక్ష్మీగమ్యున్
లక్ష్మీలలనావక్షో,జక్ష్మాధరసక్త భక్తసంహు నృసింహున్. ౪౩

క. అని నియమంబున భోజుం, డనువగులగ్నమునఁ జేర నరిగి మహేంద్రా
సన మెక్కఁబోఁగ నిలునిలు, మని యచ్చటిబొమ్మ పలికె నచ్చెరు వందన్. ౪౪
క. పరికింప విక్రమార్కుని, సరిపూనఁ బరోపకారసత్త్వంబులు సు
స్థిరముగఁ గలుగనివానికిఁ, దరమే యిట దీని నెక్క ధారాధీశా. ౪౫
క. అనవుడు నవ్వసుధాపతి, చనునతనిపరోపకారసత్త్వగుణము లె
ట్లనఁ బాంచాలిక యను న,ద్వినయంబున భోజనృపతి విన ని ట్లనియెన్.[1]
క. జననాథ రాజసముఖంబున నున్ననరుండు యోగ్యము నయోగ్యముఁ[2] బ
ల్కిన నవ్వఁగా దన కూరక, వినవలయును సరస మైన విరసం బైనన్. ౪౭
గీ. పలుకఁ దగినపలుకు పలుకక యున్నను, బలుకు వినియు వినని పగిది నున్నఁ
బలుకఁ జూచువానిఁ బలుకకు మన్నను, బలుకు లేల తల్లి సాలయు నతని. ౪౮
వ. కావున. ౪౯
క. వ్యక్తంబుగఁ జెప్పెద నను,రక్తుఁడ వై విను మవంతిరాజుగుణము నా
యుక్తిం జులుకం జూడకు, యుక్తులయెడ నాఁటదాని యోగ్యత గలదే. ౫౦
మ. సత్యవచోవిశారదుఁడు, శారదనీరదసాంద్రసద్యశో
నిత్యుఁడు నిత్యదానగణనీయుఁడు విజ్ఞజనావర్గమనో
వృత్త్యనుసారి సారబలవిక్రమకృత్యుఁడు నాఁగ విక్రమా
దిత్యుఁ డవంతి నేలె నలుదిక్కులరాజులు పంపుసేయఁగన్. ౫౧
వ. అట్టిమహీపాలుండు షణ్మాసరాజ్యప్రతిపాలనంబును షణ్మాసదేశాంతరవనాంతర ప్రవాసంబును నవశ్యకర్తవ్యం బగుటం జేసి యొక్కసమయంబున రాజ్యం బరాజకంబు గాకుండ భట్టి నుజ్జయిని నునిచి యసహాయశూరుండు గావున నొంటి నిగూఢవేషంబున దేశాంతరనగరగహనవిశేషంబులు చూచుచుం జని చని యొక్కనాఁడు. ౫౨
ఉ. పణ్యపథంబు భంగి భయభంగము నొందక చొచ్చె దండకా
రణ్యము శైలగర్భితహిరణ్యము తాపసచిత్తనిత్యకా
రుణ్యము గంధబంధురసరోజరజోవనరాజిలక్ష్మణా
గణ్యము[3] పత్రపుష్పఫలగణ్యముఁ బుణ్యజనానుగుణ్యమున్. ౫౩

---

1. వ. అనవుడు నవ్వసుమతీపతి యతని పరోపకారసత్త్వగుణంబు లెట్టివనినఁ బాంచాలిక సవినయంబుగా నిట్లనిరెను. అని యొకప్రతిలో వచనమున్నది. 2. రాజసమ్ముఖమున నరుఁ డవయోగ్యకార్యములుగా వెసఁ, 3. రజోఘనరాజితాజలక్షణ్యము,

వ. చొచ్చి యనుష్టుప్ఛందంబుచుం బోలె హంసరుతయుతం బై త్రిష్టుప్ఛందంబునుం బోలె భ్రమరవిలసితం బై జగతీచ్ఛందంబుచుం బోలెఁ గుసుమవిచిత్రాంబరం బై యతిజగతీచ్ఛందంబునుం బోలె మత్తమయూరసేవితం బై శక్వరీచ్ఛందంబునుం బోలె సింహోద్ధతాశ్రయం బై యతిశక్వరీచ్ఛందంబునుం బోలె సుకేసరభాసురం బై యష్టిచ్ఛందంబునుం బోలె హరిణీసంశ్రితం బై ధృతిచ్ఛందంబుచుం బోలె మత్తకోకిలాకలితం బై యతిధృతిచ్ఛందంబునుం బోలె శార్దూలవిక్రీడితలక్షితం బై కృతిచ్ఛందంబునుం బోలె నుత్పలమాలాయుక్తం బై ప్రకృతిచ్ఛందంబుచుం బోలెఁ జంపకమాలాసహితం బై సంకృతిచ్ఛందంబునుం బోలె సరసిజచిహ్నిత క్రౌంచపదాంకితం బై[1] యుత్కృతిచ్ఛందంబునుం బోలె భుజంగవిజృంభిత సంగతం బై యున్న యవ్వనాంతరంబునం దిరుగునప్పుడు. ౫౪

క. ఇల నందఱుఁ దను సైరింపలే రనుచు వెట్టయైన బ్రదుకోల్లక తాఁ
గలుమఘుఁగు లఱికెనో యన,[2] జలజాప్తుం డస్తశిఖరిచఱి దిగఁబడియెన్.

వ. అప్పుడు. ౫౫

క. బహుయోజనదూరము లగు గహనంబుల నుండి యెగసి కలకలములతో
విహగంబులు నిలయమహీరుహముల కరుదెంచెఁ బంక్తిరూపం బలరన్. ౫౬

క. బంధురమహాంధదిక్పాలాంధరగజగండమండలప్రచలితపు
ష్పాంధయనిభనీలిమ జగదంధంకరణప్రసార మై తమ మొదవెన్. ౫౭

వ. తత్సమయంబున. ౫౮

గీ. ఆదిమూర్తిక్రియ సహస్రశాఖలను సహస్రపాదములను నవనిగగన
భాగపూర్ణ మగుచు భవ్యమై ద్విజకుల[3] సేవ్య మైనతరువుఁ జేరె విభుఁడు.

సీ. ఏమ్రానిమూలంబు లిలకు నాధార మై శేషుపడగలతోఁ జెలిమిసేయు
నేవనస్పతికొమ్మ లెక్కియాడంగ దిగంతబాలికలకు నందికోలు
ఏవృక్షమునఁ గల యిల్ల హర్నిశ మంధతమసంబునకు నుండఁ దల్లియిల్లు
ఏపాదపముతుద నెపనెడఁ గాలూఁద రవిహయంబులకు విశ్రామభూమి
యేమహీజమునిలు వెల్లపక్షుల కున్కిపట్టు నాఁగ నెగడి ఫలదళముల
నబ్జరాగమరకతాంచితైకస్తంభహర్మ్యసామ్యమందు నట్టివటము. ౬౦

1. క్రౌంచపదమును సరసిజచిహ్నితమును సంకృతిచ్ఛందములోఁ గనఁబడుచున్నవి. ప్రకృతిచ్ఛందములోని దని తెల్పినాఁడు. 2. దనుసైఁపక, పలుతెఱఁగుల నవఁగ నట్టిబ్రదుకోర్వక లా, గెలఁకుల గ్రోల్లంటికెనో యన. 3. సహస్రశిఖర రమ్యమౌచు నెపుడును, భూమిగగనభాగపూర్ణమై ద్విజకుల-

రసార్ణవాలంకారము.

చతుర్థపరిచ్ఛేదము-"అర్థాలంకారనిర్ణయము."

అర్థోత్కర్షహేతువులు. 1. అర్థాలఙ్కృతయ స్త్వన్యా అర్థోత్కర్షైకహేతవః
అర్థాలంకారములు. సచేతనమనో**సదనన్తాః ప్రచక్ష్మహే.

అవియిరువదియెని 2. జాతి ర్హేతు రహేతు శ్చ సూక్ష్మసారసమాహితమ్
మిది. భావో విభావ నాఽన్యోన్యవిరోధో విషమం తథా.

3. సమ్భవః ప్రత్యనీకం చ వ్యతిరేక స్త్వసఙ్గతిః
తథా లేశాభిధానం చ పరివృత్తి ర్నిమీలనమ్.

4. వితర్కః స్మరణం భ్రాన్తి రభావ శ్చాగమ శ్చ సః
ఉపమానానుమానే చ ప్రత్యక్షం చార్థిక(మ్ తథా).

5. సంశయోఽతిశయ శ్చైతా అష్టావింశతి కీరితాః
నానావస్తుషు జాయన్తే యాని రూపాణి***.

జాతి. 6. స్వేభ్యః స్వేభ్యో నిసర్గేభ్య స్తాని జాతి ప్రచక్షతే
అర్థవ్యక్తే రియం భేద మి** ప్రతిపద్యతే.

7. జహా మో నమపే వక్తి[?]రూపం సా సార్వకాలికమ్
స్వరూప మాశ్రయే హేతు మితి త*దహేతవః.

8. తే సంస్థానాదయ స్తేషు సావిశేషేణ శోభతే
సంస్థాన మథ [చ]*వ్యాపారో వేష ఇ త్యపి.

9. స్వరూప మితి శంసన్తి తత్ప్రపఞ్చః ప్రవక్ష్యతే
బాలవృద్ధవి** స్త్రీహీనజాత్యాది రాశ్రయః.

10. తిర్యఞ్చోఽపీ తి తల్లక్ష్యం దిఙ్మాత్రేణ ప్రదర్శ్యతే
దేశకాలకలాశక్తి**నాని చ హేతవః.

11. అమీషా మపి లక్ష్యాణి యథాయోగం ప్రచక్ష్మహే
ప్రవృత్తే ర్వా నివృత్తే ర్వా యత్ [కార్యం]స్యా న్నిబన్ధనమ్

హేతువు—ఆఱు 12. తత్రాస్య హేతు రి త్యాఖ్యా షట్ప్రకారః స కథ్యతే
విధములు. ఏకః ప్రవర్తకో హేతుః [అన్యః] కార్యే నివర్తకః.

అభావహేతువు. 13. అభావహేతు రపరో జ్ఞాపకోఽన్యః ప్రయోజకః
చిత్రహేతువు. అ[న్యో] బహుప్రపఞ్చ స్తు చిత్రహేతు రితి స్మృతః.

14. క్వాపి వ త్ర[వశావస్థైః]క్వా ప్యర్థాన్తరబాధితః
ఇఙ్గితాకారలక్ష్యోఽర్థః సూక్ష్మః సూక్ష్మగుణస్తు సః.

సూక్ష్మము ఆఱువిధ 15. సూక్ష్మా త్ప్రిత్యక్షతః సూక్ష్మః ప్రత్యక్ష ఇతి భిద్యతే
ములు. సా చా భిధీయమానః స్యాత్ ప్రతీయమాన ఏవచ[?]
16. స ద్విధాపి ద్విధా మిశ్రో భూత్వా భవతి షడ్విధః
******హేతుః స్యా ద్యః సన్నపి కార్యకృత్[?]
సారమిరుదెఱఁగులు. 17. **రస్య నిరాసేన సారసంగ్రహణే చ సా
రస[సార?]ఇత్యుచ్యతే సోఽపి ధర్మిధర్మాత్మనా ద్విధా.
సమాహితము ద్వివి 18. అ,**ప్రయత్నా ద్వా కారణం సహకారియత్
ధము. ఆసాద్యతే క్రియారమ్భే త ద్విధైవ సమాహితమ్.
భావము. 19. అభిప్రాయార్థ [గా యా]తు ప్రవృత్తి ర్భావ ఇష్యతే
ప్రసిద్ధహేతుత్యాగేన హేత్వ న్తరవిభావనమ్.
విభావన. 20. స్వభావభావనం స్యా ద్య*,** విభావనా
శబ్దతో వా ర్థతో వాపి ద్వయతో వా పదార్థయోః.
అన్యోన్యము. 21. ఉపకారోఽపకారోత్వ మన్యోన్యమ్ [అభిధీయ]తే
మాలాన్యోన్యము. మాలారూపం యదన్యోన్యం మాలాన్యోన్యం త దుచ్యతే.
22. సర్వస్వం న్యస్యతి ప్రాయ స్తత్రసాక్ష***తీ
అన్యోన్యభ్రాంతి= అన్యోన్యభ్రాన్తిమ ప్యాహు రన్యోన్య మిహా కోవిదాః
అన్యోన్యము.

23. కావ్యవస్తూపకారిత్వా దుపలక్షణ [మేవ]వా
అన్యోన్యైకతయా ప్రాయో వైచిత్ర్యం కావ్యవస్తునః.
24. అత స్త మపి నా న్యోన్యా త్పృథ గుక్తం పృ***
అసఙ్గతిః పదార్థానా ముత్కర్షాధాయినీ యది.
విరోధము. 25. వక్రిమాక్రాన్తసౌన్దర్యః స విరోధోఽభిధీయతే
**పదవిరోధోఽపి కథితః కవిపుఙ్గవైః.
26. నఞాకృతవికారత్వా త్స నోక్తః శ్లేషలక్షణే
** ఞ్చ శబ్దాలఙ్కారః సంఖ్యాగౌరవభీరుణా.
27. న మయా తత్ర యుక్తోఽపి పృథ క్త్వే న నోపవర్ణితః
విషమము. అ[సామ్య] కారణోత్పన్నం కార్యం విషమ ముచ్యతే.
28. ప్రయోగః ప్రాయశ స్తస్య సౌన్దర్య మవలమ్బతే
అనేకకార[ణోత్పన్న]దర్శనా దిద మీరితమ్.

సంభవము. 29. భవిష్యా మితి యద్ జ్ఞానం స సమ్భవ ఇతిస్మృతః
విధిరూపో నిషేధాత్మా ద్వయాత్మా ద్వయవర్జితః.

30. [తద్ద]ర్శనేషు తద్రూపం చతుర్ధాపి విభావ్యతామ్
ప్రతికూలఫలోత్పత్తి మీప్సితార్థస్య కారణమ్.

ప్రత్యనీకము. 31. యత్ర రోతి తదాఖ్యాతం [ప్రత్య]నీకం మనీషిభిః
య త్రాభిధాయ సాధర్మ్యం వైధర్మ్య మపి కథ్యతే.

వ్యతిరేకము. 32. వ్యతిరేకః స విజ్ఞేయః సప్తధాఽసౌ ప్రపఞ్చ్యతే
[ఏకో]భయవిభేదోఽర్థః సదృశాసదృశోద్భవః.

33. స్వజాతివ్యక్తిజన్మా చ రూపకప్రకృతి స్తథా
కార్యకారణ**త్ర భిన్నదేశవ్యవస్థితిః.

అసంగతి. 34. జాయతే తత్ఫలం సా తు స్మృతా ధీరై రసఙ్గతిః
దూషణస్య గుణీభావో దోషీభావో గుణస్య వా.

లేశము. 35. ద్వయం వా యత్ర సంశ్లిష్టం తత్తు లేశం ప్రచక్షతే
అన్య స్యాన్యత్ర విన్యాసో ద్రవ్యస్య తు గుణస్య వా.

పరివృత్తి. 36. యత్ర సా(పరివృత్త్యాఖ్యా) స్మృతాలఙ్కారకారిభిః
తా మాహు ర్వ్యత్యయే నైకా మన్యాం వినిమయేన చ

37. అన్యా ముభయవాక్యార్థవిమిశ్రా****
వస్తు న్తరతిరస్కారో వస్తు నాన్యేన చే ద్భవేత్.

నిమీలితము. 38. నిమీలిత మితి ప్రాజ్ఞై స్త దలఙ్కార ఇష్యతే
హితం చావిహితం చైవ తద్గుణోఽతద్గుణస్తథా.

39. నై తేషాం లక్షణం భిన్నం నిమీలిత మమీయత
సంశయా***తు స్యా ద్య ఊహా నిర్ణయాత్మనామ్.

వితర్కము. 40. స వితర్క ఇతి జ్ఞేయో నిర్ణయానిర్ణయాత్మకః
సదృశా ద్దృష్టచిత్తాన్య స్మ[?]** జాయతే స్మృతిః.

స్మరణము. 41. ఁగానుభూతపదార్థానాం స్మరణం తత్ర కీర్తితమ్
ప్రత్యభిజ్ఞాన మ ప్యాహు ర్నా [ర్షచా?]ర్థాన్త[రతః]
స్మృతేః.[?]

42. స్మృతిః స్వప్నాయితం చాన్యా తథాన్యా వ్యక్తివర్జితా

భ్రాంతి. భ్రాన్తి ర్విపర్యయజ్ఞాన మతత్త్వే త[త్త్వకారి]ణీ.

43. తత్త్వే ప్యతత్త్వరూపా వా ద్వయం త్రివిధం భవేత్
బాధితాబాధితాపూర్వం తథా కారణబాధితమ్.
44. [వి]హానార్థాసఙ్గ్రహార్థా వుపేక్షార్థా త థేతరా
భ్రాంతిమాల. [కాలే కతిపయా?] భ్రాన్తి ర్భ్రాన్తిమాలేతి కథ్యతే.
45. [మాలా]భ్రాన్తే ర్న భిన్నా స్యా దేతల్లక్షణలక్షణాత్
యత్ర వస్తుని నోల్లేఖమాత్రం జ్ఞానస్య విద్యతే.
అనధ్యవసాయము=భ్రాంతి. 46. [సా]ప్యనధ్యావసాయాఖ్యా భ్రాన్తి రేవేతి మే మతిః
అభావము. అసత్త్వం తు పదార్థానా మభావ ఇతి కథ్యతే.
47. కారణై రపి చే ద్భ్రాన్తి రపనేతుం న శక్యతే
భ్రాంత్యతిశయము. స భ్రాన్త్యతిశయో హ్యత్ర న భిన్నో భ్రాన్తిలక్షణాత్.
నాలుగువిధములగు నభావము. 48. **ప్యుత్కర్ష మాప్నోతి కోఽప్యర్థః కవికౌశలాత్
స భవే త్ప్రాగభావో వా ప్రధ్వంసాభావ ఏవ వా.
49. అత్యన్తా***వో వా కల్పితాభావ ఏవ వా
ఆగమము-నాలుగు విధములు. ఆగమ స్త్వాప్తవచనం దృష్టాదృష్టార్థసాధనమ్.
50. పురుషార్థప్రభేదేన[సచతు]ర్ధా స్మృతో బుధైః
ధర్మార్థకామమోక్షాణాం శాస్త్రా ణ్యాగమ ఉచ్యతే.
51. ఆద్యస్తా తా వ[దృష్టార్థా]దృష్టార్థా మధ్యమా స్మృతౌ
ధర్మము రెండు తెఱఁగులు. ప్రవృత్త్యాత్మా నివృత్త్యాత్మా ధర్మోఽయం ద్వివిధః స్మృతః.
52. నానాసను** దనకుర్భాణ స్తస్య విస్తరః
తథాపి బ్రూమహే కిఞ్చిత్ మార్గమాణా ప్రదర్శకమ్.
53. ఆర్యోక్తి రితి సంత్యజ్య వాక్యం సన్దర్భ మర్థతః
మూఁడువిధములగు నర్థము. అర్థస్తు త్రివిధో జ్ఞేయః పిత్ర్యః స్వః సఞ్చితో నవః.
54. తదుపార్జితశాస్త్రాణా మర్థాగమ ఇతి స్మృతిః
తత్ర విద్యా మహీ హేమ పసుభాణ్డ ముపస్కరః.
55. [ఇదం మి]త్ర మిదం పిత్ర్య మర్థజాతం ప్రచక్ష్మహే
కలత్రపుత్రసహితం దశధాస్యద్వయం పునః.
56. అస్యాపి విస్తరా[ఖ్యా]నం తద్గ్రన్థే ష్వవధార్యతామ్
మాహేశ్వరశాస్త్రము. ఆసీ న్మాహేశ్వరం శాస్త్ర మత్ర కోటిప్రమాణకమ్.

దీనికిసంక్షేపముస్వా యంభువము. 57. పున స్తదపి సంక్షిప్త మథ[స్వా]యంభువం తతః
వాతవ్యాధే రపి గ్రన్థః సప్తపఞ్చః ప్రవర్తతే.

బృహస్పతిమతము. 58. బృహస్పతే ర్మతం చేద మిద**సమ్మతమ్
విష్ణుగుప్త, కామన్దకులు. ఇదం చ విష్ణుగుప్తస్య తథా కామన్దకే రపి.

59. కియన్తో౽న్యే౽భిధాతవ్యాః కృతా యే** థే రపి
అత స్తదర్థజిజ్ఞాసా యది వః సమ్ప్రవర్తతే.

60. క్షణాన్తరం ప్రతీక్ష్యం త దస్య స్త్వావ దుపక్రమః
[అన్యే] ష్వుపాయః స్కన్ధానా మజ్ఞానే నార్థభాషణమ్.

అర్థశాస్త్రములందలి దశస్కంధములు: 61. తే నైషాం లక్షణాఖ్యానమాత్ర మ త్రోపయుజ్యతే
వినయే నార్జనం యేన విద్యాదే రర్థసమ్పదః.

వినయస్కంధము. 62. తేనా సౌ వినయస్కన్ధః స్మృతో నీతివిశారదైః
[పశుపోష]ఖనిద్రవ్య వణిగ్వృత్త్యాది వార్తయా.

వార్తాస్కంధము 63. స్వవృత్తిచిన్తనం యేన వార్తాస్కన్ధః స ఉచ్యతే
ప్రజావివాదసమ్బద్ధన్యాయాన్యాయనిరూపణాత్.

వ్యవహృతిస్కంధము 64. అయం వ్యవహృతిస్కన్ధ ఇతి తద్జ్ఞై రుదాహృతః
కణ్టకాక్రాన్తసామన్త[రక్షణం]యేన చార్జనమ్.

రక్షాస్కంధము. 65. తే నాయ మర్థత న్త్రజ్ఞై రక్షాస్కన్ధ ఇతిస్మృతః
హేయోపాదేయషాడ్గుణ్య[సిద్ధమన్త్రి]మార్జనమ్.

మంత్రస్కంధము. 66. సుసిద్ధం యేన చార్థస్య మన్త్రస్కన్ధ స్తు తేన సః
సమాదిభి రుపాయై స్తు యే[సామా]ర్జనం భవేత్.

ఉపాయస్కంధము. 67. ఉపాయస్కన్ధ ఇ త్యుక్తో మన్త్రస్కన్ధా ద్విభేదితమ్
ప్రవణాదిభి రన్యేభ్యో యేన[చా]ర్జన మిష్యతే.

విభ్రమస్కంధము. 68. విభ్రమస్కన్ధ ఇత్యాఖ్యా మయ మాలప్యతే క్రమః
జైత్రమన్త్రాదిభి ర్యత్ర శాస్త్రయుక్త్యా ప్రచోదితే.

ఉపనిషత్స్కంధము. 69. అర్థ [?] ఉపనిషత్ స్కన్ధ ఇతి తం చ ప్రచక్షతే
చతురఙ్గేణ యుద్ధేన యత్ర విద్విషతాం శ్రియః.

యుద్ధస్కంధము. 70. ***తే త మ త్రాహు ర్యుద్ధస్కన్ధం విశారదాః
పరోపద్రవస న్త్రాస ప్రశాన్త్యై యత్ర లభ్యతే.

ప్రశమస్కంధము. 71. అర్థ**పి సః ప్రాజ్ఞైః ప్రశమస్కన్ధ ఉచ్యతే
అత్ర చైతే ప్రదర్శ్యన్తే యది తై స్తై ర్నిదర్శనైః.

72. ప్రకృ[తస్య]విచారస్య తదా దేయో జలాఞ్జలిః
ఉపయోగం వినా కిన్తు న క్వా ప్యర్థో విరాజతే.

అర్థశాస్త్రముయొక్క పదియుపయోగములు.

73. ఉప[యోగా]దశైకస్మా దర్థస్యాస్య ప్రచక్ష్మహే
క్వచి దేవ హి కోప్యర్థో దేశే దేశే ప్రవర్తతే.
74. [క్వచిత్]తస్యోపయోగస్య దేశ ఏవ నిబన్ధనమ్
కార్యత్వే సర్వసామాన్యే కార్యం కార్యాన్త**కమ్.
75. అర్థాన్తరానుబన్ధిత్వా త్తత్ర కార్యనిబన్ధనమ్
ఉపకారాదినానార్థ ప్రతిఘాతో హి దృశ్యతే.
76. తత్రా**ప్రతీఘాత ఉపయోగనిబన్ధనమ్
దత్త్వార్థం వైరిణాం సన్ధా కృతే వైరం నివర్తతే.
77. [అ]తో వైరనివృత్తి స్స్యా దుపయోగనిబన్ధనమ్
అర్థేన వర్తనం యచ్చ తద్విఖ్యాతం గృహే గృహే.
78. **మేవ తతో వృత్తి రుపయోగనిబన్ధనమ్
గుణినోఽపి దరిద్రస్య నాదరః ప్రాకృతా జ్జనాత్.
79. తస్మా దర్థోప[యోగా]ర్థం భవే న్నానో నిబన్ధనమ్
అపి నిర్వ్యాజవీరస్య న త్యాగవిరహే యశః.
80. తత్త్రీ'ర్తి రేవ తత్ర స్స్యా దుపయోగనిబన్ధనమ్
తస్మా దర్థార్జనోపాయా నుపయోగాం శ్చ తత్త్వతః.

అర్థాగమము. కామము.

81. యతో జానన్తి ధీమన్తః సో[ప్య]ర్థాగమ ఇష్యతే
స్త్రీపుంయోగస్తు కన్దర్పలలితం కామ ఉచ్యతే.
82. త త్రైకత్రాభియుక్తే స్త్రీ***యత్ర తద్ద్విధా
తయోస్తు మన్మథక్రీడాచాతుర్యావర్జనార్థినోః.

కామాగమము- వాత్స్యాయనము.

83. శాస్త్రం కామాగమో నామ [యథా వాత్స్యా]య
నాదికమ్
కన్యా స్వస్త్రీ పరస్త్రీ చ సామాన్యేతి చ యోషితామ్.

స్త్రీలునాలుగువిధములు.

84. భవన్తి భేదాశ్చత్వారః తత్ప్రభేదా స్త్వనేకశః

కన్యాగతకామము ద్వివిధము.

తత్ర కన్యాగతః కామో ద్విధా తద్జ్ఞై రుదాహృతః.
85. వైవాహికో భవ త్యేకో ద్వితీయః [పారదా]రికః

స్వస్త్రీకామము ద్వివిధము.

స్వస్త్రీ రూఢావరుద్ధేతి ద్విధా కామోఽపి తద్గతః.
86. దృష్టాదృష్టఫలః పూర్వో దృష్టార్థైకఫలోఽపరః

పరస్త్రీత్రివిధము. రూఢా వరుద్ధా రణ్ఢా చ పరస్త్రీ త్రివిధాభవేత్.

87. ఏక ఏవ హి కామః స్యాత్ తద్గతః[పారదా]రికః

వేశ్యాగతకామము. సామాన్యా వనితా వేశ్యా కామ స్తత్రైక ఏవ హి.

88. ధీరై ర్న్నసర్గచాతు**తురాస్య ప్రకీర్తితః

అస్యోదాహరణశ్రేణీ శాస్త్రం పూర్వోపవర్ణితమ్.

89. శ్లోకమాత్రే***త్రం తథా ప్యేతత్ ప్రచక్ష్మహే

ఆత్మనో బన్ధనచ్ఛేదా దశరీరదశాస్థితిః.

మోక్షాగమము. 90. మోక్షః స్యా త్తదుపా[యార్థం]శాస్త్రం మోక్షాగమః స్మృతః

యత్ర దృష్టార్థసాదృశ్యా దదృష్టోఽర్థః ప్రతీయతే.

91. ప్రతిబిమ్బ మపి ప్రేక్ష్య ప్రతిబిమ్బ ప్రతీయతే

అత స్తదపి రసజ్ఞై[?]రుపమాన ముదాహృతమ్.

92. రూపం శంసన్తి ముద్రాపి స్వనిమిత్తస్య వస్తునః

భామహుఁడు. ఉపమానా న్న సా భిన్నా భవతీ త్యాహ[భామ]హః

93. అవినాభావినా జ్ఞానం యత్ర లిఙ్గేన లిఙ్గినః

మానాఖ్యయా తు తస్యేహ వ్యవహా[రో]మనీషిణామ్.

అర్థపంచకమునుబట్టి 94. ఇన్ద్రియార్థసమాయోగా జ్జ్ఞాతం య దుపజాయతే

ప్రత్యక్షమైదువిధ ప్రత్యక్షం పఞ్చధా తత్ స్యాద[ర్థ]పఞ్చకభేదతః.

ములు. 95. యస్మి న్నాత్యన్తసాదృశ్యాత్ సన్దేహో వస్తునో భవేత్

సంశయము. స సంశయ ఇతి ప్రాజ్ఞై[రుప]మాసోదరస్తు సః.

అసంభావ్యము. 96. ఉదీరిత మసమ్భావ్యం లోకవృత్తా నతిక్రమాత్

అత్యుక్తి. య దత్యుక్తిపదాఖ్యేయం విజ్ఞేయోఽతిశయోఽత్రసః.

97. అర్థాలఙ్కృతయ స్త్విమాః కవిసభాసమ్భావనాలిప్సుభి
ర్వాచ్యా సమ్యగుదారబన్ధ[మధురై]ః కావ్యే నియో
జ్యాః సదా
పీయూషశ్రుతిసున్దరై రపి పరై ర్లబ్ధ్వా ప్రమోదే[రసమ్]
సర్వోఽప్యర్థవిశేషభావనపరః ప్రాయో విదగ్ధో జనః.

ఇది రసార్ణవాలఙ్కారే అర్థాలఙ్కారనిర్ణయో నామ చతుర్థః పరిచ్ఛేదః.

రసార్ణవాలంకారము.

పంచమపరిచ్ఛేదము: "శృంగారవ్యక్తి."

1. ఉక్తః సోఽయం విభావానుభావసఞ్చారిసఞ్చరః
క్రమేణ సర్వభావానాం శృఙ్గారేషు చతుర్ష్వపి.

భావముద్వివిధము. 2. స్థాయీ చ వ్యభిచారీ చ భావో ద్వివిధ ఉచ్యతే
శృంగారముద్వివిధము. సమ్భోగో విప్రలమ్భశ్చ శృఙ్గారోఽపి ద్విధా మతః.

3. సమవాయే చ ఉద్భూత శ్చిరం య శ్చావతిష్ఠతే
స్థాయీభావము. భావః స్థాయీతి స జ్ఞేయోఽన్య*. [రీతథోన్యథా?]

4. అభీష్టాలిఙ్గనాదీనా మవాప్తా యః ప్రకాశతే
సోఽస్మిన్ సమ్భోగశృఙ్గారో విప్రలమ్భో విపర్యయే.

విభావముద్వివిధము. 5. విభావోఽపి ద్విధైవా త్రాలమ్బనోద్దీపనాత్మకః
ఏకోఽనుభవ** రే జనకోఽన్యశ్చ బోధకః.

అనుభావము ద్వివిధము. 6. తతః ప్రబుద్ధే సంస్కారేఽ[అ?]నుభావో భవే ద్విధా
అన్తర్బహి శ్చ భావోత్థ*నవవ్యభిచాఽభిః

7. స్మృతీచ్ఛాద్వేషవర్ణానా మన్తః సన్తాన ఇష్యతే
మనోవాగ్బుద్ధివపుషాం బహిరారమ్భ ఏవ తు.

8. [జన్మాతిశయసమ్పర్కానుగమానిహ] ?
విభావ శ్చాత్ర భావశ్చ వ్యభిచారీచ కుర్వతే.

9. విభావా జ్జన్మభావానా ముద్దీపనవిభావతః
అనుబన్ధోఽనుభావేభ్యో ప్రక*.** యతే.

10. సమ్పర్క స్తుల్యతా తుల్యబలభావాన్తరోదయే
అనుగామిత్వ మన్యేన స్థాయినోఽపహ్నవే సతి.

11. జన్మానుబన్ధాతిశయా***
*** [థా]నుగమాత్క్రమేణ
భావభేదవిధములు. భావేషు తల్లక్షణలక్ష్యయోగాత్
పఞ్చ ప్రపఞ్చా నుపవర్ణయామః.

రతి. 12. సైష భావో రతిర్నామ కామ.**మాఞ్జురః
సౌహృదాఞ్జురకన్దశ్చ ద్విప్రకారోఽపి దర్శితః.

13. భావాన్తరేభ్యః సర్వేభ్యో రతిభావః [ప్రపఞ్చ్యతే]
కవివర్గః సమగ్రోఽపి త మేవ మనుధావతి.

14. నిసర్గసంసర్గసుఖైః ప్రభేదైః.
జన్మానుబన్ధా***దిభిశ్చ
ఇమం వినిశ్చిత్య నివేశయన్తః
కవీన్ద్రిభావం కవయో లభన్తే.

—: రతిప్రపఞ్చః సమాప్తః :—

15. చతు***తి రిత్యేతే వా హర్షాదయో మయా
ఉక్తా జన్మాదిభేదేన ప్రాయః సమ్భోగహేతవః.

16. అతః పరం ప్రవక్ష్యన్తే విప్రలమ్భసమాశ్రయాః
చతుర్వింశతి రుత్కణ్ఠాచిన్తాస్మృత్యాదయోఽపరే.

17. ఏ***దయో భావాః శృఙ్గారవ్యక్తిహేతవః
కార్ తాన్స్న్యదేకోనపఞ్చాశ ద్యథాభేదం ప్రకాశితాః.

18. ***బన్ధాతిశయసమ్ప్రార్థానుగమా నితి
[యుఞ్జీత] సర్వభావేషు వర్గయో రుభయో రపి.

19. యదపిచ గదితం ప్రహర్ష**
**తిరసో రతివిస్మయాది రేవ
తదిద మితి నిరాకృతం ప్రకృష్టా
ప్రకృతిజభేద మమీ హి సర్వ ఏవ.

ఇతి ప్రకాశవర్షకృతౌ రసార్ణవాలఙ్కారే శృఙ్గార[వ్యక్తిః]
పఞ్చమః పరిచ్ఛేదః సమాప్తః.

—: శ్రీరస్తు. హరిహర[హిరణ్య]గర్భేభ్యోనమః. :—

శివలీలావిలాసము.

నిశ్శంక కొమ్మయామాత్య విరచితము. ఇది యెన్నియాశ్వాసములో కాని మొదటి రెండాశ్వాసములుగల కాగితపుస్తకము నేనీనడుమ చెన్నపురము వెళ్ళినపుడు బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగా రిచ్చినారు. మొదటి కాగితము లేదు. ఉన్నభాగములోఁదప్పులు మెండుగానున్నవి. అక్షరములు కనఁబడుటలేదు. ఈకవి శ్రీనాథునికి సమకాలికుఁడు కావచ్చును. అల్లయకుమారుఁడు దొడ్డ భూపాలునకుఁ గృతియిచ్చినాఁడు. శ్రీనాథుఁడు హరవిలాసమును రచించుటచేతనే యితఁడు శివలీలావిలాసము రచించెనేమో : ఈతనిది వీరమాహేశ్వరము- అని యొక్కటి యున్నట్లు వెనుక నేను పరిషత్పత్రికలో, ఉదాహరణపద్యములలోఁ దెల్పియుంటిని. ఇదియు నదియు నొక్కటికాదు. దయచేసి యీరెంటిలో నేదైన నెవ్వరియొద్దనైన నున్నచోఁ బంపవేఁడెదను. ఈశివలీలావిలాసము నెవ్వరో ప్రతి వ్రాసికొనినట్లు గుర్తులు కొన్ని పుస్తకములోఁ గనఁబడుచున్నవి. రెండవ పుస్తకము దొరకునని యాశించుచున్నాఁడను. కొత్తపల్లి సూర్యరావు.

కాకినాడ హెూమోపతి పత్రిక.

హెూమోపతీ మరియు బయోకెమిక్ చికిత్సలను గూర్చియు, ఆరోగ్యాది విషయములను గూర్చియు అనుభవశాలురగు వైద్యులచే వ్రాయబడిన వ్యాసములు, క్లినికల్ కేసు రిపోర్టులు, మొదలగువానితో తెలుగునను యింగ్లీషునను వెలువడునట్టి ఆంధ్ర హెూమోపతీ మాసపత్రిక. ఇది ప్రతిగృహస్థునకును వైద్యునకునుగూడ నెక్కువ యుపయుక్తముగానుండును.

సంవత్సర చందా రు 1-4-0 మాత్రమే. విడిపత్రిక రు 0-2-0 ప్రకటన రేట్లు అతిసరసము. వలయువారు:—డాక్టరు: వై. గణపతిరావు, సంపాదకుడు. కాకినాడ హెూమోపతిపత్రిక, కాకినాడ.అని వ్రాయవలెను.

కర్ణాటక సాహిత్య పరిషత్తు —బెంగుళూరు.

ఈపరిషత్తు యొక్క ౨౦ వ వార్షికసభ బొంబాయిలో, రాఁబోవు డిసెంబరు ౨౭ తేది శుక్రవారము ఉదయము 8 గంటలకు జరుపుటకు నిశ్చయింపఁబడినది.

పరిషన్నిబంధనలను గురించికాని॥ కార్యవివరములను గురించికాని, సూచనలబంప నిశ్చయించిన సభ్యులు తమ సూచనలను పరిషత్కార్యాలయమునకు డిసెంబరు ౧౧ తేదీ లోపునఁ దెలియఁజేయఁగోరుచున్నాము. పరిషదంగస్థాధివేశనమునకు, తమరు పంపఁదలఁచు ప్రతినిధులపేరులు మొదలైన వివరములను డిసెంబరు ౧౧ తేది లోపలనే కార్యాలయమునకుఁ బంపఁగోరెదము.

పరిషత్సభ్యు లెల్లరు సభకు దయచేసి పరిషత్కార్యముల నెఱవేర్పవలయునని వేఁడుచున్నాము. అని గౌరవ కార్యదర్శి సి. క. వెంకటరామయ్యగారు తెలియఁజేయుచున్నారు.

దివంగత

శ్రీ ఐదవజార్జిచక్రవర్తిగారు.



జననము	3-6-1865.
వివాహము	6-7-1893.
పట్టాభిషేకము	12-11-1911.
కాలధర్మము	20-1-1936.

శ్రీ ఐదవజార్జిచక్రవర్తిగారిస్వర్గగమనము.

శ్రీమన్మహామహిమోపేత మగు భరతవర్షమునకు సార్వభౌము లయిన ఐదవజార్జిచక్రవర్తిగారు, ప్రజానురాగముతో నిరువదియైదు సంవత్సరములు సత్పరిపాలనముం గావించి దానికిం దగిన ప్రజలకృతజ్ఞతాసూచకమైన రజతోత్సవమహానందంబునంది తమడెబ్బదియవయేఁట స్వర్గము నలంకరించిరి. ఆనాఁ డేకాదశి, యీదుఃఖవార్తవినిన లోకమంతయుఁ దినినతిండి నీరగుటచే నుపవాసప్రాయమే యైనది. సత్పరిపాలకు లెంతకాల మున్నను వల దనువా రుందురా. కాని తమయంతవానిఁ దమ్ముఁగూడ జయింపఁగల యిరువదియైదు వత్సరముల యౌవరాజ్యానుభవము గల జ్యేష్ఠకుమారుని యస్పందభుజాద్వయముపైఁ దమరెండురాజ్యముల భారమును నిలిపి మనకానందదాయకులే యైరి. వారికై విచారింపఁగూడదు.

వృద్ధత్వమునను, మహాహవజయమునను, రాజనీతిని, బాలురచేత రాజ్యపరిపాలనము చేయింపఁ బూనుటను మఱియు ననేకవిధముల భీష్మాచార్యుం బోలిన యీచక్రవర్తిగారి మరణము ధర్మమూర్తులకే కాదు వారిపైఁ గత్తికట్టిన దుర్యోధను లగు వైరులకును దుఃఖకారణమే యగుచున్నది. ఈమహాత్ముఁడు శస్త్రబాధ ననుభవించుచున్నను ననిమిషవిచారదూరముగా నుత్తరాయణము వచ్చువఱకు మేనిలోఁ బ్రాణములు నిలిపి యేకాదశినాఁడు మరణముగాంచినాఁడు. మనము హిందువులము, కర్మఠులము, ఇహముకంటెఁ బరమునం దెక్కుడు విశ్వాసము గలవారము కావున, ఇహలోకేంద్రైశ్వర్యము ననుభవించి వైకుంఠపరలోకప్రాప్తినొందినవారి హరివాసరమరణమునకు సంతోషింపవలయునుగాని విచారింపఁగూడదు. ఈభీష్మతుల్యునకు శ్రీకృష్ణునివంటి శ్రీక్రీస్తుద్వారమున మోక్షద్వారము తెఱవఁబడును గాక! ఆత్మకు స్వస్థత గల్గుఁగాక.

అన్నియు నెఱిఁగినఁ జక్రవర్తికుటుంబమునకు మన మింతకంటె సహానుభూతిని దెల్పుటలో నల్పజ్ఞులము.
